Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 105 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 21-4-2025 పేజీలు :12 వెల : 2/-

# గ్రహశకలం ఢీ కొంటే.. ఇండియాలో నాశనమైయ్యే నగరాలు ఇవే!

- 500 అణుబాంబులతో సమానమైన గ్రహశకలం భూమిని ఢీ కొంటే..
- ఇండియాలో ఎఫెక్ట్ అయ్యే ప్రాంతాలు ఇవే!





వైఆర్4 అనే గ్రహశకలం భూమిని ఢీ కొట్టేందుకు దూసుకొస్తుందని నాసా శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. భూమిని ఢీ కొట్టే అవకాశం రోజురోజుకి పెరుగుతున్న క్రమంలో అసలు ఒక వేళ భూమిని నిజంగానే ఢీ కొంటే ఏ ప్రాంతంలో ఢీ కొంటుందని కూడా సైంటిస్టులు అంచనా వేశారు. ఆ ప్రభావిత ప్రాంతాల్లో ఇండియా కూడా ఉంది. మరి ఇండియా మొత్తం పోతుందనే అంటే.. కాదు. ఇండియాలోని కొన్ని నగరాలకే ముప్పు పొంచి ఉంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.. మనవాళి, కోట్ల కొలది జీవరాసులు జీవిస్తున్న ఈ భూ గ్రహానికి ముప్పు పొంచి ఉందని గతేడాది డిసెంబర్లో నాసా ఓ సంచలన ప్రకటన చేసింది. ఓ గ్రహశకలం భూమిని ఢీ కొట్టేందుకు దూసుకొస్తుందని, అది కనుక భూమిని ఢీ కొంటే ఓ 500 బాంబులు పడినంత విధ్వంసం సృష్టిస్తుందని తెలిపారు. 2024 డిసెంబర్ 27న చిలీలోని ఎల్ సాస్ అబ్జర్వేటరీ ఈ ముప్పును కనిపెట్టింది. ఈ అబ్జర్వేటరీ కూడా నాసా ఆధ్వర్యంలోనే నడుస్తుంది. ఈ గ్రహశకలానికి 2024 YR4 అనే పేరు పెట్టారు. 2032 డిసెంబర్లో ఇది భూమిని ఢీ కొనే ఛాన్స్ ఉందంటున్నారు.

మిగతా 2లో



# హైదరాబాద్లో ఎకో టౌన్..

జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యావరణహిత కిటాక్యూషు నగరాన్ని సందర్శించింది. హైదరాబాద్లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపాన్కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకుంటుంది. కిటాక్యూషు సిటీ మేయర్ కజుహిసా టేకుచితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర మోడల్స్, నదుల పునరుజ్జీవన విధానాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఈఎక్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్సీ , నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హెూల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ పై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యూషు మాదిరిగా హైదరాబాద్ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి. ఒకప్పుడు పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ కిటాక్యూషు నగరం ఇప్పుడు ప్రపంచంలోని పరిశు భ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి వివరించారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకునేందుకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదు అవసరం అని అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితో పాటు పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. హైదరాబాద్లో ఎకో టౌన్ అభివృద్ధి చేయటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాద కరమై పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా వృద్ధి చెందిందని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితో పాటు తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని అన్నారు. హైదరాబాద్%-% కిటాక్యూషు రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ ఏర్పాటు చేయాలనే అంశం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్లో జపనీస్ భాషా పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జపాన్లో యువ శక్తి అవసరం ఎక్కువగా ఉందని, మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కలిగిస్తే, అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం మురాసాకి పునరుజ్జీవన ప్రాజెక్టును సందర్శించింది. గతంలో కాలుష్య కాసారంగా ఉన్న ఈ నది, పరిశు భ్రమైన నదీతీరంగా మారిన తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. తెలంగాణకు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే

మిగతా 2లో

# ఆదివాసుల అభివృద్ధి పునరంకింతం



ఆదిలాబాద్: జల్, జంగల్, జమీన్ నినాదంతో తమ ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి పాటుపడుతుందని, పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునే బాధ్యత తమపై ఉందని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. 44 ఏళ్ల కిందట ఇంద్రవెల్లి కాల్పుల్లో మృతి చెందిన గిరిజనులను స్మరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద మంత్రి సీతక్క ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాల్పుల్లో మృతి చెందిన 15 కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ట్రైకార్ పథకం కింద ట్రాక్టర్లు

మిగతా 2లో



# ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ !

హైదరాబాద్: తెలంగాణలోని నిరుద్యోగులకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త అందించారు. టీజీఎస్ఆర్టీసీలో ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీటిలో 2 వేల డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ ఉద్యోగాలతోపాటు పలు పోస్టులు ఉంటాయని వెల్లడించారు.

మొత్తం 3038 ఉద్యోగాల్లో
%డ్రైవర్ -2000
శ్రామిక్ -743
డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) %- 84
%డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్) %- 114
%డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ %- 25
%అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ - 18

మిగతా 2లో

# అంగారకుడిపై మిస్టరీ శిల!




- అంగారకుడిపై వింత రాయిని గుర్తించిన నాసా పెర్సెవరెన్స్ రోవర్
- చుట్టూ లేత రంగు ప్రాంతం ఉండగా, ఈ రాయి ముదురు రంగులో, గుంతలతో ఉన్న వైనం
- రాయి మూలాలపై శాస్త్రవేత్తల బృందం పరిశోధన

# మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది: సీఎం చంద్రబాబు




- తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని ప్రకటన
- ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలని పునరుద్ఘాటన
- నా ప్రయాణంలో తోడుగా నిలిచినందుకు కృతజ్ఞతలు





# తెలంగాణకు దశ, దిశ..గులాబీ జెండానే

- కేటీఆర్
- సంక్షేమాన్ని రెండింటిని సమానంగా తీసుకువెళ్లారు.
- బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణ సమాజం ఎంతో నష్టపోయింది
- రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడం, తిరిగి కేసీఆర్ను ముఖ్యమంత్రి
- కేసీఆర్ ఆనవాళ్లు తొలగిస్తామనడం అనాగరికం
- ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

2లో

# సీఎంకు రేవంత్కు రైతు గోడు పట్టదా? : బండి సంజయ్




# హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి: మోహన్ భగవత్

# పాకిస్థాన్లో హిందూ మంత్రిపై దాడి



# హైదరాబాద్‌లో ఎకో టౌన్..

లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జపాన్‌లో పర్యటిస్తోంది. రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా సాగుతున్న ఈ పర్యటనలో భాగంగా బృందం ఇప్పటికే పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది, ప్రముఖ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది.తెలంగాణ యువతకు విదేశాల్లో, ముఖ్యంగా జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. జపాన్‌కు చెందిన టెర్న్, రాజ్ గ్రూప్ అనే రెండు ప్రముఖ సంస్థలతో వేర్వేరుగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా ఆరోగ్య సంరక్షణ రంగంలో 200, ఇంజినీరింగ్ రంగంలో 100, పర్యాటక రంగంలో 100, నిర్మాణ రంగంలో 100 చొప్పున మొత్తం 500



ఉద్యోగావకాశాలు లభించనున్నాయని అధికారులు తెలిపారు.తెలంగాణ బృందం తమ పర్యటనలో భాగంగా కితాక్యూషూ నగరాన్ని సందర్శించింది. అక్కడ నగర మేయర్ కజుహిసా టకేచీతో సమావేశమైంది. ఒకప్పుడు తీవ్ర కాలుష్యంతో సమస్యలను ఎదుర్కొని, నేడు పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన కితాక్యూషూ నగరం సాధించిన ప్రగతిని, అమలు చేసిన ప్రణాళికలను బృందం అధ్యయనం చేసింది. ఈ సందర్భంగా మురసాకి రివర్ మ్యూజియం, ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్‌లను కూడా సందర్శించారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ బృందం మరో రెండు రోజుల పాటు జపాన్‌లో ఉండనుంది. మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం లక్ష్యంగా మరిన్ని సమావేశాలు, చర్చలు జరపనున్నారు.

# ఆదివాసుల అభివృద్ధి పునరంకితం

భూమి కోసం భుక్తి కోసం పోరాడిన ఆదివాసులకు హక్కులతో పాటు వారి ఆశయాల సాధన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క అన్నారు. సంస్మరణ సభలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి నుండే సమర శంఖం పూరించి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు. పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడంతోపాటు మారుమూల గిరి గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఇంద్రవెల్లి సంస్కరణ సభకు గతంలో పాలకులు నిషేధజ్ఞలు విధించి కనీసం నివాళులు అర్పించకుండా అడ్డుకున్నారని అన్నారు. పలు గ్రామాలకు రోడ్ల విషయంలో కేంద్రంతో మాట్లాడి అనుమతులు సాధిస్తామని అన్నారు.గిరిజనుల బతుకులు మార్చేది ఎప్పుడు..?అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని గిరిజన సంఘాల నేతలు అన్నారు. గిరిజన అమరవీరుల ఆశయాలు సాధించాలంటే కుటుంబానికి 5 ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం, సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన తమ బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అడవుల నుండి ఆదివాసులను వెలగొట్టేందుకు పాలక ప్రభుత్వాలు కుట్ర పన్ను తున్నాయని ఆరోపించారు. కనీసం చేనులో బోర్ వెయ్యాలన్న అటవీ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని, రోడ్ల సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నామని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు వెడమ బొజ్జు, ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ దండెవిటల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీ సోయంబాపు రావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఆదివాసీ సంఘాల నేతలు జగ్గారావు, దుర్గ మేడి , ఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ పాల్గొన్నారు.

## సీఎంకు రేవంత్‌కు రైతు గోడు పట్టదా? : బండి సంజయ్

పెద్దపల్లి, : రాష్ట్రంలో రైతులంతా అల్లాడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమేంటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం పెద్దపల్లిలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా నష్టపోయినరైతులను ఆదుకోవాలని మంత్రులకైనా ఆదేశాలివ్వాలని సూచించారు.
వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దారుస్సలాంలో జరిగిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ స్పాన్సర్డ్ కార్యక్రమమేనన్నారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి మీటింగ్లో పాల్గొని బీజేపీపై విషం చిమ్ముతున్నారని, మజ్లిస్ నేతలు విష సర్పాల కంటే డేంజర్ అన్నారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకోకుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటున్నారని మండిపడుతున్నారు.
అది కాంగ్రెస్ సౌజన్యంతో జరిగిన సమావేశందారుస్సలాంలో శనివారం మజ్లిస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ సౌజన్యంతోనే జరిగిందని, వాటికి నిధులు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమకూర్చిందని బండి అన్నారు. అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీ అని, ఆయన ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు మోడీ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడన్నారు.ఏటా లక్షా 25 వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్న నేత అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళిత, బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప పార్టీ బీజేపీ అని, అంబేద్కర్ పేరును ఉచ్చరించే అర్హత కూడా ఒవైసీకి లేదన్నారు.పది లక్షల కోట్ల వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టారు!దేశంలో ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ ఆస్తులున్నాయని, వీటి విలువ 10 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే అని, వీటిని సగానికిపైగా వక్ఫ్ బోర్డు ముసుగులో కొల్లగొట్టారని సంజయ్‌కుమార్ ఆరోపించారు.క్క తమిళనాడులోనే రూ.2 వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకున్నారన్నారు. తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ లాండ్స్ ఉంటే అందులో 80 శాతం భూములు ఈ దొంగలే స్వాధీనం చేసుకున్నారన్నారు. ఒవైసీ కుటుంబంతోపాటు మజ్లిస్ నాయకులు, సోకాల్డ్ వక్ఫ్ బోర్డు సభ్యులంతా వక్ఫ్ ఆస్తులను దోచుకుని ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోంది నిజం కాదా అని ప్రశ్నించారు. 77వేల ఎకరాల్లో ఒక్క గజం అయినా పేద ముస్లింలకు ఇవ్వలేదని, వక్ఫ్ ఆస్తులపై వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి అయినా పేద ముస్లింలకు ఖర్చు చేయడం లేదన్నారు. ఐదు లక్షల కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తుల్లో పేద ముస్లింలకు కేటాయించిందెంత అని, ఆ ఆస్తులపై వచ్చే ఆదాయంలో వాళ్ల కోసం ఖర్చు చేసిందెంత లెక్కలు చెప్పాలని నిలదీశారు. హైడ్రాను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వక్ఫ్ ఆస్తులపై విచారణ జరిపించే దమ్ముందా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపితో టిఎంసి కుమ్మక్కు.. అందుకే హింసాకాండ చెలరేగింది

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ జిల్లాలో ఇటీవలి మత కల్లోలాలపై న్యాయ విచారణ నిర్వహించాలని సిపిఐ (ఎం) కోరింది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజకీయ లబ్ధి పొందేందుకు అధికార టిఎంసి, ప్రతిపక్ష బిజెపి హింసాకాండ జరిపించేందుకు కుమ్మక్కు అయ్యాయని పార్టీ ఆరోపించింది. కోల్‌కతాలో బ్రిగేడ్ పరేడ్ మైదానంలో సిపిఐ (ఎం) అనుబంధ సంస్థల మెగా ర్యాలీని ఉద్దేశించి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యుడు మొహమ్మద్ సలీమ్ ప్రసంగిస్తూ, నిరుద్యోగిత, ధరల పెరుగుదల, అవినీతి వంటి తీవ్ర సమస్యలపై నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఆ రెండు పార్టీలు 'పోటీ మతతత్వం'లో నిమగ్నమయ్యాయని ఆరోపించారు.
'వాస్తవాన్ని వెలుగులోకి తేవడానికి ముర్షిదాబాద్ అల్లర్లపై న్యాయ విచారణను కోరుతున్నాం. టిఎంసి, బిజెపి పోటాపోటీగా మతతత్వం ప్రచారంలో నిమగ్నమయ్యాయి. సామాన్య ప్రజలను వేధిస్తున్న సిసలైన సమస్యలసపై నుంచి దృష్టి మరల్చేందుకు ఉద్దేశపూర్వక ఎత్తుగడే తప్ప మరేమీ కాదు' అని సలీమ్ అన్నార. కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం గురించి సలీమ్ ప్రస్తావిస్తూ, బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. అది ప్రజలకు నమ్మకద్రోహం చేస్తోందని ఆయన ఆరోపించారు. 'ఆ చట్టాన్ని (వక్ఫ్ సవరణ చట్టాన్ని) దేశవ్యాప్తంగా సవరించారు. దానిపై



దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తమైంది. కానీ అల్లర్లు ముర్షిదాబాద్‌లో మినహా మరి ఎక్కడా జరగలేదు. అది తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతోంది' అని ఆయన పేర్కొన్నారు. 2026 ఎన్నికలకు ముందు ఓటర్లను మతపరంగా విభజించేందుకు బిజెపి, టిఎంసి 'పరస్పరం సాయంచేసుకుంటున్నాయి' అని సలీమ్ ఆరోపించారు.

## హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి: మోహన్ భగవత్

%అలీఘఢ్: దేశంలోని హిందువులకు ఒకే ఆలయం , ఒకే బావి ఉండాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ ) అధినేత మోహన్ భగవత్ పిలుపు నిచ్చారు. హిందువులంతా కలిసికట్టుగా ఉండాలి. మతపరమైన సామరస్యాన్ని పెంపొందింపచేయాలని ఆయన కోరారు. అంతా కలిసి ఒకే గుడికి వెళ్లాలి. ఒకే జలాశయానికి వెళ్లి మంచినీరు తీసుకోవాలని, అప్పుడే వారి మధ్య ఉండాల్సిన సోదర బంధం ఇనుమడిస్తుందని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘఢ్‌లో ఆయన ఐదు రోజుల పర్యటనకు ఆదివారం వచ్చారు. ఐక్యతకు ప్రతీక దేవుడు, జలం, మరణానంతర అంత్యక్రియలు ఇవన్నీ కూడా సామూహికంగా జరగాల్సి ఉంది.
హిందూ సమాజానికి విలువలు, సంస్కారం కీలకం, సాంప్రదాయం, సాంస్కృతిక విలువుల , నైతిక సూత్రాల మూలాలు ఉన్న సామాజిక వ్యవస్థ నిర్మాణంలో అంతా పాలుపంచుకోవల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్వయం సేవకులను ఉద్దేశించి ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. సమైక్యత , సామరస్య మూల సిద్ధాంతాలను ఇంటిలోనూ బయట ఎప్పటికప్పుడు తమ సందేశం వెలువరిస్తూ ఉండాలి, ఆచరిస్తూ ఉండాలని కోరారు. సమాజానికి నిర్మాణాత్మక శక్తిగా స్వయం సేవక్‌ల బృందం ఉంటుందని తెలిపారు. పండుగలు వస్తే సామూహికత ఉట్టిపడాల్సి ఉంటుంది. జాతీయవాదం, సామాజిక సహజీవన లక్షణాలు అణువణువునా ద్యోతకం కావల్సి ఉందని చెప్పారు.

# పాకిస్థాన్‌లో హిందూ మంత్రిపై దాడి

లాహోర్ : పాకిస్థాన్‌లో నిరసన ప్రదర్శనల దశలోనే ఓ హిందూ మంత్రిపై అల్లరిమూకలు దాడి జరిపాయి. దేశంలోని దక్షిణ ప్రాంతంలోని సింధులో ఇరిగేషన్ కాలువ పనుల విషయంలో నిరసనలు చెలరేగాయి. మత వ్యవహారాల సహాయ మంత్రి అయిన కియాల్ దాస్ కొహిస్థానీ ఈ ప్రాంతంలో ఉండగా నిరసనకారులు ఆయనను గుర్తించి, ఆయనపై టొమాటలు , ఆలుగడ్డలతో దాడికి దిగారు. దీనితో ఈ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. మంత్రి తమ కాన్వాయ్‌తో ఈ ప్రాంతంలో సంచరిస్తూ ఉండగానే నిరసనకారులు ఆయనను టార్గెట్ చేసుకున్నారని వార్తా సంస్థలు తెలిపాయి. సింధ్ లోని థట్టా జిల్లాలో జరిగిన ఘటనలో ఆయన ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకోగలిగారు. మంత్రివర్గ సహచరుడిపై దాడిని పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఖండించారు.

## షేక్ హసీనా కోసం ఇంటర్ పోల్ సాయం కోరిన బంగ్లాదేశ్

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను స్వదేశానికి రప్పించేందుకు ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హసీనాను అప్పగించాలంటూ ఇప్పటికే పలుమార్లు భారత్‌ను కోరిన బంగ్లాదేశ్... తాజాగా అంతర్జాతీయ పోలీసు సంస్థ (ఇంటర్‌పోల్) సహాయాన్ని అర్థించింది. హసీనాతో పాటు మరో 11 మందిపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌కు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌లో తీవ్ర హింసాత్మక ఘటనలు చెలరేగిన నేపథ్యంలో షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి వైదొలగి, పొరుగున ఉన్న భారతదేశానికి వచ్చారు. అప్పటి నుంచి ఆమె ఇక్కడే ఉంటున్నారు. ఆమె అధికారం కోల్పోయిన తర్వాత, కొత్తగా ఏర్పడిన మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం హసీనాపై వందలాది కేసులు నమోదు చేసింది. ఈ కేసుల్లో విచారణ నిమిత్తం ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలు కోరుతున్నాయి.ఈ క్రమంలోనే, బంగ్లాదేశ్ నేషనల్ సెంట్రల్ బ్యూరో (ఎన్సీబీ) తాజాగా ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించినట్లు అక్కడి స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు పలువురు మాజీ క్యాబినెట్ మంత్రులు, సలహాదారులు, సైనిక, పౌర అధికారులతో కలిపి మొత్తం 12 మందిపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని బంగ్లాదేశ్ కోరినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి.అంతకుముందు, బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ షేక్ హసీనాతో మారణహోమం' వంటి తీవ్రమైన అభియోగాల కింద అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది.

## గ్రహశకలం ఢీ కొంటే.. ఇండియాలో నాశనమైయ్యే నగరాలు ఇవే!

తొలుత ఈ గ్రహశకలం భూమిని ఢీ కొట్టే అవకాశం తక్కువగానే ఉందని అంచనా వేశారు. కానీ, వారం వ్యవధిలోనే అది 2.3 శాతనికి పెరిగింది.ఇక ఇప్పుడు తాజా నివేదికల ప్రకారం.. ఈ వైఆర్4 గ్రహశకలం భూమిని ఢీ కొట్టే అవకాశం 3.1 శాతంగా ఉందని నాసా తెలిపింది. అంటే క్రమక్రమంగా భూమికి ముప్పు వచ్చే ఛాన్స్ పెరుగుతుందని అర్థం. అలాగే యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ సైతం 2.8 శాతంగా అంచనా వేసింది. చూసేందుకు చాలా తక్కువ సంఖ్యలోనే ప్రమాదం సంభవించే అవకాశం కనిపిస్తున్నా.. అవి చాలా విధ్వంసాన్ని సృష్టించే అవకాశం ఉంది. వచ్చే నెల అంటే మార్చ్‌లో అత్యంత శక్తివంతమైన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ద్వారా నాసా శాస్త్రవేత్తలు ఆ గ్రహశకలాన్ని పరిశీలించనున్నారు. ఈ పరిశీలనతో గ్రహశకలం పరిమాణం, దాని వేగంపై మరింత కచ్చితమైన సమాచారం లభించనుంది. ఇక వేళ 2024 %=%4 భూమిని ఢీకొంటే, ఫలితాలు విపత్కరంగా ఉంటాయి. గంటకు 40,000 మైళ్ల వేగంతో కదులుతూ, ఆ గ్రహశకలం ఎనిమిది మెగాటన్ల %ఒచీ% పేలుడు శక్తిని ఉత్పత్తి చేయగలదు. పెద్ద పెద్ద నగరాలను నేలమట్టం చేస్తూ, ఊహించలేని వినాశనాన్ని మిగుల్చుతుంది. ఇది భూ గ్రహం మొత్తాన్ని అంతం చేయలేదు కానీ, పలు దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.ప్రస్తుతం అది తిరుగుతున్న కక్ష్య ఆధారంగా అది భూమిని ఈ వైపు ఢీ కొట్టుంది, ఏఏ దేశాలు ముప్పుకు గురయ్యే ప్రమాదం ఉంది, అందులోనూ మరీ ముఖ్యంగా ఏఏ నగరాలకు ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని కూడా సైంటిస్టులు వెల్లడించారు. తూర్పు పసిఫిక్, ఉత్తర దక్షిణ అమెరికా, అట్లాంటిక్ మహాసముద్రం, ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలు, అరేబియా సముద్రం, దక్షిణ ఆసియాపై ప్రభావం పడుతుంది. దక్షిణ ఆసియాలో ఉన్న ఇండియాపై కూడా గ్రహశకల ప్రభావం పడనుంది. ఇండియాలోని ముంబై, కోల్‌కతా నగరాలతో పాటు బంగ్లాదేశ్‌లోని ఢాకాపై గ్రహశకలం సృష్టించే విధ్వంసం ప్రభావం చూపనుంది. దాదాపు 110 మిలియన్లకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. ఎందుకంటే.. ఈ ప్రాంతాలన్నీ భారీ జనసాంద్రత కలిగిన ప్రాంతాలే

## ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్

%అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) %- 23
%సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) -11
అకౌంట్ ఆఫీసర్స్ %- 6
%మెడికల్ ఆఫీసర్స్ జనరల్ %- 7
%మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ %- 7
%ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వం లో నిరుద్యోగులకు పెద్ద పీట వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## అంగారకుడిపై మిస్టరీ శిల!

అంగారక గ్రహంపై పరిశోధనలు చేస్తున్న అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా)కు చెందిన పెర్సెవరెన్స్ రోవర్ ఒక వింత ఆకారాన్ని గుర్తించింది. చూడటానికి అచ్చం మనిషి పుర్రెలా కనిపిస్తున్న ఓ రాయి చిత్రాన్ని రోవర్ భూమికి పంపింది. 'స్కల్ హిల్' (పుర్రె కొండ) అని నాసా నామకరణం చేసిన ఈ రాయి పుట్టుకపై ప్రస్తుతం అనేక ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.
నాసా పెర్సెవరెన్స్ రోవర్ అంగారకుడిపై ఉన్న జెజెరో బిలం అంచున తన పరిశోధనలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఏప్రిల్ 11న రోవర్‌లోని శక్తివంతమైన మాస్ట్‌క్యామ్-జెడ్ కెమెరాకు ఒక ప్రత్యేకమైన రాయి కనిపించింది. ఆ ప్రాంతంలోని మిగతా రాళ్లు, నేల లేత రంగులో ఉండగా, ఈ రాయి మాత్రం ముదురు రంగులో, కోణాలతో, ఉపరితలంపై చిన్న చిన్న గుంతలతో విభిన్నంగా ఉంది. దీని ఆకారం పుర్రెను పోలి ఉండటంతో నాసా శాస్త్రవేత్తలు దీనికి 'స్కల్ హిల్' అని పేరు పెట్టారు.ఈ 'పుర్రె శిల' ఎలా ఏర్పడిందనే దానిపై స్పష్టత లేదు. "ఈ రాయి దాని చుట్టూ ఉన్న లేత రంగు ప్రాంతానికి భిన్నంగా ముదురు రంగులో, కోణాలతో కూడిన ఉపరితలంతో, కొన్ని గుంతలతో ప్రత్యేకంగా నిలుస్తోంది" అని నాసా ఒక ప్రకటనలో వివరించింది. ఈ రాయిపై ఉన్న గుంతలు గాలి వలన ఏర్పడిన కోత వల్ల లేదా అందులోని చిన్న చిన్న ఖనిజాలు కాలక్రమేణా తొలిగిపోవడం వల్ల ఏర్పడి ఉండవచ్చని నాసా భావిస్తోంది.మరోవైపు, ఇది సమీపంలోని ఏదైనా అగ్నిశిల భాగం కావచ్చని, లేదా గతంలో ఏదైనా గ్రహశకలం ఢీకొన్నప్పుడు ఎగిరివచ్చి ఇక్కడ పడిన ముక్క అయి ఉండవచ్చని కూడా శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. స్కల్ హిల్' రాయి రంగు, గతంలో క్యూరియాసిటీ రోవర్ గేల్ బిలంలో కనుగొన్న ఉల్కలను పోలి ఉందని నాసా బృందం అభిప్రాయపడింది.ప్రస్తుతం నాసా శాస్త్రవేత్తల బృందం ఈ 'స్కల్ హిల్' రాయి ఎక్కడి నుంచి వచ్చింది, దాని పుట్టుకకు కారణాలు ఏంటి అనే విషయాలపై లోతైన పరిశోధనలు చేస్తోంది. ఈ రాయిని విశ్లేషించడం ద్వారా అంగారకుడి భౌగోళిక చరిత్ర, అక్కడి వాతావరణ మార్పుల గురించి మరిన్ని కీలక వివరాలు తెలుసుకునే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంగారకుడిపై జీవం ఆనవాళ్ల కోసం జరుగుతున్న అన్వేషణలో భాగంగా ఇలాంటి వింతైన ఆకారాలు, రాళ్ల అధ్యయనం కీలక పాత్ర పోషిస్తుంది.

## మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది: సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబు తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందంటూ ట్వీట్ చేశారు."నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు.75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం%ౌ% అపురూప అవకాశం.మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను.స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం. మీ మద్దతుతో, మీ సహకారంతో, సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను.ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. 'థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం . సమాజంలో అసమానతలు పోవాలి. పేద-ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం.అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం%ౌ% మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన 'జన్మభూమి' సమాజంలో ఎంతో మార్పుతెచ్చింది. ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను%ౌ% స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే%ౌ% సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం%ౌ% జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు.ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయి. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నాం. మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష.ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను.నా పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ, విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు%ౌ%.అందరికీ మరోసారి ధన్యవాదాలు.

సత్యమేవ జయతే

సోమవారం 21 ఏప్రిల్ 2025

## బీసీ సంక్షేమ సంఘం తరపున ధూపదీప నైవేద్యం అధ్యక్షులు శ్రీ మడపతి అడవయ్య స్వామి గారిని సన్మానించడం జరిగింది



**సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి :** సన్మాన కార్యక్రమంలో శ్రీ బీసీ సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ ప్రభు గౌడ్ గారు మరియు బీసీ వైస్ ప్రెసిడెంట్ రాష్ట్ర కృష్ణ అయ్యగారు మరియు గోకుల్ కృష్ణ గారు జిల్లా మల్లికార్జున పాటలు గారు జిల్లా సెక్రటరీ రాజేశ్వర్ గారు మరియు అడ్వైజర్ చంద్రయ్య స్వామి గారు న్యాయవాది సిద్దయ్య స్వామి న్యాయవాది మఠం గంగాధర్ గారు మఠం చంద్రశేఖర్ గారు రామేశ్వరం ఈడి గారు మరియు ఉపాధ్యాయుడు చండీశ్వర స్వామి గిరిజాపతి గారు శంకరయ్య స్వామి బిఎస్ఎన్ఎల్ బసవరాజు గారు బీహెచ్ఈఎల్ బాబురావు గారు వైద్యనాథ్ స్వామి కాత్యాయని మెడికల్ షాప్ ఇతర ప్రముఖులు ఎందరో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో.

## గ్రామానికో రెవెన్యూ ఖాతా

**సెక్షన్ 13(12) ద్వారా వీలు కల్పించిన భూ భారతి**

**నీటి వనరులు, ప్రభుత్వ.. పట్టా భూముల వివరాల నమోదు**

**ఏటా డిసెంబరు 31న అచ్చు వేసి పదిలపరిచేలా నిబంధన**

హైదరాబాద్: ప్రతి రైతుకు ఒక భూమి ఖాతా ఉన్నట్లే.. ఇకపై ప్రతి గ్రామానికో రెవెన్యూ ఖాతా(విలేజ్ ఎకౌంట్) నిర్వహించేలా ప్రభుత్వం కొత్త చట్టం భూ భారతిలో నిబంధన తీసుకొచ్చింది. ధరణికి ముందు 32 కాలమ్‌లతో పహాణీ నిర్వహణ ఉండేది. ఆర్వోఆర్–2020తో అది రద్దయ్యింది. ఒకే కాలమ్‌తో పహాణీ ఏర్పాటు చేశారు. చేతిరాతతో రాసే దస్త్రాలకు బదులు అన్నీ ఆన్‌లైన్ చేసేశారు. ముద్రణ ప్రతులు అందుబాటులో లేవు. తాజాగా ప్రతి గ్రామానికి ఒక ఖాతా ఉండేలా ఆర్వోఆర్–2025 చట్టం వీలు కల్పిస్తోంది. దీని వల్ల గ్రామంలోని అన్ని రకాల భూముల వివరాలు ఒకేచోట పదిలం కానున్నాయి. గ్రామ ఖాతాను నిర్వహించేందుకు వచ్చే నెలలో గ్రామ పరిపాలన అధికారుల(జీపీవో)ను ప్రభుత్వం నియమించనుంది.

2014కు పూర్వం గ్రామాల్లో రెవెన్యూశాఖ ఏటా జమాబందీ నిర్వహించేది. రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల శాఖల సిబ్బంది ఏడాదికోమారు గ్రామంలోని వ్యవసాయ భూముల వివరాలను, ఆ ఏడాది చోటు చేసుకున్న అన్ని రకాల మార్పులు, చేర్పులను ఇందులో నమోదు చేసేవారు. వీఆర్వో, వీఆర్ఏలు నమోదు చేసిన మార్పులను పహాణీల్లోని సమాచారంతో పోల్చి తహసీల్దారు కార్యాలయానికి నివేదించేవారు. ఆ సమాచారాన్ని రెవెన్యూ మాతృ రికార్డు–1బిలో నమోదు చేసేవారు. 2014 తరువాత జమాబందీ, పహాణీ నమోదు తదితర ప్రక్రియలు నిలిచిపోయాయి.

ఆన్‌లైన్‌లోనూ.. దస్త్రాల్లోనూకొత్త చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణకు వీలు కల్పించింది. దీని ప్రకారం గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్‌లను ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ఆర్వోఆర్‌లోని వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయనున్నారు. సాగు భూముల రిజిస్ట్రేషన్‌తోపాటు మ్యుటేషన్ జరిగిన ప్రతిసారి ఆన్‌లైన్ గ్రామ రికార్డుల్లోనూ మార్పులు జరుగుతాయి. ఈ వివరాలన్నింటినీ ఏటా డిసెంబరు 31న ముద్రిస్తారు. దీనివల్ల ఆన్‌లైన్‌లోనే కాకుండా ముద్రిత దస్త్రాలు కూడా అందుబాటులో ఉండనున్నాయి.

**చెరువులు మాయం కాకుండా**

రాష్ట్రంలో చెరువులు, కుంటలకు చెందిన భూములు పెద్దఎత్తున మాయమవుతున్నాయి. ఈ కబ్జాలను కట్టడి చేయడానికి ఏటా ఒక రిజిస్టర్‌ను నిర్వహిస్తారు. విస్తీర్ణం, ఎఫ్టీఎల్, బఫర్‌జోన్ ప్రాంతాలు, ఆయకట్టు, సాగునీటి కాలువలు, చెరువులు లేదా కుంటలోకి నీటిని తెచ్చే పాటు కాలువల వివరాలనూ నమోదు చేస్తారు. ఆన్‌లైన్‌లోనూ ఈ వివరాలు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల కబ్జా జరిగితే పాత రికార్డుల ఆధారంగా చర్యలు తీసుకోవచ్చని అధికారులు వెల్లడించారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ బాటలో నడవాలి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్......



**సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా...**మర్పల్లి మండలం పంచలింగాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఈరోజు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ బాటలో అందరూ నడవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎదురెదురుగా వచ్చిన బైకులు ఢీ ఒకరు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దేవులపల్లి బస్ స్టాప్ దగ్గర నర్సాపూర్ జోగిపేట్ ప్రధాన రోడ్డుపై శనివారం రాత్రి ఎదురెదురుగా వచ్చిన బైకులు ఢీకొనగా ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. హత్నూర ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మధుర గ్రామానికి చెందిన నింగన్నగారి దశరథ (57), అదే గ్రామానికి చెందిన లేబర్ జంగ సువర్ణలు దౌల్తాబాద్ లో పనిచేసి బైక్ పై శనివారం రాత్రి తిరిగి ఇంటికి వెళుండగా కొత్తగూడెం గ్రామానికి చెందిన శ్రీశైలం దౌల్తాబాద్ వైపు వెళుతుండగా దేవులపల్లి బస్ స్టాప్ వద్ద ఎదురెదురుగా వచ్చిన బైకులు ఢీకొనగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా దశరథ అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. గాయాలైన మిగతా ఇద్దరు చికిత్స పొందుతున్నారు. మృతుడి భార్య వీరమణి కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు







సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల, కొన్యాల, రెడ్డి ఖానాపూర్, రెడ్డిపాలెం,హత్నూర, దౌల్తాబాద్, తదితర గ్రామాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాసాల గురువులు రెవరెండ్ కాంతారావు, కొన్యాల గురువులు రెవరెండ్ అమృతయ్య, లు వాక్యోపదేశం చేశారు. ఉదయాన్నే స్త్రీలందరూ తెల్లటి నూతన వస్త్రములు ధరించి కాగడాలు చేత పట్టుకొని ఏసుక్రీస్తుకు జయం కలుగును గాక జయం జయం హల్లెలూయ అంటూ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయాల ముంగట ఏర్పాటు చేసిన సిలువ వెలుగు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఏసుక్రీస్తు 33½ సంవత్సరాలు ఈ లోకంలో అనేక బోధనలు చేసి నీ నా పాపముల నిమిత్తం సిలువ వేయబడి చనిపోయి పాతిపెట్టబడి మూడవ దినమున పునరుత్థానుడై లేచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టరేట్ కమిటీ మెంబర్స్ నాయికోటి ప్రభాకర్,పాముల భాస్కర్,పాముల సాగర్,మదువ సామెల్,నీరుడి రమేష్,సంఘ పెద్దలు: గుడెపు భాస్కర్, శంకరయ్య,లక్ష్మయ్య యాదగిరి, నాయికోటి సుధాకర్, సాకలి ప్రభాకర్, గంగయ్య, పురుషోత్తం, పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతుంటే చూస్తూ ఊరుకోబోం

**సింగరేణి సంస్థను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతుంటే చూస్తూ ఊరుకోబోం**

**్ట కార్మికుల హక్కులను కాపాడేది సింగరేణి సంస్థలు, రక్షించేది ఏఐటీయూసి మాత్రమే**

**- యువ కార్మికుల సదస్సులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



సత్యమేవ జయతే - గోదావరిఖని

గోదావరిఖని : :సింగరేణి లో కార్మికుల హక్కులను కాపాడేదని, సంస్థ ను రక్షించేది సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

రామగుండం ఎన్టీపీసీ లోని శ్రీ మయి ఫంక్షన్ హాల్ ( అమరజీవి కామ్రేడ్ మాదన నారాయణ గారి హాల్ లో) లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సింగరేణి యువ కార్మికుల సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వందేళ్ల కు పైగా చరిత్ర కలిగిన తెలంగాణ లో ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి కుట్రలు జరుగుతున్నాయని, దీనిని అడ్డుకునేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉద్యమాలు చేసి రక్షించుకుందామని, అందుకు యువ కార్మికులు సైనికులు లాగా ఐక్యంగా ఉండి సంస్థ ను కాపాడుకోవాలని ఆయన అన్నారు.

ప్రైవేటు రంగంలో ఉన్న సింగరేణి ని ఎందరో నాయకులు తమ జీవితాలను, ప్రాణాలను త్యాగం చేసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థ గా మార్చుకున్నట్లు చెప్పారు. నాటి నుంచి నేటి వరకు సింగరేణి లో అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల సంక్షేమం కోసం అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల వల్ల సింగరేణి కి కొత్త గనులు రాకపోవడం మూలంగా ఉన్న గనులను ఓపెన్ కాస్ట్ లుగా మారుస్తూ, కార్మికుల సంఖ్య తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు.

కొత్త గనులు వస్తనే సింగరేణి కి మనుగడ కొనసాగుతుందని లేకుంటే యువ కార్మికుల కు ఉద్యోగ భద్రత కరువవుతోందని ఆయన అన్నారు. సింగరేణి కి వచ్చే లాభాలు కార్మికుల సంక్షేమం కోసం, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించాలని, కాని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి చెందిన కోట్లాది రూపాయలను వాడుకుంటూ సంస్థ కు నష్టం చేస్తుందని ఆయన ఆరోపించారు. సింగరేణి కి బకాయి పడ్డ వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి లో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం, కొత్త గనులు రావడం కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉద్యమాలు చేస్తుందని, దానికి యువ కార్మికులు అంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఏఐటియుసి కేంద్ర ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు ఎల్. ప్రకాశ్, ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై.వి.రావు, మాట్లాడగా, ఉప ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రం, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, ఆర్జీ టూ, త్రీ బ్రాంచి కార్యదర్శులు జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, బ్రాంచి కోశాధికారి ఎస్ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపూరి సూర్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం లు పాల్గొన్నారు. సదస్సు కు గోదావరిఖని 5 ఇంక్లైన్ చౌరస్తా నుంచి మెయిన్ చౌరస్తా, మార్కేండయ కాలనీ, గౌతమి నగర్ మీదుగా ఖాజిపల్లి శ్రీమయి ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కి ముందు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు పూల బోకె అందించి, శాలువా కప్పి నాయకులు స్వాగతం పలికారు. కళాకారులు ఎజ్జ రాజయ్య, లెనిన్, జూల మోహన్, జాలిగం రాజు తదితరులు సదస్సు లో కార్మిక చైతన్య గేయాలు ఆలపించారు. ఇంకా ఈ సదస్సు లో బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు, యువ కార్మిక సోదర, సోదరీ మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న జోగు వెంకట్

**తన మాట-పాటల తో ప్రజా చైతన్యం:**

**ప్రజా కవి-గాయకుడిగా పీడీత ప్రజల గొంతుకైన వెంకట్:**

**దండోరా ఉద్యమంలో దండు కట్టి:.....**

**తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా...:**

**సామాజిక ఉద్యమకారున్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం:**

**అవార్డు అందజేసిన ఎమ్మెల్యే కే. పి. వివేకానంద:**

**హర్షం వ్యక్తం చేసిన దళిత నాయకులు-జర్నలిస్ట్ లు:**

సత్యమేవ జయతే, ఏప్రిల్ 20, కుత్బుల్లాపూర్ ప్రతినిధి:-



సామాజిక ఉద్యమాలలో సుధీర్గ కాలంగా క్రియాశీలకంగా పని చేస్తున్న ప్రజాకవి,గాయకుడు, దళిత ఉద్యమ నాయకుడు జోగు వెంకట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి దళిత రత్న అవార్డు అందుకున్నాడు.భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే. పి. వివేకానంద చేతుల మీదుగా వెంకట్ దళిత రత్న అవార్డు అందుకున్నారు.మాదిగ జర్నలిస్ట్ ఫోరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ గా పనిచేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రాంతంలో దళిత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు.ఉమ్మడి నల్గొండ జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన జోగు వెంకట్ ముప్పై ఏళు ్లగా ఏంఆర్పీఎస్ లో వివిధ దశల్లో పనిచేస్తున్నాడు.మాదిగ దండోరా ఆధ్వర్యంలో జరిగిన ప్రతీ పోరాటం లో ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా నమ్ముకున్న సామాజిక న్యాయ సిద్ధాంతం కోసం పని చేసాడు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలో కవి–గాయకుడిగా ప్రజలను చైతన్యం చేసాడు.ఉద్యమాల గడ్డ జగద్గిరిగుట్ట కేంద్రంగా దళిత బహుజన సామాజిక ఉద్యమాల్లో తన మాట,పాట ద్వారా దళిత ప్రజానీకాన్ని ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యం అయ్యేలా కృషిచేసాడు.ఎక్కడ దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలపై దాడులు జరిగినా, అవమానం ఎదుర్కొన్నా ప్రశ్నిస్తూ దళిత యువతను చేత్తన్యం చేస్తున్న జోగు వెంకట్ ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం పట్ల పలువురు సామాజిక ఉద్యమకారులు,ఆయన ఉద్యమ సహచరులు, జర్నలిస్ట్ లు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్బంగా జోగు వెంకట్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం తాను ఇన్నాళ్లు చేసిన సామాజిక ఉద్యమాలకు, సమాజ సేవకు గుర్తింపు అని మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ స్పూర్తిగా ముమ్ముందు పీడీత వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తానని పేర్కొన్నాడు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే వివేకానంద కు ఆయన కృతజ్ఞతలు

# జిల్లాలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... జిల్లాలో ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జిల్లాలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. క్రీస్తును ఆరాధించారు. వాక్యోపదేశాలు, బైబిల్ సూక్తులు విన్నారు. ముఖ్యంగా జిల్లాలో ప్రధాన చర్చిలలో జరిగిన ఏసు పునరుత్థానం కార్యక్రమంలో పాస్టర్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రైస్తవులకు దైవ సందేశం ఇచ్చారు. అనంతరం ఒకరినొకరు ఈస్టర్ పర్వదినం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వికారాబాద్ పట్టణంలోని బేతేలు నగర్ లో బేతేలు ప్రార్థన మందిరంలో పాస్టర్ ధీరజ్ డానియల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుము అనే ఏసుక్రీస్తు సూక్తిని ఆయన వివరించారు. లోక రక్షకుడు, మన పాపాలను తన రక్తంతో కడిగారని , ఆ ఏసుప్రభు మరణించాక సమాధి చేసిన మూడు రోజుల అనంతరం మళ్లీ తిరిగి లేచాడని వివరించారు. దయామయుడు చల్లని చూపు ప్రజలపై ఉండాలని ప్రార్థించారు.మరణాన్ని జయించి తిరిగి సజీవుడైన దేవుడు, యుగయుగాలకు యేసయ్య సజీవుడై ఉంటాడన్నారు. క్రీస్తు సమాధి లో నుంచి లేచి వచ్చిన శుభవేళనే ఈస్టర్ పండుగగా జరుపుకుంటున్నామన్నారు. క్రీస్తు మన కోసం మరణి తిరిగి లేచాడన్నారు. ఆయన శాంతి, ప్రేమ, క్షమాపణ, కరుణ గుణాలను అనుసరిస్తూ వాటిని పాటిస్తూ సమాజంలో క్రీస్తును పోలి నడుచుకోవాలన్నారు.

ప్రార్థనలకు హాజరైన మహిళలు యువతలు సంఘ పెద్దలు అందరూ భక్తి గీతాలు ఆలపించి యేసయ్యను స్తుతించారు.

# భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్





సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి - 2025 నూతన రెవెన్యూ చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి గార్లు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ అన్నదాతల పాలిట శత్రువులా తయారై, వారి కుటుంబాలను రోడ్డుపాలు చేసింది. దాని నుంచి విముక్తి కలిగించి భూములపై ఎలాంటి చిక్కులు లేకుండా హక్కులు కలిగించేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు.భూభారతి చట్టం 100 ఏళ్ల వరకు భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా, వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి గారు భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎవరు బాధపడొద్దన్నారు. సాదా బైనామాలు పరిష్కరించేందుకు త్వరలో మార్గదర్శకాలు రానున్నాయని తెలిపారు. ఆధార్ కార్డు మాదిరిగా భూములకు భూధార్ నంబర్ రానుందని, హద్దులు సైతం వస్తాయని వివరించారు. జూన్ 2 నుంచి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారని తెలిపారు. ఏమైన సమస్యలు ఉంటే రెవెన్యూ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్, కౌడిపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాసరావు నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ ,పాషా,మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్లు,నాయకులు కార్యకర్తలు అధికారులు రైతులు పాల్గొనారు.

# మీ చేతులు, పాదాల్లో స్పర్శ ఉండడం లేదా.. అయితే

# అందుకు కారణాలు, చికిత్స ఏమిటో తెలుసుకోండి..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు ప్రస్తుతం చాలా మంది శారీరక శ్రమ ఉండే ఉద్యోగాలను చేయడం లేదు. నిత్యం గంటల తరబడి కూర్చుని ఉండే ఉద్యోగాలనే చేస్తున్నారు. కంప్యూటర్ల ఎదుట కూర్చుని గంటల తరబడి అదే తీరుగా పనిచేస్తున్నారు. దీంతో అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. కొందరికి అర చేతులు, పాదాల్లో తాత్కాలికంగా స్పర్శ ఉండడం లేదు. అలాగే ఆయా భాగాల్లో సూదుల్తో గుచ్చినట్లు కూడా అనిపిస్తుంది. ఎక్కువ సేపు కూర్చుని ఉండడం వల్ల ఈ సమస్యలు వస్తుంటాయి. అయితే ఇది తాత్కాలికమే అయినప్పటికీ దీర్ఘకాలంగా ఇది జరిగితే మాత్రం తీవ్ర అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. అలాగే చేతులు, పాదాల్లో స్పర్శ లేకపోవడానికి పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. వైద్య పరిభాషలో ఈ పరిస్థితిని మల్టిపుల్ స్లెరోసిస్ (ఎంఎస్) అంటారు. ఇది వస్తే మాత్రం కచ్చితంగా ఇందుకు మూల కారణం ఏంటో తెలుసుకుని చికిత్సను అందించాలి. లేదంటే తీవ్ర అనారోగ్య సమస్యగా మారే ప్రమాదం ఉంటుంది

.

ప్రమాదాలు జరిగే అవకాశం..

మల్టిపుల్ స్లెరోసిస్ అనే సమస్య కేవలం అర చేతులు, పాదాల్లోనే కాకుండా ముఖంపై లేదా ఇతర శరీర భాగాల్లోనూ వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ సమస్య గనక ఇతర భాగాల్లో ఉంటే అప్పుడు రోజువారీగా చేసే పనులు చేసుకోవడం కష్టంగా మారుతుంది. చేసే పనిపై ధ్యాస ఉండదు. ఏకాగ్రత నశిస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గుతుంది. మెదడు మొద్దు బారిపోయినట్లు అనిపిస్తుంది. యాక్టివ్‌గా ఉండలేరు. అలాగే ఏవైనా వస్తువులను పట్టుకున్నా కూడా స్పర్శ సరిగ్గా తెలియదు కనుక ఆ వస్తువులు సులభంగా కిందపడుతుంటాయి. దీంతోపాటు సరిగ్గా నడవలేకపోతుంటారు. కంప్యూటర్ కీబోర్డుపై వేళ్లను సరిగ్గా కదిలించలేరు.డ్రైవింగ్ చేసేటప్పుడు ధ్యాస ఉండదు. వాహన స్టీరింగ్ లేదా బైక్‌పై అయితే హ్యాండిల్‌పై పట్టు కోల్పోతారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.

ఈ వ్యాధులు ఉన్నా కూడా..

కొందరికి మల్టిపుల్ స్లెరోసిస్ అనే సమస్య కేవలం తాత్కాలికంగా ఉంటుంది. ఉదాహరణకు కొందరు ఏదైనా తినేటప్పుడు లేదా తాగేటప్పుడు నాలుకను అకస్మాత్తుగా అనుకోకుండా దంతాలతో కొరుక్కుంటారు. ఇలా జరిగితే కొందరికి మల్టిపుల్ స్లెరోసిస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అయితే ఈ విధంగా ఈ సమస్య వస్తే అది తాత్కాలికంగానే ఉంటుంది. కంగారు పడాల్సిన పనిలేదు. కానీ ఇతర కారణాల వల్ల మల్టిపుల్ స్లెరోసిస్ వస్తే మాత్రం కచ్చితంగా జాగ్రత్త తీసుకోవాలి. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి, ఫెరిఫెరల్ న్యూరోపతీ ఉన్నవారికి, స్ట్రోక్స్ వచ్చిన వారికి, ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్నవారికి, మెడ లేదా భుజాలు డ్యామేజ్ అయిన వారికి, కార్పెల్ టన్నెల్ సిండ్రోమ్ ఉన్నవారికి మల్టిపుల్ స్లెరోసిస్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి.

జాగ్రత్తలు పాటించాలి..

మల్టిపుల్ స్లెరోసిస్ ఉన్నవారు డాక్టర్ ఇచ్చే మందులను క్రమం తప్పకుండా నిర్దిష్ట కాలం పాటు రోజూ వాడాలి. అలాగే రోజూ కచ్చితంగా 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేసినా శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో పాదాలు, చేతుల్లో స్పర్శ కోల్పోవడం అనే సమస్య తగ్గుతుంది. అలాగే కొందరు రోజూ బిగుతుగా ఉండే జీన్స్ లేదా ఇతర దుస్తులను ధరిస్తారు. వీటి వల్ల కూడా మల్టిపుల్ స్లెరోసిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది. కనుక శరీరాన్ని పట్టి ఉంచే దుస్తులు కాకుండా వదులుగా ఉండే దుస్తులను ధరించాలి. అలాగే రోజూ ప్రాణాయామం, యోగా వంటివి చేస్తుంటే ఈ సమస్య నుంచి తప్పక బయట పడతారు. వీలైనంత వరకు ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మనస్సు రిలాక్స్ అయ్యేలా చేసే పనులు చేయాలి. దీంతో మల్టిపుల్ స్లెరోసిస్ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# దోపిడీ రహిత సమాజ నిర్మాణమే సిపిఎం లక్ష్యం : జూలకంటి



రంగారెడ్డి సత్యమేవ జయతే - నల్లగొండ నల్లగొండ : నిత్యం పేదల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించిన సిపిఎం నల్గొండ డివిజన్ నాయకులు కాజీరామారం మాజీ సర్పంచ్ కామ్రేడ్ రుద్రాక్ష యర్రయ్య చూపిన దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం వివిధ కారణాలతో పార్టీ వీడిన వారంతా తిరిగి కలిసి రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 3వ వార్డు ఎస్టీ కాలనీ రైతు వేదిక దగ్గర మాజీ సర్పంచ్ కామ్రేడ్ రుద్రాక్ష యర్రయ్య- లింగమ్మ స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఒక్క కమ్యూనిస్టు పార్టీ మాత్రమే ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని అన్నారు. ఒక విధానం లేకుండా పూటకో పార్టీ మారి భూస్వాములకు , కార్పొరేట్లకు వంత పాడుతున్న కాంగ్రెస్, బిజెపి, పార్టీలను ప్రజలు తిరస్కరించాలని, ఓట్లను నోట్ల ద్వారా కొనాలని దుర్బుద్ధి కలిగిన వారికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గిరిజన నిరుపేద కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ రుద్రాక్షి యర్రయ్య కమ్యూనిస్టుగా ప్రజలలో నిరంతరం పనిచేసిన నాయకుడని కొనియాడారు. కాగా, పానగల్లు కత్వ నుండి రామారం వరకు ఉన్న రోడ్డుకు రుద్రాక్ష యర్రయ్య మార్గం అని నామకరణం చేయాలని , 3వ వార్డు ఎస్టీ కాలనీకి రుద్రాక్ష యర్రయ్య నగర్ గా పేరు మార్చాలని అన్ని పార్టీల నాయకులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..... మోమిన్ పేట మండలం సయ్యదల్లిపూర్ (శైలాపూర్). మరియు మర్పల్లి మండలం పంచలింగాల గ్రామాలలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ గారి విగ్రహాలను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరగడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘ%శీ% నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మడేలేయ్య విగ్రహప్రతిష్టాపనోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ లో రజక కులస్తుల ఆరాధ్యదైవమైన మడేలయ్య దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ పూజలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 18 నుంచి ప్రారంభమైన ప్రతిష్ట కార్యక్రమంలో ఆదివారం ప్రదాన పూజారుల వేదమంత్రోచ్చారణల మధ్య విగ్రహాల ప్రతిష్ట ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఈ ఉత్సవ వేడుకలకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో వివిధ కులసంఘాల నాయకులు, రజక సంఘం నాయకులు, వివిద పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని రజక సంఘం నాయకులు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భూభారతిపై రైతులకు అవగాహన కల్పించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



సత్యమేవ జయతే - కొత్తగూడెం కొత్తగూడెం : ఆదివారం టేకులపల్లి మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో తాసిల్దార్ నాగ భవాని అధ్యక్షతన భూభారతి నూతన చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు పాల్గొని నూతన చట్టం పై అవగాహన కల్పించారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతుందని, ప్రతి భూమి నెంబర్ కు ఒక ఐడీ ఇస్తామన్నారు. రైతు పట్టా పుస్తకంలో పొలం మ్యాపింగ్ ఏర్పాటుతో భూములకు రక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఇల్లందు వ్యవసాయ శాఖ ఏడీఏ లాల్‌చంద్, ఎంపీడీవో రవీందర్‌రావు, సీఐ సురేష్, సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, స్థానిక నాయకులు కోరం సురేందర్, సొసైటీ డైరెక్టర్లు, ఏవో అన్నపూర్ణ, డిప్యూటీ తాసిల్దార్ ముత్తయ్య, ఎంపీవో గణేష్ గాంధీ, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా నిజామాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ





సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : వక్ఫ్‌బోర్డు చట్టంను సవరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకొని ముస్లిం మైనార్జీ సమాజాన్ని బలనహీన పరిచేలా కేంద్రం కుట్రపన్ను తోందని వక్ఫ్‌బోర్డు చట్టం సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును అమలు కానీయమని, చట్ట ప్రకారం కోర్టుల ద్వారా కచ్చితంగా అడ్డుకుంటామని అన్నారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సుప్రీంకోర్టులో సొంత ఖర్చులతో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. వక్ఫ్‌బిల్ చట్టం చట్టబద్ధతపై సుప్రీం కోర్టులో విచారణ మొదలైందని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తూ వివరణ కోరిందని తెలిపారు. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్లపై విచారణ చేపట్టిందన్నారు. తమ న్యాయవాదుల బృందం కోర్టులో వాదనలు వినిపించారని, ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని సుప్రీంకోర్టుకు తెలిపారని అన్నారు. చట్టం ప్రకారం' అనే పదాలు ముస్లిం మతానికి సంబంధించిన ముఖ్యమైన ఆచారాన్ని ప్రభావితం చేస్తాయని, ఈ పదబంధం ఇస్లాం మతానికి సంబంధించి మౌలికమైన ఆచారాలను దూరం చేస్తుందని పేర్కొన్నారు. ఆస్తుల సర్వే బాధ్యత కలెక్టర్‌కు ఇచ్చారని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్, బోర్డులో భాగమని.. సవరణ తర్వాత హిందువులు కూడా భాగం కావొచ్చుని.. ఇది పార్లమెంటరీ చట్టం ప్రాథమిక హక్కులను ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై మాకు పూర్తి స్థాయి నమ్మకం ఉందని తప్పకుండా మాకు న్యాయం ధీమా వ్యక్తం చేశారు. ర్యాలీలో భారీ మొత్తంలో ముస్లింలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిజినపల్లిలో గాలివాన బీభత్సం.. విరిగిపడ్డ చెట్లు







సత్యమేవ జయతే - నాగర్‌కర్నూలు

నాగర్‌కర్నూలు : నాగర్‌కర్నూలు జిల్లా బిజినేపల్లి మండలంలో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉక్కపోతగా ఉన్న వాతావరణం సాయంత్రానికి గాలివానతో కూడిన వర్షం కురిసింది. మండల కేంద్రంతో పాటు పాలెం, ఖానాపూర్, గుడ్ల నర్వ, కారుకొండ, లింగసానిపల్లి, మంగనూరు, వెంకటాపూర్, వసంతపూర్, మహాదేవుని పేట, తదితర గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. అకాల వర్షానికి వరి, మొక్కజొన్నతో పాటు మామిడి పంట నేలరాలింది. ప్రధాన రహదారుల వెంట ఉన్న భారీ చెట్లు సైతం నేలకొరిగాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. గ్రామాల్లో చిన్న షెడ్లు, డబ్బాలు ధ్వంసం అయ్యాయి. పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం నెలకొంది.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



సత్యమేవ జయతే - నల్లగొండ

నల్లగొండ : నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాల కీలకమైన పాత్ర అని పెన్‌పహాడ్ ఎస్ఐ కాస్తాల గోపి కృష్ణ అన్నారు. ఆదివారం అనాజీ పురం, మాచారం గ్రామాల్లో దాతల సహకారంతో ఏర్పటు చేసిన కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కెమెరాలు నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను నియంత్రించవచ్చని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. వీటిని ప్రతిచోట ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో కీలకంగా మారుతున్నాయన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, కెమెరాల ఏర్పటు సహకరించిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో బొల్లాక బొబ్బయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామోదర్ రెడ్డి, చెన్నూ రమణా రెడ్డి, ఇటుకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బిజెపి కార్పొరేట్ అనుకూల విధానాలపై పోరాటం.. కార్మిక సంఘాల తీర్మానం




సత్యమేవ జయతే - హనుమకొండ

హనుమకొండ : బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తుందని, ఆ విధానాలపై పోరాటం చేయాలని కార్మిక సంఘాల జిల్లా సమావేశం తీర్మానించింది. రామనగర్ లోని సుందరయ్య భవన్ లో ఆదివారం సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అధ్యక్షతన జాతీయ కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జక్కుల రాజు గౌడ్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు నున్న అప్పారావు, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ రావు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శ్యాంసుందర్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు మైముదా మాట్లాడుతూ కార్మికులు 100 సంవత్సరాల క్రితం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను చట్టం చేసి అమల్లోకి తీసుకువచ్చేందుకు బిజెపి ప్రభుత్వం సిద్ధం అయిందన్నారు.

దీనికి వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలను అనిచి వేస్తూ కార్మిక హక్కులను కాల రాస్తుందని వారు విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. దానిని జయప్రదం చేయడం కోసం ఈనెల 27వ తేదీన కాకతీయ యూనివర్సిటీలో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు దానిని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, కార్మిక సంఘాల నాయకులు పుల్ల అశోక్,ఎన్ రజిత, గుంటి రాజేందర్, ఆర్ కుమార్, మంద మల్లేశం, డి భాను నాయక్, ఆర్ దుర్గాప్రసాద్,ఏ మల్లయ్య ఆర్ వంశీ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే యెన్నం



సత్యమేవ జయతే - పాలమూరు

పాలమూరు : ‘ ప్రేమించు, క్షమించు, క్రిస్టియన్ ను అనుసరించు’ అనే మూడు ప్రధాన సూత్రాలతో జరుపుకునే పర్వదినం ఈస్టర్ పండుగని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ కల్వరీ కొండ పై నిర్వహించిన ఈస్టర్ పండుగ సందర్భంగా ఈస్టర్ సూర్యోదయ ఆరాధనలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భగవంతుని తత్వాన్ని అర్థం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన మతపెద్దలు చెప్పిన సువార్త లోని విషయాలు మనసుకు హత్తుకున్నాయన్నారు. కల్వరీ కొండ ను దశల వారీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 10.72 లక్షల జనరల్ ఫండ్ ద్వారా నిర్మించిన సీసీ రోడ్ , వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు సీజే బెనహార్, చిన్న రాజు, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు శామ్యూల్ దాసరి, జాజిమొగ్గ నరసింహులు, ఫాస్టర్, చైర్మన్ వరప్రసాద్, జాకబ్, ఎమ్యాన్యుల్ రాజు, స్టీఫెన్, టైటస్ రాజేంద్ర, రవికుమార్ పాల్గొన్నారు.

# రన్నింగ్‌లో ఉండగా ఊడిన టైర్లు.. ప్రైవేటు బస్సుకు తప్పిన ప్రమాదం



సత్యమేవ జయతే - తూప్రాన్

తూప్రాన్ : మెదక్ జిల్లా తూప్రాన్ వద్ద పెను ప్రమాదం తప్పింది. రన్నింగ్‌లో ఉండగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టైర్ ఊడిపోయింది. దీంతో అదుపుతప్పి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు 35 మంది ప్రయాణికులతో నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వస్తున్నది. ఈ క్రమంలో తుప్రాన్ సమీపంలో హల్దీ వాగు దాటిన తర్వాత బస్సు నుంచి ముందు చక్రాలు ఒక్కసారిగా ఊడిపోయాయి. దీంతో పక్కనున్న డివైడర్‌ను ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ ప్రయాణికులను అత్యవసర చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ గండి వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా యంత్ర, విగ్రహ ప్రతిష్ట వేడుకలు




సత్యమేవ జయతే - జగిత్యాల

జగిత్యాల : మండలంలోని రేచపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలోనీ ప్రధాన రహదారికి అనుకుని ఉన్న శ్రీ గండి వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని పున నిర్మాణం చేపట్టి మూడు రోజులుగా ప్రతిష్ట వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన యంత్ర, విగ్రహ ప్రతిష్ట వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయం చిన్నగా రేకులతో ఉండగా గత భారీ వర్షాలకు ఆలయం ముందు ఉన్న స్లాబు దెబ్బతినడంతో ఆలయం ముందు నిల్చునే వీలు లేకుండా ప్రమదకరంగా మారింది. దీంతో గ్రామంలోని పలువురు యువత ముందుకు వచ్చి పక్క నూతన ఆలయం పున నిర్మాణం చేయాలని నిర్ణయించుకున్నారు. విషయాన్ని వాట్సాప్ గ్రూపుల్లో ఆలయ పున నిర్మాణం చేయాలని, దాతలు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని కోరారు. యువత వారి వంతుగా విరాళాలు ప్రకటించడంతో గ్రామంలోని వివిధ కుల సంఘాల నాయకులు, యువత, గ్రామస్థులతో పాటు ఇతర ప్రాంతాల వారు కూడా తమవంతుగా విరాళాలు అందించారు. దాతల సహకారంతో సుమారు రూ. 10లక్షల వ్యయంతో ఆలయ పున నిర్మాణం ప్రారంభించి ఆలయ పున నిర్మాణం పూర్తి చేశారు. ఆలయం అనుకుని శ్రీ అభయా ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ముందుకు వచ్చి నిర్మాణ పనులు చేపట్టారు.

ఆలయ నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఆలయంలో ప్రతిష్ఠ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఈనెల 18 నుండి 20 వరకు మూడు రోజులు పాటు ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణంలో తమవంతు కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులను, యువతను, దాతలను, గ్రామస్తులను పలువురు అభినందించారు.

# రహదారి భద్రత అవగాహన విజేతగా పబ్లిక్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్

సత్యమేవ జయతే - రంగారెడ్డి
రంగారెడ్డి : సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, గచ్చిబౌలిలో ఇవాళ జరిగిన రహదారి భద్రత అవగాహన సదస్సులో బహుమతి ప్రధాన కార్యక్రమం జరిగింది. ముందస్తుగా నిర్వహించబడిన ప్రాథమిక పోటీలలో దాదాపు 11వేల పాఠశాలలు పాల్గొనగా.. ఈ పోటీలలో రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రైమరీ విభాగానికి చెందిన విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి 50 వేల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఫౌండేషన్ సీఈవో డాక్టర్ జనార్దన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ సమక్షంలో పాఠశాల ప్రాచార్యులు సల్లార%శీ% నరసింహారెడ్డి చెక్కును అందుకున్నారు. రహదారి భద్రతలో గొప్ప మార్పును తీసుకువచ్చే అనుసంధానకర్తలుగా విద్యార్థుల ప్రయత్నాన్ని కార్యనిర్వాహకులు అభినందించారు. వీరు బృందంగా ఏర్పడి, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఈ ప్రదర్శనకు శ్రీకారం చుట్టి విజేతలుగా నిలవడం అనన్య సామాన్యం అన్నారు.
ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి మాట్లాడుతూ.. విద్యార్థుల విజయానికి



ఉపాధ్యాయులతోపాటుగా నిరంతరం విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించే పాఠశాల ప్రాచార్యులు డాక్టర్ సల్లారం నరసింహారెడ్డి కృషి ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులను, విద్యార్థులను అభినందించారు.

# ప్రతి ఒక్కరు అవయవదానం చేసేందుకు ముందుకు రావాలి : మహ్మద్ ఖుర్షీద్ పాషా



సత్యమేవ జయతే - ఆలేరు ఆలేరు : సమాజంలో సేవ చేయడం కన్నా గొప్ప అనుభూతి ఏది లేదని, సేవ చేయడం ద్వారా మన మనస్సుకు సంతృప్తి కలుగుతుందనీ రాష్ట్ర నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. ఆదివారం ఆలేరుకు చెందిన సీనియర్ సిటిజన్ మొరిగాడి సర్వయ్య తన మరణానంతరం భౌతిక దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అప్పగిస్తూ హామీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ సమాజ హితం కోసం తమ కుటుంబ సభ్యులను ఒప్పించి వైద్య విద్యార్థుల ప్రయోగాల కోసం సర్వన్న తన శరీరాన్ని స్వచ్ఛందంగా దానం చేయడం అభినందనీయం అన్నారు.
ప్రతి ఒక్కరూ సామాజిక స్ఫూర్తితో తమ కండ్లను, అవయవాలను, శరీరాన్ని భావి తరాల వైద్యులను తయారు చేసేందుకు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్, ఆకవరం మోహన్ రావు, సీనియర్ జర్నలిస్టు మొరిగాడి మహేష్, ముల్లెక్కల రవి కుమార్, చింతకింది వెంకటేష్, సీస సాయి కుమార్, మొరిగాడి బొందయ్య, మొరిగాడి అజయ్ కుమార్, చింతపండు వెంకటేష్, శ్రీకాంత్, జయమ్మ తదితరులున్నారు.

# ఇబ్రహీంపట్నం ధర్మాస్పత్రికి గ్రహణం..

# అందుబాటులో ఉండని వైద్యులు, సిబ్బంది

సత్యమేవ జయతే - ఇబ్రహీంపట్నం
ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఏరియా దవాఖాన రెండేండ్ల క్రితం వరకు డీఎంహెచ్ఓ ఆధీనంలో ఉండేది. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో రోగులకు మెరుగైన సేవలందించాలన్న సంకల్పంతో వైద్య విదాన పరిషత్ పరిధిలోకి తీసుకువచ్చింది. 30 పడకల దవాఖాన స్థాయి పెంచి రోగులకు మెరుగైన సేవలందించటం కోసం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి రామోజీఫిలింసిటి యాజమాన్యం సహకారంతో ప్రత్యేక భవన నిర్మాణానికి భూమిపూజ కూడా చేయించారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఈ హాస్పిటల్ బాగోగులు పట్టించుకునేవారే కరువయ్యారు. ఉన్నతాధికారులు చొరువ చూపకపోవటంతో వైద్యసేవలు కూడా కుంటుపడ్డాయి. ప్రతిరోజు రోగులు పెద్ద ఎత్తున వస్తున్నప్పటికీ అందుబాటులో వైద్యులు, వైద్యసిబ్బంది లేకపోవటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి ఆస్పత్రిలో వైద్యసేవలందించాలని స్థానికులు కోరుతున్నారు.

నగరంలోని పలు దవాఖానాలకు రెఫర్..

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో సీఎచ్‌సీలో డీఎంహెచ్ఓ నుంచి ముగ్గురు వైద్యులు, 8మంది నర్సింగ్ సిబ్బంది, వైద్య విధాన పరిషత్ నుంచి ఐదుగురు వైద్యులు, ఇద్దరు నర్సింగ్ సిబ్బంది, 11మంది నాలుగో తరగతి సిబ్బంది పనిచేస్తున్నారు. అప్పట్లో సాయంత్రం వేళలో రోజుకో వైద్యులు అందుబాటులో ఉండేవారు. కాని, నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సాయంత్రం 4 గంటలు తాటితే అత్యవసర కేసులు వస్తే.. ఫోన్‌చేసి వైద్యులను పిలిపించుకోవల్సిన దుస్థితి నెలకొంది. అత్యవసర కేసులకు ప్రథమ చికిత్స చేయించి, నగరంలోని హాస్పిటల్‌కు రెఫర్ చేస్తున్నారు. వాంతులు, విరుచనాలే తప్పా అడ్మిట్ కేసులుండవు, మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలు ఎప్పటికి తీరవు. ఈ దవాఖానకు ఎవరు ఎప్పుడువస్తున్నారో.. ఎప్పుడు పోతున్నారో తెలియని పరిస్థితి నెలకొందని, ఎవరికింద పనిచేస్తున్నామో తమకే తెలియడం లేదని సిబ్బంది వాపోతున్నారు.

వైద్యారోగ్యశాఖ కమిషనర్ ఆదేశాలు శూన్యం..

గతనెల 4న ఇబ్రహీంపట్నం హాస్పిటల్‌ను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ




కమిషనర్ అజయ్‌కుమార్ సందర్శించారు. సమస్యలపై ఆరా తీశారు. దవాఖానలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తామని, వెంటనే కావల్సిన పరికరాలు, వైద్య సిబ్బందికి సంబంధించిన పూర్తి వివరాలు నివేదిక ఇవ్వాలని కోరగా.. నివేదిక పంపినప్పటికీ ఎలాంటి మార్పు లేదని సిబ్బంది, రోగులు వాపోతున్నారు.

**నూతన భవన నిర్మాణం శంకుస్థాపనకే పరిమితం..**

ఇబ్రహీంపట్నం హాస్పిటల్ ఆవరణలో నూతన భవన నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి రామోజీ ఫిలింసిటీ యాజమాన్యాన్ని ఒప్పించి దవాఖాన భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయించారు. దీంతో అప్పటి మంత్రి కేటీఆర్ 2022లో శంకుస్థాపన చేశారు. కానీ ఎలాంటి పురోగతి లేక వందపడకల ఆస్పత్రిగా మారుస్తామన్న మాట.. కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో మాటగానే మిగిలిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే భవన నిర్మాణానికి కృషిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

**సాయంత్రం 4 గంటలు దాటితే అందుబాటులో ఉండని వైద్యులు: మడుపు శివసాయి**

ఇబ్రహీంపట్నం ఏరియా ఆస్పత్రిలో గతంలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేవారు. కాని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఈ ఆస్పత్రికి రావాలంటేనే రోగులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. సాయంత్రం 4గంటలు దాటిందంటే ఎమర్జెన్సీ కేసులు ఎవరు పట్టించుకోవటంలేదు. ఈ ఆస్పత్రిలో వైద్యులకు బదులుగా నర్సులు చికిత్సలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలకు నర్సులు వైద్యసేవలు అందించటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం స్పందించి వైద్యులు అందుబాటులో ఉండే విధంగా కృషిచేయాలి.

**బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే సరైన వైద్యసేవలు: దేరంగుల సత్యనారాయణ**


గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో గ్రామీణ ప్రాంతాల పేదప్రజలకు సర్కారు సరైన వైద్యం అందించింది. కాని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆస్పత్రులకు అవసరమైన మందులు, సరైన వైద్యసిబ్బందిని కూడా నియమించటంలేదు. కాంగ్రెస్ సర్కారు హాయాంలో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నమ్మి సర్కారు దవాఖానాకు పోతే వైద్యసేవలు అందించడంలో వైద్యసిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఎఫ్‌వో రవీందర్ రెడ్డి



సత్యమేవ జయతే - చేవెళ్ళ
చేవెళ్ళ : అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా 14 నుండి కొనసాగిన అగ్ని మాపక వారోత్సవాలు నేటితో ముగిశాయి. ఇవాళ చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా చేవెళ్ల ఫైర్‌స్టేషన్ ఎస్ఎఫ్‌వో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలపైన ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా నివాసాల్లో విద్యుత్ పరికరాలకు నిప్పంటుకుంటే దానిని నీటితో ఆర్పవద్దని, వెంటనే కరెంటు ఆఫ్ చేయాలన్నారు.
ఇంట్లోని పిల్లలను గ్యాస్ స్టవ్‌కు దూరంగా ఉంచాలని ఎస్ఎఫ్‌వో రవీందర్ రెడ్డి సూచించారు. ఎక్కడ అగ్నిప్రమాదం జరిగినా వెంటనే 101కి ఫోన్ చేసి అగ్ని ప్రమాద సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైర్‌మెన్స్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల విగ్రహప్రతిష్టా మహోత్సవాలకు



సత్యమేవ జయతే - పెద్దశంకరంపేట్
పెద్దశంకరంపేట్ : సీతారామచంద్రస్వామి పున: ప్రతిష్టాపన మహోత్సవం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు తెలిపారు.
ఈ నెల 21 నుండి 23 వరకు ఈ మహోత్సవ కార్యక్రమం జరుగనున్నట్టు చెప్పారు. ఈ నెల 21న గణపతి పూజ, పుణ్య : వచనం, ఈ నెల 22న లక్ష పుష్పార్చన, ఈ నెల 23న యంత్ర ప్రతిష్టా, మూర్తి ప్రతిష్టా, ద్వజ ప్రతిష్టా. ప్రాణ ప్రతిష్టా తదితర కార్యక్రమాలు నిర్వహిండం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమానికి రంగం పేట పీఠాదిపతి మాధవానంద సరస్వతీ స్వామి హాజరై ప్రవచనాలు గావిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై తీర్థప్రసాదాలు తీసుకోవాలని కనకరాజు కోరారు.

# పాత్రికేయుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు, అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మామిడి సోమయ్య మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని ధ్వజమెత్తారు. ఏళ్ళతరబడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం,




సరైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించకపోవడం వల్ల ఎంతో మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సంక్షేమానికి నూతన పాలసీ తీసుకువచ్చి సంక్షేమ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య ఆరోగ్య సదుపాయం కల్పిస్తూ హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుగా వివిధ పత్రికలు, టీవీ చానళ్లలో పనిచేసిన యడ్లపల్లి నాగరాజు నిబద్ధత కలిగిన జర్నలిస్టు అని ఆయన కొనియాడారు.


# బస్ షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు.. మండుటెండలో బస్సుల కోసం పడిగాపులు



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : వందల సంఖ్యలో ఆర్టీసీ బస్సుల ట్రిప్పులు.. వేల సంఖ్యలో ప్రయాణికుల రాకపోకలు.. కానీ అక్కడ ప్రయాణికుల కోసం ఒక్క బస్ షెల్టర్ అయినా కనిపించదు. ఉన్న ఒక్క షెల్టర్ రెండు నెలల క్రితం హోటల్‌గా మారింది. దీంతో ప్రయాణికులు ఎండా వానలను భరిస్తూ బస్సుల కోసం వేచి ఉండే పరిస్థితి. ఇది బోరబండ బస్ టెర్మినల్ పరిస్థితి.
బస్ షెల్టర్ హోటల్‌గా మారి రెండు నెలలు అవుతున్నా అటు బల్దియా, ఇటు ఆర్టీసీ పట్టించుకోని దుస్థితి. కాంగ్రెస్ నాయకులుగా చలామణి అవుతున్న డివిజన్‌కు చెందిన కొందరు రెండు నెలల క్రితం రాత్రికి రాత్రి బస్ షెల్టర్‌ను కాస్తా హోటల్‌గా మార్చేసే విషయంలో తెర వెనుక నుంచి కథ నడిపించినట్లు సమాచారం. ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన షెల్టర్ కాస్త హోటల్‌గా మారటం స్థానికంగా చర్చనీయాంశమైంది. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే రంగంలోకి దిగి షెల్టర్‌ను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా టెర్మినల్లో ఇతర ఆక్రమణలను తొలగించి మరో రెండు బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని ఆశిస్తున్నారు.

# నిమ్స్‌లో ఏం జరుగుతోంది.. ఆస్పత్రిలో పటాకులు ఎందుకు స్టోర్ చేశారు?

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : వేలాది మంది రోగులు, వందలాది మంది వైద్య సిబ్బంది, 24/7 సెక్యూరిటీ గార్డుల పహారా.. అన్నింటినీ దాటుకుంటూ అగ్ని ప్రమాదకారకాలైన పటాకులు నిమ్స్ ఆస్పత్రికి చేరాయి. నిమ్స్ ఎమర్జెన్సీ వార్డులోని ఆడిటోరియాన్ని ఆనుకొని ఉన్న ఆరోగ్యశ్రీ కార్యాలయంలో పెద్ద ఎత్తున వీటిని నిల్వ చేశారు. శనివారం మధ్యాహ్నం నిమ్స్ ఆడిటోరియంలో జరిగిన అగ్ని ప్రమాదంతో ఈ భద్రతా వైఫల్యం బయటపడింది.
శనివారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగిన ఈఎండీ వార్డులోనే పల్మనాలజీ, వాస్కులర్, న్యూరో సర్జరీ, ఐసీయూ తదితర విభాగాలు ఉన్నాయి. ఒకవేళ మంటలు క్రమంగా వ్యాపించి పటాకుల స్టాకుగా ఉన్న గది వరకు చేరి ఉంటే పెను ప్రమాదమే జరిగి ఉండేదని రోగులు ఆందోళన వ్యక్తం చేశారు. నిమ్స్ దవాఖానకు నిత్యం 3,500 మంది రోగులు వివిధ చికిత్సల కోసం ఆస్పత్రికి వస్తుంటారు. డైరెక్టర్‌తో సహా ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వివిధ విభాగాలకు చెందిన నిష్ణాతులైన వైద్యులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా



నిత్యం రోగులకు వైద్య సేవలందించడంలోనే తలమునకలవుతారు. ఈ నేపథ్యంలో అందరి భద్రతను ప్రశ్నార్థకం చేస్తూ పటాకులు దర్శనమిచ్చాయి. అగ్ని ప్రమాదం జరిగిన క్రమంలో పటాకుల విషయంలో విచారణ చేయాలని స్వయంగా నిమ్స్ వైద్యాధికారి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

నిన్న దర్శనం%ొ%.నేడు మాయం

నిమ్స్ ఎమర్జెన్సీ వార్డులోని ఐదో అంతస్తులో ఉన్న ఆడిటోరియంలో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో నిమ్స్ సిబ్బంది అప్రమత్తమై ఫైర్ ఎస్టింగ్యూషర్లతో ఆర్పివేశారు. అదే క్రమంలో దానికి ఆనుకొని ఉన్న ఆరోగ్యశ్రీ కార్యాలయంలో పటాకులు బయటపడ్డాయి. దీంతో ఒక్కసారిగా సిబ్బంది ఉలిక్కిపడ్డారు. పటాకులు ఎవరు తెచ్చారని ఆరా తీస్తే.. అందరి నుంచి మౌనమే సమాధానంగా వచ్చింది. పటాకుల విషయంపై నిమ్స్ వైద్యాధికారి ఒకరు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసుల బృందం నిమ్స్ దవాఖానలోని సదరు కార్యాలయానికి వచ్చి పరిశీలించగా అక్కడి నుంచి పటాకులు మాయమయ్యాయి. అసలు తెచ్చిందెవరూ.. మాయం చేసిందెవరూ.. దీని వెనుక ఉన్నదెవరూ.. 24 గంటల్లో ఎలా మాయమయ్యాయి%ొ%.తెచ్చిన వారే మాయం చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# మీకు తెల్ల రాగుల గురించి తెలుసా.. ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతం..



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు ఆరోగ్యం పట్ల ప్రస్తుతం చాలా మందిలో శ్రద్ధ పెరుగుతోంది. అందులో భాగంగానే ఆరోగ్యకరమైన ఆహారాలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ప్రధానంగా మిల్లెట్స్‌ను అధికంగా తింటున్నారు. ఒకప్పుడు మన పూర్వీకులు, పెద్దలు చిరుధాన్యాలను అదికంగా తినేవారు. అందుకనే వారు అంత ఆరోగ్యంగా ఉండేవారు. అందుకనే చాలా మంది ఇప్పుడు చిరు ధాన్యాలను తింటున్నారు. చిరు ధాన్యాల్లో అనేక రకాలు ఉన్నాయి. చాలా మంది తినేవాటిల్లో రాగులు కూడా ఒకటి. అయితే రాగుల పేరు చెబితే చాలా మందికి ఎరుపు రంగులో ఉండే రాగులే గుర్తుకు వస్తాయి. కానీ మీకు తెలుసా.. తెలుపు రంగులో ఉండే రాగులు కూడా ఉంటాయి. వీటిని తెల్ల రాగులు అని పిలుస్తారు. అలాగే టెఫ్ మిల్లెట్స్ అని కూడా ప్రత్యేకంగా వీటిని పిలుస్తారు. చాలా మందికి ఎరుపు రంగులో ఉండే రాగుల గురించే తెలుసు. కానీ తెల్ల రాగులు కూడా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

పురుషుల సామర్థ్యానికి..

ఎరుపు రంగు రాగుల్లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే అవి ఆ రంగులో ఉంటాయి. అయితే తెల్ల రాగుల్లో జింక్, క్యాల్షియం అధికంగా ఉంటాయి. అందువల్ల ఎముకలు బలంగా ఉండాలనుకునే వారు తెల్ల రాగులను తినాలి. తెల్ల రాగులను తింటే జింక్ అధికంగా లభిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్ఫెక్షన్లు, వ్యాధులు రాకుండా చూస్తుంది. ఈ రాగులను తినడం వల్ల పురుషుల్లో లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. వీర్యం ఉత్పత్తి అధికమవుతుంది. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి. తెల్ల రాగుల్లో కాపర్ అధికంగా ఉంటుంది. ఇది శరీరాన్ని యాక్టివ్‌గా ఉంచుతుంది. రోగాలు రాకుండా రక్షిస్తుంది. ముఖ్యంగా జ్వరం వచ్చిన వారు తెల్ల రాగులతో జావ చేసి తాగుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

షుగర్ ఉన్నవారికి..

వేసవిలో రాగి జావను తాగితే ఎంతో మేలు జరుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే తెల్ల రాగులతోనూ జావను తయారు చేసి తాగవచ్చు. ఇది శరీరానికి చలువ చేస్తుంది. వేడిని తగ్గిస్తుంది. డీహైడ్రేషన్ బారి నుంచి రక్షించబడతారు. ఎండ దెబ్బ బారి నుంచి సురక్షితంగా ఉంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. తెల్ల రాగుల్లో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే నీరసం, అలసట తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ రాగులు ఎంతో మేలు చేస్తాయి. వీటితో రోజూ రొట్టెలు లేదా జావ తయారు చేసి తాగుతుంటే షుగర్ నియంత్రణలో ఉంటుంది. తెల్ల రాగుల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతుంది.

ప్రోటీన్లు అధికం..

తెల్ల రాగుల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. 100 గ్రాముల తెల్ల రాగుల పిండి ద్వారా సుమారుగా 14 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. శరీరం యాక్టివ్‌గా ఉండేలా చూస్తాయి. కండరాల నిర్మాణం అయ్యేందుకు సహాయం చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు తెల్ల రాగులను ఆహారంలో భాగం చేసుకుంటే కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. మళ్లీ యాక్టివ్‌గా మారుతారు. తెల్ల రాగులను ఏ రకంగా తీసుకున్నా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటి పిండితో రొట్టెలను తయారు చేసి తినవచ్చు. లేదా జావ తయారు చేసి తాగవచ్చు. దోశలు, ఇడ్లీల తయారీకి కూడా ఈ రాగులను ఉపయోగించవచ్చు. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# వికారాబాద్ జిల్లాలో చర్చి ల లో ఇష్టర్ పండుగను జరుపుకున్న క్రైస్తవ సోదరులు...

. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... వికారాబాద్ జిల్లా లో ఆదివారం పండుగను ఘన%శ%గా జరుపుకున్నారు.

యేసుక్రీస్తు పునరుత్థానం మానవాళికి నవజీవనమైన ఈస్టర్ పర్వదినం క్రిస్టియన్ సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యం, కరుణ, నమ్మకం, ఐక్యతల సందేశమే ఈ శుభదినమని పేర్కొన్నారు మనుషుల్లో దేవుడిగా జన్మించి.. మానవత్వపు విలువలను విశ్వవ్యాప్తం చేసిన ఏసు క్రీస్తు స్మృతితో జరుపుకునే వేడుక ఈస్టర్ అన్నారు...

మానవాళి సంక్షేమం కోసం క్రీస్తు పునరుద్ధరణ పొందిన పవిత్రమైన ఈస్టర్ సంబోధించారు.పెద్ద ఎత్తున ప్రజలు చర్చిలలో ఈస్టర్ పండుగను జరుపుకున్నారు.

# ఇంట్లో రక్తపు మడుగులో పడి ఉన్న మాజీ డీజీపీ ఓం ప్రకాశ్.. భార్యపైనే అనుమానం..



!కర్ణాటక మాజీ డీజీపీ ఓం ప్రకాష్ బెంగళూరులోని తన నివాసంలో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించారు. అతని భార్యే అతన్ని హత్య చేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఓం ప్రకాష్ 1981 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. 2015లో కర్ణాటక రాష్ట్రానికి 38వ డీజీ అయ్యారు.%కర్ణాటక మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (%ఐ%) ఓం ప్రకాష్ దారుణ హత్యకు గురయ్యారు. ఆదివారం(ఏప్రిల్ 20) బెంగళూరులోని ఉన్నత స్థాయి హెచ్‌ఎస్ఆర్ లేఅవుట్‌లోని తన నివాసంలో అనుమానాస్పద స్థితిలో హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. బీహార్‌లోని చంపారన్‌కు చెందిన 68 ఏళ్ల రిటైర్డ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారి, 1981 బ్యాచ్ అధికారి. తన మూడంతస్తుల ఇంటి గ్రౌండ్ ఫ్లోర్‌లో రక్తపు మడుగులో పడి ఉన్నట్లు గుర్తించారు. పదునైన ఆయుధం వల్ల గాయాలున్న అతని మృతదేహాన్ని అతని భార్య పల్లవి గుర్తించి, పోలీసులకు సమాచారం అందించిందని అధికారులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న వెంటనే సీనియర్ పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై ఫోరెన్సిక్ బృందం దర్యాప్తు చేపట్టింది.ప్రాథమిక దర్యాప్తులో ఓం ప్రకాష్ దారుణ హత్యకు గురైనట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల ప్రమేయం, బహుశా కుటుంబ వివాదం కారణంగానే జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఓం ప్రకాష్‌ను మూడుసార్లు పొడిచి చంపారని, హత్యకు ఉపయోగించిన కత్తిని నివాసం నుంచి స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. కుటుంబ వివాదం నేపథ్యంలో అతని భార్య పల్లవి, కుమార్తెను అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఇదివరకే కాలంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని ప్రకాష్ కొంతమంది సన్నిహితుల ముందు ఆందోళన వ్యక్తం చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.బెంగళూరు పోలీస్ కమిషనర్ బి దయానంద్ మాట్లాడుతూ, "ఆదివారం సాయంత్రం 4 నుండి 4:30 గంటల ప్రాంతంలో మాజీ డీజీపీ ఓం ప్రకాష్ మరణం గురించి సమాచారం అందిందన్నారు. ఆయన కుమారుడిని సంప్రదించి, ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీనిపై, వివరణాత్మక దర్యాప్తు జరుగుతుంది. ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని సీపీ తెలిపారు. పదునైన ఆయుధాన్ని ఉపయోగించినట్లు తెలుస్తోందని, దానివల్ల చాలా రక్తాన్ని కోల్పోయి మరణానికి దారితీసిందని పోలీస్ కమిషనర్ బి దయానంద్ తెలిపారు.కర్ణాటక 38వ డీజీపీగా మార్చి 1, 2015న నియమితులైన ఓం ప్రకాష్ విశిష్టమైన కెరీర్‌ను కలిగి ఉన్నారు. ఆయన హోమ్ గార్డ్స్ కమాండెంట్ జనరల్‌తో సహా అనేక కీలక పదవులను నిర్వహించారు. అగ్నిమాపక, అత్యవసర సేవలు, పౌర హక్కుల అమలు, కర్ణాటక లోకాయుక్త, నేర పరిశోధన విభాగం (లో పనిచేశారు.

# గులాబీ షర్బత్ కేవలం పానీయం మాత్రమే కాదు.. సామాజిక లక్ష్యంలో భాగంః పతంజలి




వేసవి కాలం రావడంతో, పతంజలి ఆయుర్వేద గులాబీ షర్బత్ కు మార్కెట్లో డిమాండ్ పెరిగింది. ఈ షర్బత్ తయారు చేయడం వెనుక పతంజలి ఆయుర్వేద ఉద్దేశ్యం లాభం సంపాదించడం కాదు, ప్రజల ఆరోగ్యాన్ని చక్కగా ఉంచడమే అని సంస్థ వెల్లడించింది. పతంజలి దార్శనికత కేవలం ఉత్పత్తులను అమ్మడం మాత్రమే కాదు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు, ముఖ్యంగా పేద, గిరిజన వర్గాలకు మద్దతు ఇవ్వడం కంపెనీ లక్ష్యం.

%యోగా గురువు బాబా రాందేవ్ కంపెనీ పతంజలి, కృత్రిమ రంగులు, చక్కెర అధికంగా ఉండే సాంప్రదాయ పానీయాలకు పోటీగా తన గులాబీ షర్బత్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ షర్బత్ రుచికరమైనది. రిఫ్రెషింగ్ మాత్రమే కాకుండా, ఆయుర్వేద సూత్రాలపై కూడా ఆధారపడి ఉంటుందని కంపెనీ పేర్కొంది. హానికరమైన కెఫిన్, సోడా, నీటి ఆధారిత పానీయాలకు దూరంగా ఉండటానికి, సహజమైన, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను స్వీకరించడానికి ప్రజలను ప్రోత్సహించడం పతంజలి లక్ష్యం.

బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ ప్రారంభించిన పతంజలి ఆయుర్వేద సంస్థ, మార్కెట్లో ఖుస్ షర్బత్, బేల్ షర్బత్‌లతో పాటు తన గులాబీ షర్బత్‌ల సరఫరాను మరోసారి పెంచింది. దేశంలో పెరుగుతున్న వేడి నేపథ్యంలో సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే కంపెనీ ఉద్దేశమే దీనికి కారణం. పతంజలి ఆయుర్వేద అతిపెద్ద గుర్తింపు ఏమిటంటే దాని ఉత్పత్తులు ఆయుర్వేద ప్రయోజనాలతో పాటు స్వచ్ఛమైన, సహజసిద్ధమైన పదార్థాలతో తయారు చేయడం.పతంజలి ఆయుర్వేద ప్రారంభ సమయంలో, బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ ఆయుర్వేద ప్రయోజనాలను ప్రజలకు అందించే ఉత్పత్తులను తయారు చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు, ఇవి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉపయోగపడతాయి. కంపెనీ ప్రధాన లక్ష్యం లాభం సంపాదించడం కాదు. ప్రజా సేవ చేయడమే అని పతంజలి పేర్కొంది.

పతంజలి నేడు %ఫీవీజీ+% రంగంలో ఒక పెద్ద కంపెనీ. కోరుకుంటే, కోలా, కార్బోనేటెడ్, సోడా ఆధారిత పానీయాల మార్కెట్లోకి ప్రవేశించగలిగేది. ఇది పానీయాల మార్కెట్లో దానికి పెద్ద వాటా, ఆదాయాలను వచ్చి ఉండేది. కానీ పతంజలి ప్రజల ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచే మార్గాన్ని ఎంచుకుంది. వేసవిలో శరీరానికి శీతలీకరణ ప్రభావాన్ని అందించే గులాబ్ షర్బత్, ఖుస్ షర్బత్, బాల్ షర్బత్‌లను కంపెనీ మార్కెట్లోకి ప్రవేశపెట్టింది.పతంజలి ఆయుర్వేద తన గులాబీ సిరప్‌ను సాంప్రదాయ పద్ధతిలో తయారు చేసింది. దీని కోసం, గులాబీలను రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల మధ్యవర్తుల సంఖ్య తగ్గుతుంది. పూలలో మలినాల ప్రమాదం తగ్గుతుంది. ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే షర్బత్ తయారవుతుంది. అంతేకాదు, పతంజలి ఆయుర్వేదం గులాబీ షర్బత్‌ను సహజంగా తయారు చేసే ప్రక్రియను ఎంచుకుంది. ఇందులో ఉపయోగించే పువ్వులలో ఎక్కువ భాగం సేంద్రీయమైనవి. ఈ షర్బత్‌లో గులాబీతో ఇతర ఔషధ మూలికలను కలిపారు. ఇవి వేసవిలో చల్లదనాన్ని అందిస్తాయని సంస్థ తెలిపింది.

పతంజలి దార్శనికత కేవలం ఉత్పత్తులను అమ్మడం మాత్రమే కాదు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు, ముఖ్యంగా పేద, గిరిజన వర్గాలకు మద్దతు ఇవ్వడం కంపెనీ లక్ష్యం. ఈ లక్ష్యంతో, పతంజలి విద్యా రంగంలో కూడా పనిచేస్తోందని కంపెనీ పేర్కొంది. ఆరోగ్యకరమైన శరీరం, విద్యావంతులైన మనస్సు ఒక దేశాన్ని బలోపేతం చేస్తాయని కంపెనీ విశ్వసిస్తుంది. గులాబీ షర్బత్ వంటి ఉత్పత్తుల నుండి వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని అటువంటి సామాజిక కారణాల కోసం ఉపయోగిస్తామని పతంజలి వెల్లడించింది.జాతీయ 'సేవకు సంబంధించి, ఆయుర్వేదాన్ని ప్రతి భారతీయుడికి అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని, తద్వారా ఎవరూ అనారోగ్యకరమైన పానీయాల బారిన పడకుండా ఉండటమే తమ లక్ష్యమని కంపెనీ తెలిపింది. "అణగారిన పిల్లలకు విద్యను అందించడం, గిరిజన వర్గాలను ఉద్ధరించడం లక్ష్యంగా కంపెనీ చేపట్టిన కార్యక్రమాలు దేశాభివృద్ధికి దోహదపడుతున్నాయి. ఈ విధంగా, పతంజలి గులాబీ షర్బత్ కేవలం పానీయం మాత్రమే కాదు, ఒక పెద్ద సామాజిక లక్ష్యంలో భాగం" అని పతంజలి పేర్కొంది. కర్ణాటక మాజీ డీజీపీ ఓం ప్రకాష్ బెంగళూరులోని తన నివాసంలో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించారు. అతని భార్యే అతన్ని హత్య చేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఓం ప్రకాష్ 1981 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. 2015లో కర్ణాటక రాష్ట్రానికి 38వ డీజీ అయ్యారు.పతంజలి ఆయుర్వేద ఈ రోజుల్లో 'గులాబీ షర్బత్'తో పాటు 'బేల్', 'ఖస్' షర్బత్‌లకు కూడా వార్తల్లో నిలిచింది. వేసవి ప్రారంభం కావడంతో ఈ షర్బత్‌లకు డిమాండ్ కూడా పెరుగుతుంది. ఎందుకంటే సాంప్రదాయ పద్ధతిలో తయారుచేసిన ఈ షర్బత్‌లు ఈ ఎండాకాలంలో ప్రజలను చల్లబరుస్తాయి. కానీ ఈ షర్బత్‌ను తయారు చేయడంలో కూడా పతంజలి 'దేశ సేవకే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది. దేశ సేవ అనేది పతంజలి ఆయుర్వేద్‌లోనే ఉందని, జాతీయ వాదంతోనే పతంజలి నిర్మాణం జరిగిందని బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ అన్నారు.యోగు పతంజలి ఆయుర్వేద వేల కోట్ల రూపాయల విలువైన ఆయుర్వేద, %ఫీవీజీ+% కంపెనీగా మారింది. ఈ కంపెనీని స్థాపించడానికి విదేశీ పెట్టుబడిదారుల డబ్బును ఉపయోగించలేదు. ఆ కంపెనీ తన సీనియర్ అధికారుల కోసం ఎలాంటి ప్రైవేట్ జెట్ విమానాలను కొనుగోలు చేయలేదు. 'దేశ సేవ' అనేది పతంజలి ఆయుర్వేద డీఎన్ఏలోనే ఉందని వాస్తవాన్ని బలపరుస్తుంది.'దేశ సేవ' అనేది పతంజలి ఆయుర్వేద డీఎన్ఏలో ఎంత లోతుగా ఇమిడిపోయింది. ఆ కంపెనీ తన వాటాదారులకు ఎటువంటి డివిడెండ్ చెల్లించదు. బదులుగా అది భారతదేశంలో సంపాదించిన ఆదాయాన్ని తిరిగి దేశంలోనే పెట్టుబడి పెడుతుంది. అందుకే పతంజలి చాలా తక్కువ సమయంలోనే ప్రపంచంలోని పెద్ద %ఫీవీజీ+% కంపెనీలకు గట్టి పోటీని ఇచ్చింది.పతంజలి ఆయుర్వేదం తన జాతీయ 'సేవను మతపరమైన సేవతో అనుసంధానిస్తుంది. ఒక వైపు కంపెనీ తన లాభాలలో కొంత భాగాన్ని గ్రామాలు, గిరిజన ప్రాంతాలలో విద్యను వ్యాప్తి చేయడంలో పెట్టుబడి పెడుతుంది. అదే సమయంలో పతంజలి వేద, సాంప్రదాయ జ్ఞానాన్ని ప్రోత్సహించడానికి గురుకులాను కూడా స్థాపించింది. ఇది కాకుండా ఆ కంపెనీ దేశంలో గో సంరక్షణ కేంద్రాలను కూడా నిర్వహిస్తుంది. వాటికి పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తోంది.ఆ సంస్థకు అంకురారా పరిగణించబడే బాబా రామ్‌దేవ్, కుంభమేళాలో ప్రజలకు సేవ చేయడం, గంగా నది శుద్ధికి తోడ్పడటం, అలాగే దేవాలయాలలో విరాళాలు కూడా అందించింది.

# కుటుంబ కలహాలు.. చిన్నారికి ఎలుకల మందు తాగించిన తల్లి



సత్యమేవ జయతే - జీడిమెట్ల

జీడిమెట్ల : మొన్న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజులరామారం బాలాజీ ఎన్‌క్లేవ్‌లో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను వేటకొడవలితో హతమార్చి తాను ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మరువకముందే బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆ మాదిరి ఘటనే ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

కుటుంబ కలహాలు, అనారోగ్యంతో బాధపడుతున్న కృష్ణ పావని అనే మహిళ కూల్ డ్రింక్‌లో ఎలుకల మందు కలుపుకుని తాను సేవించడంతో పాటు తన నాలుగున్నరేండ్ల వయసున్న కూతురు జస్వికకి తాగించింది. ఈ ఘటనలో తల్లికూతుళ్లు వైద్యశాలలో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి జస్విక మరణించింది. తల్లి కృష్ణ పావని ఐసియూలో చికిత్స పొందుతుంది. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ఆదిత్య గార్డెన్‌లో జరిగిన ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పొడవాటి కత్తితో బస్సుపై దాడి.. పలు వాహనాలు ధ్వంసం చేసిన యువకుడు



సత్యమేవ జయతే - ముంబై

ముంబై : ఒక యువకుడు రెచ్చిపోయాడు. రోడ్డుపైకి వచ్చి హంగామా చేశాడు. పొడవాటి కత్తితో బస్సుపై దాడి చేశాడు. బస్సు డ్రైవర్‌ను అసభ్యకరంగా తిట్టడంతోపాటు బెదిరించాడు. బస్సుతోపాటు ఆటో మరో వాహనం అద్దాలు ధ్వంసం చేశాడు. చివరకు పోలీసులు ఆ యువకుడ్ని అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. భాండూప్ ప్రాంతంలో నివసించే 16 ఏళ్ల యువకుడు దొంగతనం చేశాడన్న ఆరోపణలతో అతడి బంధువు తిట్టాడు. దీంతో అతడు ఆగ్రహంతో ఊగిపోయాడు. శనివారం మధ్యాహ్నం రోడ్డుపైకి వచ్చి గట్టిగా అరుస్తూ హంగామా చేశాడు. చేతిలోని పొడవైన కత్తితో బెస్ట్ బస్సు అద్దాలు పగులగొట్టాడు. కత్తిని చూపించి బస్సు డ్రైవర్‌ను బెదిరించాడు. అక్కడ పార్క్ చేసి ఉన్న వాటర్ ట్యాంకర్, ఆటో అద్దాలను కూడా పగులగొట్టాడు.

కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆ యువకుడ్ని అదుపులోకి తీసుకున్నారు. బస్సు డ్రైవర్ ఫిర్యాదుతో అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. జువైనల్ రిమాండ్ హోమ్‌కు తరలించారు

మరోవైపు గతంలో కూడా కొందరిని గాయపర్చడం, ప్రజా శాంతికి విఘాతం కలిగించడం వంటి పలు క్రిమినల్ కేసులు ఆ మైనర్ బాలుడిపై నమోదయ్యాయని పోలీస్ అధికారి వెల్లడించారు. తాజాగా ఆ యువకుడు కత్తితో రోడ్డుపై హంగామా చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు చొప్పున పరిహారంఇవ్వాలి.....

# సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్........



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి. రైతులకు గోనెసంచులు ఉచితంగా అందించాలి ఇండ్లు కూలిపోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వానికి రైతు సంఘం, సిపిఎం డిమాండ్ ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సిఐటీయూ యూనియన్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి సదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ లు మాట్లాడుతూ గత 15 రోజులుగా జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాలకు వడగళ్ళులకు మక్కలు, వరి, జొన్నలు, నేలకొరిగాయి, కస్త కూస్తో కాసిన మామిడి కాయలు కూడా మొత్తం భూమిపాలు నేలమట్టం అయినవి. అనేక గ్రామాలలో కొత్తగా నిర్మించుకుంటున్న ఇండ్లు, పాత ఇండ్లు, వడగళ్ళులకు కూలిపోయాయి, పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇండ్లు రేకుల కూలిపోయిన పేదలకు ఒక్కొ ఇంటికి 50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని, ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అకాల వర్షాలకు వడగళ్ళులకు పంటలు నష్టపోయిన గ్రామాలలో మండల, జిల్లా అధికారులు పర్యటనలు చేసి సందర్శించి ఖచ్చితంగా రైతన్నలను ఆదుకోవాలని కోరుతున్నాము. నేటికి వారిధాన్యం పొలాలలో, ఇండ్ల వద్ద ఆరబెట్టుకుంటూ వర్షాలకు తడిసి ముద్దలు అవుతున్నది. ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గోనె సంచిలో ఉచితంగా ఇవ్వాలని, ఒక్కో కింటాలుకు 500 బోనస్ ఇవ్వాలి. రైతులకు మద్దతుధారా 5వేలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము.ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలో వెంటనే అమలు చేయాలని భూభారతిలో కాస్తు కాలం పెట్టాలి. రైతు రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మదుబపల్లి సుదర్శన్ నవీన్ కుమార్ నాయకులు అక్బర్ యాదయ్య నర్సింలు సత్తయ్య లాలయ్య తదితరులు పాల్గొన్నారు..

# నిద్ర పట్టాలంటే జో బైడెన్ ఈ మెషిన్ పెట్టుకోవాల్సిందే!

**- స్లీప్ అప్నియా సమస్యతో బాధపడుతున్న అమెరికా అధ్యక్షుడు - వైద్యుల సూచన మేరకు సీపాప్ మెషిన్ ధారణ**

**- దీనివల్ల శ్వాస మార్గంలో అడ్డంకులు తొలగిపోతాయి**

**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. ఆయన వయసు 80 ఏళ్లు. సాధారణంగా వృద్ధాప్యంలో స్లీప్ అప్నియా సమస్య ఎక్కువగా కనిపిస్తుంటుంది. దీని వల్ల గురక వస్తూ నిద్ర సరిగా పట్టదు. దాంతో గుండెపై ప్రతికూల ప్రభావం పడుతుంది. వైద్యుల సూచన మేరకు జో బైడెన్ ' కంటిన్యూస్ పాజిటివ్ ఎయిర్ వే ప్రెషర్' (సీపాప్) మెషిన్ ను ముఖానికి ధరించి నిద్ర పోతున్నారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ ప్రకటించింది.
తనకు 2008 నుంచి స్లీప్ అప్నియా సమస్య ఉన్నట్టు అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించడం గమనార్హం. ఇది తీవ్రమైన సమస్య. దీని కారణంగా మధ్య మధ్యలో శ్వాస తీసుకోవడం ఆపేసి, ఒక్కసారిగా తీసుకుంటూ ఉంటారు. మంగళవారం రాత్రి సీపాప్ మెషిన్ ను బైడెన్ ధరించి పడుకోగా, ఆ మచ్చలు ముఖంపై కనిపించాయి. జో బైడెన్ అమెరికా ఉపాధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే అధిక హార్ట్ బీట్ రావడంతో స్లీప్ అప్నియాగా వైద్యులు అనుమానించారు. కానీ, సీపాప్ మెషిన్ ను ఇప్పుడే ధరించడం ప్రారంభించారు. సీపాప్ మెషిన్ ను ముఖానికి ధరించినప్పుడు అది మాస్క్ ద్వారా మన ముక్కుల్లోంచి ఎయిర్ ను పంప్ చేస్తుంది. దాంతో గాలి తీసుకునే వాయు మార్గాలు తెరుచుకుంటాయి. మెరుగైన శ్వాస ఆడుతుంది. అమెరికాలో 50 లక్షల మంది ఇదే సమస్యతో బాధపడుతున్నారు.



# ఆఫ్రికా టీనేజర్‌ను కాల్చి చంపిన పోలీసులు.. ఫ్రాన్స్‌లో విధ్వంసం

**- 17 ఏళ్ల డెలివరీ వాహన డ్రైవర్‌ను అనుమానంతో కాల్చి చంపిన పోలీసులు**

**- పోలీస్ స్టేషన్లపైకి టపాసులు విసురుతూ, కార్లను తగలబెడుతున్న ఆందోళనకారులు**

**- పోలీసుల కాల్పులను వివరించలేని, క్షమించరాని చర్యగా అభివర్ణించిన అధ్యక్షుడు మాక్రాన్**



ఆఫ్రికా: ఉత్తర ఆఫ్రికా జాతీయుడైన 17 ఏళ్ల టీనేజర్‌ను పోలీసులు కాల్చి చంపడంపై ఫ్రాన్స్ అట్టుడుకుతోంది. పారిస్ శివారులోని నాంటెర్రిలో ట్రాఫిక్ స్టాప్ ప్రాంతంలో కుర్రాడిని పోలీసులు కాల్చి చంపడంపై నిరసనలు వెల్లువెత్తాయి. పోలీస్ స్టేషన్‌పై టపాసులు విసిరిన నిరసనకారులు కార్లకు మంటపెట్టారు. వరుసగా రెండో రాత్రి కూడా అల్లర్లు కొనసాగాయి. ఆందోళనకారులను అడ్డుకునేందుకు లిల్లీ, టౌలౌస్ నగరాల్లో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. అమీన్స్, డిజోన్, ఎస్సోలోనూ అశాంతి నెలకొంది. పారిస్‌లోని మరికొన్ని ప్రాంతాల్లోనూ ఘర్షణలు జరుగుతున్నట్టు స్థానిక మీడియా పేర్కొంది. పారిస్ తూర్పు దిక్కున ఉన్న మాంట్రూయిల్ టౌన్ హాల్‌పైకి నిరసనకారులు డజన్ల కొద్దీ టపాసులను విసురుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీనేజర్‌పై పోలీసుల కాల్పులను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్.. వివరించలేని, క్షమించరానివిగా పేర్కొన్నారు. నాంటెర్రిలో మంగళవారం ట్రాఫిక్ తనిఖీల సందర్భంగా 17 ఏళ్ల నయెల్ అనే డెలివరీ వాహన డ్రైవర్‌పై అనుమానంతో పోలీసులు కాల్పులు జరిపారు. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన తర్వాత దేశవ్యాప్తంగా జరిగిన అల్లర్లలో పలువురు పోలీసు అధికారులు గాయపడ్డారు. 40కిపైగా కార్లను ఆందోళనకారులు దహనం చేశారు. మరోవైపు, కాల్పులు జరిపిన పోలీసు అధికారిని అరెస్ట్ చేశారు. అతడిపై హత్యాభియోగాలు మోపారు. అలాగే, అల్లర్లకు పాల్పడిన 31 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# కరోనా వైరస్ చైనా సృష్టే.. సంచలన విషయాలు వెల్లడించిన వుహాన్ శాస్త్రవేత్త

**వుహాన్‌లోని వైరాలజీ ల్యాబ్‌లోనే వైరస్‌కు పురుడు**

**నాలుగు రకాల స్ట్రెయిన్లలో వేగంగా వ్యాప్తి చెందే దానిని గుర్తించే పని అప్పగించిన ఉన్నతాధికారి**

**2019 వరల్డ్ మిలటరీ గేమ్స్ ద్వారా వ్యాప్తికి యత్నం**

**ఆ తర్వాత వుయిగర్ ముస్లింలపైనా ప్రయోగం**

**సంచలన విషయాలు వెల్లడించిన వుహాన్ రీసెర్చర్**

**జీవాయుధంగా ఉపయోగించేందుకు ఉద్దేశపూర్వకంగా సృష్టి**



చైనా: మొత్తానికి కరోనా వైరస్ సహజంగా పుట్టినది కాదన్న విషయం బహిర్గతమైంది. వైరస్ చైనాలోని వుహాన్ ల్యాబ్‌లోనే పురుడు పోసుకుందని వైరాలజీ ఇనిస్టిట్యూట్ పరిశోధకుడు చావోషావ్ వెల్లడించాడు. ఇంటర్నేషనల్ ప్రెస్ అసోసియేషన్ సభ్యురాలు, హక్కుల కార్యకర్త జెన్నిఫర్ ఝెంగ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయనీ సంచలన విషయాన్ని వెల్లడించారు. పై అధికారి ఒకరు తమకు నాలుగు రకాల కరోనా వైరస్‌లను ఇచ్చి అందులో అత్యంత వేగంగా వ్యాప్తి చెందే దానిని గుర్తించాలని ఆదేశించినట్టు పేర్కొన్నారు. 2019లో వుహాన్‌లో జరిగిన మిలిటరీ వరల్డ్ గేమ్స్ సమయంలో తమ సహచరులు చాలామంది అదృశ్యమయ్యారని పేర్కొన్న షావో.. క్రీడాకారులు బస చేసిన హోటళ్లలో వారి ఆరోగ్యం, అక్కడి పరిశుభ్రతను పరిశీలించేందుకు వారిని పంపినట్టు తర్వాత తెలిసిందన్నారు. కరోనా వైరస్‌ను షావో జీవాయుధంగా అభివర్ణించారు. ఉద్దేశపూర్వకంగానే దీనిని సృష్టించినట్టు ఆయన పేర్కొన్నారు.
నిజానికి ఆ పనికి వైద్యులు సరిపోతారని, వైరాలజిస్టులతో పనిలేదని పేర్కొన్నారు. తనకు అప్పుడే అనుమానం వచ్చిందని, వైరస్‌ను అక్కడ వ్యాప్తి చేసేందుకే వారిని పంపి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత ఏడాది జింగ్‌జియాంగ్‌లోని రీ ఎడ్యుకేషన్ శిబిరాల్లో ఉన్న వుయిగర్ల ఆరోగ్యాన్ని పరీక్షించాలంటూ వైరాలజిస్టులను పంపడంతో అనుమానం మరింత బలపడిందన్నారు. వైరస్‌ను వ్యాపింపజేయడమో, లేదంటే మానవులపై వైరస్ ఎలా పనిచేస్తుందో తెలుసుకునేందుకో అక్కడికి పంపి ఉంటారని ఆయన వివరించారు. షావో ఇంటర్వ్యూ వివరాలు వెలుగులోకి రావడంతో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సంచలనమైంది.

# ప్రపంచంలోనే అత్యంత క్రూరమైన జైలులో ఖైదీల నరకయాతన

మియన్మార్: ప్యో వీ హ్లైయింగ్ వయస్సు 21 ఏళ్లు. ఆయన వైఫై టెక్నీషియన్‌గా పనిచేస్తారు. 2021 జూలైలో ఆయన ఒక వారం పాటు కనిపించకుండా పోయారు. అప్పుడే ఆయన తండ్రికి ఒక గుర్తుతెలియని ఫోన్ కాల్ వచ్చింది. మియన్మార్‌లోని అతిపెద్ద నగరమైన యాంగాన్ పరిసర ప్రాంతాల్లోని ఒక బ్రిడ్జి వద్దకు వెళ్లాలంటూ ఆయన తండ్రికి ఫోన్‌కాల్‌లో చెప్పారు. అక్కడే తన కుమారుడు అరెస్ట్ అయినట్లు ఆయనకు తెలిసింది. హ్లైయింగ్ తండ్రి వీధిలో చిరుతిండి వ్యాపారం చేస్తారు. %=వఫశీఎవఎఅనవఎ ఎఅనవశీ ఘఖఅఎష్టుఖఅ% భార్య ని ఒదారుస్తున్న సబితా.. కేటీఆర్, హరీష్ రావు కంటతడి కొన్ని రోజుల తర్వాత ఆయన ప్రభుత్వ వార్తాపత్రికలో దీని గురించి చదివారు. మియన్మార్ మిలిటరీ ప్రభుత్వంతో పోరాడుతున్న పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్ తిరుగుబాటుదారులకు మద్దతుగా తీవ్రవాద దాడులకు పాల్పడేందుకు పేలుడు పదార్థాలను నిల్వ చేస్తున్నారంటూ 29 మందిపై ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణల ఆధారంగా వారిని అరెస్ట్ చేశారు. ఇలా అరెస్ట్ అయిన 29 మందిలో ప్యో వీ హ్లైయింగ్ కూడా ఒకరు. ఆ బృందంలో 19 ఏళ్ల సి థు ఆంగ్ కూడా ఉన్నారు. ఆయన ఇంజినీరింగ్ విద్యార్థి. ఇంజినీరింగ్ మొదటి సంవత్సరంలో ఉన్నారు. ఆంగ్‌ను పోలీసులు తీసుకువెళ్లినట్లు ఆయన తల్లికి ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలిసింది. ప్యో వీ హ్లైయింగ్ కనిపించకుండా పోయిన మరుసటి రోజే ఆంగ్ అరెస్ట్ జరిగింది. "మియన్మార్ గులాగ్" అని పిలిచే జైళ్లు, విచారణ కేంద్రాల నెట్‌వర్క్‌లోకి ఈ యువకులు ఇద్దరినీ తీసుకెళ్లారు. ఈ నెట్‌వర్క్‌ను దశాబ్దాల పాటు అసమ్మతివాదులను నిర్బంధించి, హింసించేందుకు ఉపయోగించారు. ఈ నెట్‌వర్క్‌లో "ఇన్సీన్ ప్రిజన్" ఉంటుంది. వరుస మిలటరీ ప్రభుత్వాల అణచివేతకు గుర్తుగా దీనికి ఈ పేరు వచ్చింది. ఏడేళ్ల జైలు శిక్ష పడిన తర్వాత తొలిసారిగా ఈ జైలులోకి ప్యో వీ హ్లైయింగ్, సి థు ఆంగ్‌లు వెళ్లారు. ఈ జైలులో నిర్బంధానికి గురైన వ్యక్తుల కుటుంబాలతో పాటు మౌంగ్ పో అనే ఒక ఆర్టిస్టుతో బీబీసీ మాట్లాడింది. మౌంగ్ పో ఆరు నెలల పాటు ఆ జైలులో ఉన్నారు. బయటకు వచ్చిన తర్వాత ఆ భయంకరమైన జైలులోని పరిస్థితులపై చిత్రాలు గీసి వాటిని థాయ్‌లాండ్‌లోని ఎగ్జిబిషన్లలో ప్రదర్శిస్తున్నారు. మియన్మార్‌లో బ్రిటిష్ వలస పాలనకు చెందిన దుర్మార్గపు వారసత్వాలలో ఈ ఇన్సీన్ ప్రిజన్ ఒకటి. 1877లో ఈ జైలును నిర్మించారు. మియన్మార్‌లోని అతిపెద్ద జైలు ఇదే. చాలామంది రాజకీయ ఖైదీలు తమ శిక్షలో కొంతకాలం ఈ జైలులోనే అనుభవించారు. విచారణకు ముందు కొన్ని నెలల పాటు వారిని ఈ జైలులోనే నిర్బంధిస్తారు. అక్కడి అనుభవాన్ని కొందరు తట్టుకోలేరు. "యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేట్‌గా పట్టా అందుకున్న తర్వాత అతనిపై ఆధారపడి జీవించాలని నేను అనుకున్నా" అని ఆంగ్ తల్లి చెప్పారు. "నా పొరుగు వారు నన్ను ఓదార్చేందుకు ప్రయత్నించారు. నా భర్త అనారోగ్యంతో మంచం మీదే ఉంటున్నారు. ఇక నాకు ఇప్పుడు సహాయం చేసేవారు ఎవరూ లేరని నాకు అర్థమైంది. నా భర్తతో పాటు చిన్న కుమారుడిని నేనే చూసుకోవాలి. అలాగే జైలులో ఉన్న నా కుమారునికి కూడా నా మద్దతు అవసరం" అని ఆమె చెప్పారు. ప్రపంచంలోని అత్యంత అనాగరిక, క్రూరమైన జైలు వ్యవస్థగా భావించే ఇన్సీన్ జైలులోని తమ కుమారులకు అండగా నిలిచేందుకు ఆ కుటుంబాలు శ్రమించాల్సి ఉంటుంది. సి థు ఆంగ్ అరెస్ట్ అయిన మూడు వారాల తర్వాత ఇన్సీన్ జైలు నుంచి ఆంగ్ తల్లికి ఒక ఫోన్ కాల్ వచ్చింది. ఆంగ్ కోసం ఆహారంతో పాటు డబ్బు పంపించాల్సిందిగా ఆమెకు చెప్పారు. కుటుంబం నుంచి ఇలాంటి మద్దతు లభించకపోతే జైలులో ఉన్నవారి పరిస్థితి అధ్వాన్నంగా మారుతుంది. జైలు లోపల పరిస్థితులు, ఆహారం ఏమాత్రం బావుండదు. వారి ఆరోగ్యం దారుణంగా క్షీణిస్తుంది. ఆంగ్‌కు పంపించే ఆహార ప్యాకెట్ల కోసం నెలకు రూ. 5,497 (67 డాలర్లు) వెచ్చిస్తున్నట్లు ఆమె చెప్పారు. వీధుల్లో ఉడికించిన సోయా బీన్లను అమ్ముతూ, వచ్చిన డబ్బులో మూడో వంతు దీని కోసమే కేటాయిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్యో వీ హ్లైయింగ్‌పై జరిగిన రెండు విచారణలు మూడు నెలల పాటు సాగాయి. తీర్పు రావడానికి ఒక నెల రోజుల ముందు ఆయన తండ్రి మాత్రమే హ్లైయింగ్‌ను చూడగలిగారు. మొత్తంగా రెండుసార్లు ఆయన హ్లైయింగ్‌ను చూశారు. హ్లైయింగ్ అనుభవిస్తున్న పరిస్థితుల గురించి మొదటిసారి విన్నారు. విచారణ సందర్భంగా యాంగాన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోని అత్యంత క్రూరమైన "యి కై ఐ" సెంటర్‌తో సహా అయిదు విచారణ కేంద్రాల్లో అతన్ని క్రూరంగా హింసించారు. "అతనిని శవాగారానికి తీసుకెళ్లి అక్కడ కుళ్లిపోతున్న శవాలన్నింటినీ చూపించారు. 'నీ ప్రాణానికి ఇప్పుడు విలువ లేదు. ఒక బొగ్గు బస్తాకు ఉన్నంత విలువ కూడా ఉండదు నీ ప్రాణం. మేం నిన్ను చంపగలం' అని అతనిని బెదిరించారు. అతన్ని అరెస్ట్ చేసినప్పుడు కాలుపై పిస్టల్‌తో కాల్చారు. కాలుకు ఆ గాయం ఇంకా ఉంది. కాలు పిక్కలకు ఇనుప రాడ్లను కట్టారు. అతని తల వెనుక భాగం బాగా వాచిపోయింది. వెన్నులో ఒక డిస్క్ తొలగిపోయింది. చేయి కూడా విరిగింది. అతనికి ఏదీ సరిగా గుర్తు లేదు. కనీసం వ్యక్తుల పేర్లను కూడా చెప్పలేకపోతున్నాడు" అని ఆయన తండ్రి వివరించారు. జైలులో ఉన్న కుమారునికి మద్దతుగా నిలవడం కోసం తమ కుటుంబం వద్ద ఉన్న ఆభరణాలు అన్నింటినీ ఆయన తండ్రి అమ్మేశారు. ఇక మిగిలి ఉన్న కొంతపాటి భూమిని కూడా అమ్మాల్సి ఉంటుంది. తర్వాత తాను సంపాదించే డబ్బుతోనే ఆయన తన కుమారుడిని కాపాడుకోవాల్సి ఉంటుంది. చేపలతో తయారు చేసిన సూప్ 'మోహింగా'ను విక్రయిస్తూ ఆయన జీవనోపాధి పొందుతున్నారు. మియన్మార్‌లో అల్పాహారంలో మోహింగాను తీసుకుంటారు. యువకుల తరఫున వాదిస్తున్న లాయర్లు పెద్దగా వారి నుంచి ఫీజును ఆశించడం లేదు. ఆ కుటుంబాలకు సహాయం చేసేందుకు వారు ప్రయత్నిస్తున్నారు. అయితే, తమ క్లయింట్లను నిర్దోషులుగా బయటకు తీసుకొచ్చే అవకాశం లేదని వారు చెబుతున్నారు. "మేం చేయగలిగిందల్లా మా క్లయింట్లకు కాస్త ఓదార్పును, ఉపశమనాన్ని కలిగించడం మాత్రమే. తమ కుటుంబాలను కలిసేందుకు కూడా వారికి చాలా అరుదుగా అవకాశం వస్తుంది" అని ఒక లాయర్ చెప్పారు. మ్యో మయంట్ కూడా వీధి వ్యాపారం చేస్తారు.

## ప్రతి రెండు నిమిషాలకు ఒక గర్భిణీ స్త్రీ మరణిస్తోంది.. డబ్ల్యూహెచ్‌వో షాకింగ్ నివేదిక



**అమెరికా:** గర్భం అనేది మహిళల అత్యంత ప్రధానమైనది. గర్భం దాల్చిన ప్రతి మహిళా తన బిడ్డకు కొత్త జీవితాన్ని సృష్టించేందుకు ఎంతో కష్టపడుతుంది. బిడ్డ ఆరోగ్యంగా జన్మించేందుకు తల్లి ఎంతటి త్యాగానికైనా సిద్ధపడుతుంది..గర్భం అనేది మహిళల అత్యంత ప్రధానమైనది. గర్భం దాల్చిన ప్రతి మహిళా తన బిడ్డకు కొత్త జీవితాన్ని సృష్టించేందుకు ఎంతో కష్టపడుతుంది. బిడ్డ ఆరోగ్యంగా జన్మించేందుకు తల్లి ఎంతటి త్యాగానికైనా సిద్ధపడుతుంది. అయితే ఈ బిడ్డకు జన్మనిచ్చేటప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు నిమిషాలకు ఒక మహిళ చనిపోతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక అదే చెబుతోంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ సమర్పించిన తాజా నివేదిక ప్రకారం.. 2000–2015 నుంచి మాతాశిశు మరణాల రేటు కొంచెం తగ్గినప్పటికీ, 2016–2020 మధ్య మరణాల రేటు చాలా రెట్లు పెరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి సంయుక్త చొరవతో ఈ అధ్యయనం పూర్తయింది. 2020లో ప్రపంచవ్యాప్తంగా 287,000 ప్రసూతి మరణాలు సంభవించాయి. సగటున రోజుకు 800 మంది మహిళలు ప్రసవ సమయంలో మరణిస్తున్నారు. భవిష్యత్తులో మాతాశిశు మరణాల రేటు పెరుగుతుందని పరిశోధకులు భయపడుతున్నారు.
ఒకవైపు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో, మరోవైపు దక్షిణాసియాలో మాతాశిశు మరణాలు గణనీయంగా తగ్గాయి. వరుసగా 33 శాతం, 16 శాతంగా ఉన్నాయి. ఇంతలో ఆఫ్రికాలో మాత్రమే ప్రసూతి మరణాల రేటు 70% ఉంది. అంటే ప్రపంచంలోని రెండు ప్రాంతాలలో ప్రసూతి మరణాల రేటు వ్యత్యాసం తీవ్రంగా ఉంది. 2020లో మొత్తం ప్రసూతి మరణాలలో 70 శాతం. ఆఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ కంటే 136 రెట్లు ఎక్కువ. ఆఫ్ఘనిస్తాన్, సెంట్రల్ ఆఫ్రికా, సోమాలియా, సిరియా, యెమెన్, దక్షిణ సూడాన్ ఇలా దేశాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.మరణానికి కారణాలు అధిక రక్తపోటు, అధిక రక్తస్రావం, అబార్షన్‌కు సంబంధించిన సమస్యలు ఇన్‌ఫెక్షన్‌లకు కారణమయ్యాయి. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. అంతే కాదు, గర్భిణీ స్త్రీలందరికీ అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా పేర్కొందిద

## ప్రపంచంలోనే అత్యంత చవకైన కారు.. టైర్లు లేకుండానే రోడ్డుపై దూసుకెళ్తోంది.. వీడియో చూస్తే అవాక్కే..!



**అమెరికా:** ధ్వంసమైన పాత కారును ఉపయోగించి ప్రపంచంలోనే అత్యంత చౌకైన కారును తయారు చేశాడు. కారుకు గ్రో ప్రో కెమెరాను కూడా అమర్చారు. దాంతో ఈ కారు రోడ్డుపై వెళు న్నప్పుడు ఏదైనా అడ్డంకులు ఉంటే అది ముందుగానే కనిపెట్టేందుకు వీలుంటుంది.. అధికారికంగా పీల్ ఇంజనీరింగ్ కంపెనీ ఆధ్వర్యంలో తయారైన %ూ్రా% 50, ఇప్పటివరకు తయారు చేసిన అతి చిన్న కారు.ఇంట్లో కారు ఉంటే ఎంత బాగుంటుంది. ఇంటిల్లిపాది కలిసి జాలిగా ఎక్కడికైనా వెళ్లొచ్చు. ఎప్పుడంటే అప్పుడే నచ్చినటూరిస్ట్ స్పాట్ లు చూసిరావొచ్చు. బస్సులు, రైళ్ల కోసం ఎదురుచూడాల్సిన పనుండదు. కావాల్సిన సమయానికి బయలుదేరి, అనుకున్న సమయానికి తిరిగి రావచ్చు. ఇది మధ్యతరగతి ప్రజలందరి కల. కానీ కార్ల ధరల పెరుగుదల కారణంగా, ఈ కల చాలా మందికి కలగానే మిగిలిపోయింది. అయితే, ప్రపంచంలోనే అత్యంత చౌకైన కారుగా చెప్పబడుతున్న ఈ కారు వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను 13 మిలియన్లకు పైగా ప్రజలు వీక్షించారు.
ఈ విభిన్నమైన కారు వీడియో ఆటోమొబైల్ ప్రపంచంలో చాలా ప్రకంపనలు సృష్టించింది. ఇక్కడ ప్రత్యేకమైన డిజైన్‌లు, ప్రత్యేక లక్షణాలతో తయారైన ఈ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. ఎందుకంటే.. కారు నడపడంలో టైర్లు చాలా ముఖ్యమైనవి. కానీ ఈ కొత్త కారులో టైర్లు లేవు, ఇది చదునైన రహదారిపై దానికదే కదులుతోంది. ఈ ప్రత్యేక వేరియంట్ కారు చూపరులను ఆశ్చర్యపరిచింది. టైర్లు లేకుండా కారును రూపొందించే సరి కొత్త అవకాశాల గురించి కార్ల కంపెనీలను ఆలోచించేలా చేసింది.
టైర్లు, గేర్లు లేని కారు అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఇది పిల్లల ఆట వస్తువుగా భావించి చాలా మంది అయోమయంలో పడ్డారు. కానీ రోడ్డుపై నడుస్తున్న ఈ కారును చూస్తే చాలా మంది ఆశ్చర్యంతో నోరుతెరిచి కన్నార్పకుండా చూస్తున్నారు. ఈ వీడియోను మాసిమో అనే ఖాతా ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. ఇది ప్రపంచంలోనే అత్యంత చవకైన కారు అని క్యాప్షన్ ఇచ్చింది. 9 సెకన్ల నిడివి గల ఈ వీడియోలో రోడ్డుపై కారు కదులుతుండగా.. చూపరులు ఆశ్చర్యంగా చూస్తూ.. ఫొటో దిగేందుకు వీడియో తీసేందుకు ఎగబడ్డారు.

## ప్రొటీన్ షేక్ తాగి భారత సంతతికి చెందిన బాలుడు మృతి..!

లండన్: పశ్చిమ లండన్‌లోని ఈలింగ్‌లో రోహన్ గోధానియా (16) అనే బాలుడు మూడేళ్ల క్రితం ప్రొటీన్ షేక్ తాగి మృత్యువాతపడ్డాడు. ప్రొటీన్ షేక్ తాగిన రోజుల వ్యవధిలోనే బాలుడు తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందాడు. ప్రొటీన్ షేక్ తాగడం వల్లనే బాలుడికి మెదడు దెబ్బతిని, ప్రాణాలు కోల్పోయినట్లు తాజా కోర్టు విచారణలో బయటపడింది. ఈ విషాద ఘటన ఆగస్టు 15, 2020న చోటుచేసుకున్నప్పటికీ మృతికి గల కారణాలు తాజాగా జరిగిన న్యాయ విచారణలో వెలుగు చూశాయి.
అసలేం జరిగిందంటే..
రోహన్ చిన్నతనం నుంచి చాలా సన్నగా ఉండేవాడు. దీంతో బలం వచ్చేందుకు బాలుడి తండ్రి ప్రొటీన్ షేక్ ఇవ్వడం ప్రారంభించాడు. ఐతే ప్రొటీన్ షేక్ తీసుకున్న కొన్ని రోజుల వ్యవధిలోనే రోహన్ ఆరోగ్యం వేగంగా క్షీణించింది. దీంతో వెస్ట్ మిడిల్సెక్స్ ఆసుపత్రికి తరలించగా.. మూడు రోజుల వ్యవధిలోనే రోహన్ మరణించాడు. ఐతే రోహన్ మరణానికి కారణం మొదట్లో తెలియరాలేదు. రోహన్ మృతి అనంతరం అతని అవయవాలను దానం చేయడమే అందుకు కారణం. రోహన్ మృతిపై తాజాగా జరిపిన న్యాయ విచారణలో ఆర్నిథైన్ ట్రాన్స్‌కార్బమైలేస్ (%ాుజ%) లోపం వల్ల అరుదైన జన్యు స్థితికి గురై మరణించినట్లు తేలింది.
అందుకు ప్రొటీన్ షేక్‌లోని అధిక ప్రొటీన్ కంటెంట్ కారణమని వెల్లడించింది. దీని ప్రభావంతో రోహన్ శరీరంలోని రక్తప్రవాహంలో అమ్మోనియా వేగంగా విచ్ఛిన్నమై మెదడు దెబ్బతినిందని, అందుకే బాలుడు మృతి చెందినట్లు తేలింది. బాలుడి మృతి అనంతరం అవయవ దానం కారణంగా రోహన్ మరణానికి ఓటీసీ కారణమని అప్పట్లో గుర్తించలేకపోయారు. ఈ వివరాలన్నీ మిల్టన్ కీన్స్ కరోనర్ కోర్టులో విచారణ సందర్భంగా వెల్లడయ్యాయి.

# నా కలల రచన.. తెలంగాణ కళ

భారత వాణిజ్య, పారిశ్రామిక మండళ్ల సమాఖ్య (ఫిక్కీ) మహిళలకోసం 'ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్' అనే ప్రత్యేక విభాగాన్ని నడుపుతున్నది. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త రీతూషా దీనికి చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. బిజినెస్ ఫ్యామిలీ నుంచే వచ్చినా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించి.. మహిళా ఆంత్రప్రెన్యూర్లకు దిక్సూచిగా మారారు. తనదైన పరిశోధనతో తెలంగాణ కళలపై ఒక పుస్తకాన్నీ తీసుకువస్తున్నారు రీతూ. ఆ ప్రయాణం ఆమె మాటల్లో.. నేను పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే. నాన్న శివశంకర్ అగర్వాల్ పేరున్న వ్యాపారవేత్త. రబ్బరు ట్యూబుల ఎగుమతి-దిగుమతి వ్యాపారం చేసేవారు. నేను పెండ్లాడింది కూడా హైదరాబాదీనే. మా వారు అమిత్ షా. హరిద్వార్ హోటల్స్, క్రీమ్‌స్టోన్, స్కూప్స్ ఐస్‌క్రీమ్స్ తదితర వ్యాపారాలు ఉన్నాయి. పెండ్లయిన నాటి నుంచి నేను కూడా కుటుంబ వ్యాపారంలో పాలుపంచుకుంటున్నా. మా మామగారు కూడా నన్ను ఎంతగానో ప్రోత్సహించేవారు.



అయినా సరే ఎక్కడో చిన్న అసంతృప్తి. నాకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు కావాలనిపించేది. అందుకే రెండో బిడ్డ పుట్టాక జువెలరీ డిజైనింగ్, డైమండ్ గ్రేడింగ్, జెమాలజీ క్షుణ్నంగా అధ్యయనం చేశాను. నేను డిజైన్ చేసిన నగలతో ఎగ్జిబిషన్లు కూడా నిర్వహించాను. వాటికి మంచి స్పందన లభించేది. దీంతో 'రీతూస్ కస్టమైజ్డ్ డిజైనర్ జువెలరీ' పేరిట నగల తయారీ సంస్థను నెలకొల్పాను. ఆభరణాల వ్యాపారం నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. సృజనాత్మక డిజైనర్‌గా నన్ను సమాజానికి పరిచయం చేసింది. నా జీవితంలో ఇదో ముఖ్యమైన మలుపు. ఓ సంస్థను సమర్థంగా నిర్వహించడం సులభమైన విషయం కాదు. ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. అన్నిటినీ చిరునవ్వుతో ఎదిరించాను. నా కల నిజం చేసుకున్నాను.

**నలుగురి కోసం**

నా వంతుగా సమాజానికి ఎంతోకొంత తిరిగిఇవ్వాలనే ఉద్దేశంతో నేను, మా తమ్ముడు, అతని స్నేహితులు తలోచేయి వేసి.. కృపా ఫౌండేషన్ స్థాపించాం. దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాఠశాలతో పాటు, బేగంపేట్‌లోని అంధ విద్యార్థుల బడిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆ విద్యా సంస్థల అవసరాలను బట్టి ఆర్థిక సాయం అందిస్తున్నాం. మా ఫౌండేషన్ ద్వారా దాదాపు ఎనభై మంది పేద పిల్లలు ఉన్నత చదువులకు వెళ్లారు. ప్రయోజకులు అయ్యారు. మన చుట్టూ ఉన్న మనుషుల ముఖంలో నవ్వు కనిపిస్తేనే మనం సంతోషంగా ఉండగలం అని నమ్ముతాన్నేను. నాకు తొలినుంచీ చేనేత వస్త్రాలంటే ప్రాణం. నా దగ్గర అన్ని రకాల నేత చీరలూ ఉన్నాయి. అందులోనూ ఇక్కత్ బాగా నచ్చుతుంది. ఒకసారి పుట్టపాక వెళ్లాను. అక్కడ తేలియా రుమాల్ తయారీ విధానం నన్ను ఎంతో ఆశ్చర్యపరచింది. అదో సంక్లిష్టమైన ప్రక్రియ. దారాలకు రంగులేయడం ఎంతో కష్టం. అందుకే ఫిక్కీ సంస్థ ద్వారా తేలియా రుమాల్‌ను దత్తత తీసుకుందామని నిర్ణయించుకున్నాం. ప్రోత్సాహం కరువైతే ఓ గొప్ప పనితనం మరుగునపడిపోతుంది. మన మట్టి మీద ప్రేమతో.. తెలంగాణ కళలు, సంస్కృతి మీద మూడు వందల పేజీల పుస్తకం రాశాను. అందుకోసం ఎనిమిది నెలలకు పైగా లోతైన అధ్యయనం చేశాను. చేనేత, నగలు, వారసత్వ ప్రదేశాలు.. ఇలా పది అధ్యాయాలున్న ఈ పుస్తకాన్ని నెలాఖరులో ఆవిష్కరించనున్నాం. ఇందులో అషుర్‌ఖానా, పురానా హవేలి, దోమకొండ కోట లాంటి వాటి గురించి ఆసక్తికరమైన విషయాలు చెప్పబోతున్నా. తెలంగాణ ఘనతను ప్రపంచానికి చాటిచెప్పే రచన ఇది. మాది ఉమ్మడి కుటుంబం. నాకు ఇద్దరు పిల్లలు. ఇంటి బాధ్యతలు చూసుకుంటూనే వ్యాపారం నిర్వహించడం అలవాటైంది. మనం ఏ స్థానంలో ఉన్నా మహిళగా అన్ని బాధ్యతలూ నిర్వర్తించాల్సిందే. అలా అని ఎప్పుడూ మన మెదడులో అడ్డుగోడలు నిర్మించుకోకూడదు. స్వేచ్ఛగా ఆలోచించగలిగితేనే లక్ష్యాన్ని సాధించగలం.

**మహిళల అభివృద్ధి లక్ష్యంగా..**

ఫిక్కీతో నా అనుబంధం పద్దెనిమిది ఏండ్లుగా కొనసాగుతున్నది. ట్రెజరర్, ప్రోగ్రామ్ డిజైనర్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ.. ఇలా వివిధ హోదాల్లో పనిచేశాను. ఇప్పుడు చైర్‌పర్సన్! ఈ ప్రస్థానం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ ఏడాది మా లక్ష్యం సస్టెయినింగ్ హర్ ఎబిలిటీస్.. మహిళ సామర్థ్యాల అభివృద్ధికి తోడ్పడటం. లక్ష్యాలు, సంస్కృతి, విద్య, ఆరోగ్యం.. ఈ నాలుగు అంశాలూ మూలస్తంభాలుగా ముందుకు వెళ్తాం. ఐడియా స్థాయి నుంచే మహిళావ్యాపార వేత్తలకు తోడుగా ఉండాలనుకుంటున్నాం. ఇప్పటికే వ్యాపారాలు నడుపుతున్నవారు సమకాలీన పరిజ్ఞానాన్ని, ఆధునిక నైపుణ్యాన్ని పెంచుకోవడానికి మా వంతుగా సాయపడుతున్నాం. ఆ ప్రయత్నంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల సహకారం తీసుకునే ఆలోచన ఉంది. ఫిక్కీ బోర్డు స్థాయిలో మరింత మంది మహిళల్ని చూడాలని నా ఆకాంక్ష. రీతూషా తన భర్త వ్యాపారంలో పాలుపంచుకుంటున్నది అని అనిపించుకోవడం కన్నా, రీతూషా ఒక జువెలరీ డిజైనర్, ఫిక్కీ ప్రతినిధి.. ఇలా అనిపించుకోవడం నాకు సంతోషాన్నిస్తుంది. ఆ ముద్ర కోసం ఎంత కష్టపడటానికైనా సిద్ధం.

# శిల్పా కల్చర్!



గుర్తింపు తెచ్చుకోవాలంటే ఐఐఎమ్‌లోనే చదవాలా? అవార్డులు అందుకోవాలంటే బహుళజాతి కంపెనీలే స్థాపించాలా? అవసరం లేదు. ప్రతిభ సరిపోతుంది. పట్టుదల తోడైతే విజయం దానంతట అదే వరిస్తుంది. సూర్యాపేటకు చెందిన నెమరుగొమ్ముల శిల్ప " విజయరహస్యం ఇదే. పట్టు చీరల వ్యాపారం చేసిన అనుభవంతో ఈ రంగంలోకి అడుగు పెట్టిందామె. 'లీఫ్ టు క్లాత్' కాన్సెప్ట్‌తో సక్సెస్‌ఫుల్ ఆంత్రపెన్యూర్‌గా ఎదిగింది. సూర్యాపేటకు చెందిన నెమరుగొమ్ముల శిల్ప సాధారణ గృహిణి. డిగ్రీ వరకు చదివింది. పదిహేనేండ్లు పట్టు చీరల వ్యాపారం చేసింది. ఇది కాదు.. కొత్తగా ఇంకేమైనా చేయాలని సంకల్పించింది. మహిళలు అంతగా ఆసక్తిచూపని సెరికల్చర్ రంగంలో అడుగుపెట్టింది. భర్త రవీందర్ రావు సహకారంతో సూర్యాపేట పక్కనే ఉన్న తిమ్మాపురంలో తొమ్మిది ఎకరాలు కొనుగోలు చేసింది. మల్బరి సాగుకు ఆ నేలలు అనుకూలమో, కాదో తెలుసుకునేందుకు మట్టి పరీక్షలు చేయించింది. సానుకూలమైన ఫలితాలు రాగానే.. సేంద్రియ విధానంలో మల్బరి సాగు ప్రారంభించింది. గతంలో పట్టు పురుగుల గుడ్లను బెంగుళూరు, మైసూర్ తదితర ప్రాంతాల నుంచి రైతాంగం దిగుమతి చేసుకునేది.

ఈ పంట కాలపరిమితి ఇరవై రోజులే కావడంతో.. గుడ్ల సరఫరాలో ఆలస్యం కారణంగా నష్టాలు వచ్చేవి. దీంతో ఇక్కడే పట్టుగూళ్ల పెంపకాన్ని చేపట్టాలని నిర్ణయించుకుంది శిల్ప. మరింత నైపుణ్యం కోసం మల్బరి సాగు, పట్టుపురుగుల పెంపకంపై బెంగుళూరులో శిక్షణ తీసుకుంది. ప్రస్తుతం, ప్రభుత్వ సహకారంతో ఛాకీ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుని తిమ్మాపురంలోనే పట్టుగూళ్లను ఉత్పత్తి చేస్తున్నది. లాభాల బాటలో నడుస్తున్న వ్యాపారాన్ని చూసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గింపు ధరలో ఆటోమెటిక్ సిల్క్ రీలింగ్ మెషీన్ మంజూరు చేశాయి. అలా రూ.3 కోట్ల పెట్టుబడితో మౌలిక సదుపాయాలు సమకూర్చుకున్నది శిల్ప. గత నాలుగేండ్లుగా, ఇక్కడ ఏర్పాటు చేసిన రీలింగ్ మెషీన్‌పై పట్టు దారం తయారవుతున్నది. సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలతోపాటు తెలంగాణలోని పలు ప్రాంతాలకు పట్టు గూళ్లు, దారాలు సరఫరా అవుతున్నాయి.

**లీఫ్ టు క్లాత్ కాన్సెప్ట్‌తో..**

పెండ్లి వేడుకలైనా, పండగ సంబురాలైనా, శుభకార్యమైనా.. పట్టువస్త్రాల రెపరెపలే ప్రత్యేకతను చాటుతాయి. అయితే వస్త్రాల తయారీకి ఉపయోగించే 'పట్టు' దారం ఉత్పత్తి ఎంతో సంక్లిష్టమైన ప్రక్రియ. పట్టు గూళ్ల నుంచి దారాన్ని తీయడం.. దాన్ని వస్త్రాల తయారీకి అనుగుణంగా రెండు మూడు పోగులు కలిపి పురివేయడం.. తదితర పనులన్నీ రీలింగ్ యంత్రంపై చేస్తారు. దీన్ని 'లీఫ్ టు క్లాత్' కాన్సెప్ట్‌తో సమర్థంగా నిర్వహిస్తున్నది శిల్ప. ఆమె నెలకొల్పిన ఎస్ఆర్ సిల్క్ కంపెనీ పట్టు దారాలను తయారుచేసే స్థాయికి ఎదిగింది. పట్టువస్త్రాల తయారీ దిశగా కంపెనీని తీసుకెళ్లడమే తన లక్ష్యం అంటున్నది శిల్ప.

**వీ హబ్ తోడ్పాటు**

వీ హబ్ శిక్షణ కార్యక్రమాలు శిల్ప వ్యాపార అభివృద్ధికి దోహదపడ్డాయి. దీనివల్ల అకౌంటింగ్, మార్కెటింగ్, బ్యాంకింగ్ వంటి అంశాలపై అవగాహన పెరిగింది. ఆ నైపుణ్యమే ఆమెకు మహిళా పారిశ్రామిక వేత్తగా గుర్తింపు తెచ్చిపెట్టింది. జాతీయ స్థాయి పురస్కారంతోపాటు తెలంగాణలో ఉత్తమ రైతు, రైతుమిత్ర వంటి అవార్డులను అందుకున్నది శిల్ప. పత్తి లాంటి పంటలను సాగు చేసి నష్టపోయే బదులు, సెరి కల్చర్‌వైపు అడుగులు వేయాలని రైతులకు సూచిస్తున్నదామె. తెలంగాణలో ఈ పంటకు మంచి గిరాకీ ఉండటం వల్ల రెండు ఎకరాలు ఉన్న రైతు కూడా రూ.10వేల పెట్టుబడితో రూ.70వేల వరకు సంపాదించ వచ్చని సలహా ఇస్తున్నది. నిజానికి, పంట కాల వ్యవధి కూడా తక్కువే. దిగుబడి సొమ్ము వెంటనే చేతికి వచ్చేస్తుంది. రైతుకు అన్ని విధాలా లాభమే. 'మూస ప్రయాణంతో ఎలాంటి ఫలితాలూ సాధించలేం. రైతులు సృజనాత్మకంగా ఆలోచించాలి' అని సలహా ఇస్తున్నది శిల్ప.

# పోషకాలతో.. పొడవాటి కురులు

మన ఆరోగ్యాన్ని జుట్టు పట్టిచూపుతుంది. రంగు మారితే ఒక సమస్య,మందం తగ్గితే ఒక రుగ్మత, ఊడితే ఒక ఉపద్రవం. ఇక, బట్టతల వస్తే బ్రహ్మాండం బద్దలైనంత పెద్ద గండమే. కాబట్టి మీ కేశాలను ఆరోగ్యంగా ఉంచుకోండి. రోగాలను ఆమడదూరంలో ఉంచండి.

జుట్టు కాంతిహీనంగా, పెళుసుగా ఉంటే, మందం తగ్గినట్టు అనిపిస్తుంటే పోషక విలువల లోపం ఉన్నట్టు. వెంట్రుకలు రాలిపోవడాన్ని పౌష్టికాహారం అరికడుతుంది. కాబట్టి, సరైన మోతాదులో ప్రొటీన్లు తీసుకోవాలి. విపరీతమైన డైటింగ్ వల్ల కూడా వెంట్రుకలు రాలిపోతాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు లోపించడం, బాగా రిఫైన్ చేసిన కార్బొహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవడం కూడా ఇందుకు కారణమే. స్థూల, సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారంతో జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చు.



వెంట్రుకల ఆరోగ్యానికి అత్యావశ్యకమైన పోషకాలలో విటమిన్-ఎ ఒకటి. గుమ్మడి గింజలు, పాలకూర, పాలు, పెరుగు.. విటమిన్-ఎ నిధులు. ఇక విటమిన్-సి శరీరం ఐరన్‌ను శోషింపజేసుకోవడంలో తోడ్పడుతుంది. ఆరోగ్యకరమైన కురుల తయారీకి సహకరిస్తుంది. ఉసిరి, నిమ్మ, బెల్ పెప్పర్స్, జామ, స్ట్రాబెర్రీ.. విటమిన్-సి వనరులు.

బయోటిన్‌గా పిలిచే విటమిన్-బి 7 కుదుళ్ల పనితీరును మెరుగుపరుస్తుంది. కెరాటిన్ ఉత్పత్తిని పెంచుతుంది. జుట్టు విపరీతంగా రాలిపోయే రుగ్మత.. అలోపీసియా చికిత్సలో బయోటిన్‌ను ఉపయోగిస్తారు. ఇది బట్టతలను నివారించడంలోనూ సహాయకారిగా ఉంటుంది. బాదం, కాలీఫ్లవర్, పుట్టగొడుగులు, గుడ్లు, గోధుమ పొట్టు బయోటిన్ గనులు. శరీరంలో ఐరన్ స్థాయులు తగ్గిపోవడం కూడా బట్టతలకు దారితీస్తుందని అధ్యయనాల్లో తేలింది. వేయించిన శనగలు, మెంతి చిక్కి లేదా లడ్డు, బఠాణీలు, రాజ్మా, జీడిపప్పు శరీరంలో ఐరన్ లోపానికి మంచి మందులు.

వెంట్రుకలు ఆరోగ్యంగా పెరగడానికి, దృఢంగా ఉండటానికి అత్యవసరమైన ఖనిజాల్లో జింక్ ముఖ్యమైంది. పప్పులు, గుమ్మడిగింజల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. అయితే, జింక్ ఎక్కువైతే ప్రయోజనాలు తిరగబెడతాయి. అందువల్ల పోషక లోపాలు తలెత్తిన సందర్భాల్లో సప్లిమెంట్లను తగిన మోతాదులోనే తీసుకోవాలి.

చివరగా, వెంట్రుకలు రాలిపోవడాన్ని నివారించాలంటే ఆహారంలో తగినన్ని ప్రొటీన్లు ఉండాలి. రోజువారీ ఆహారంలో పాలు, పెరుగు, గుడ్లు, చిక్కుళ్లు, చికెన్, ఫిష్, పనీర్.. వీటిలో కనీసం మూడు పదార్థాలు ఉంటేనే శరీరానికి అవసరమైన ప్రొటీన్లు అందుతాయి. కురుల పెరుగుదలకు ముడిపదార్థాలూ దొరుకుతాయి.

# ట్రాన్స్‌ఫర్మేషన్!

ట్రాన్స్ జీవితాల్లో ట్రాన్స్‌ఫర్మేషన్‌మొదలైంది. ఇక నుంచీ యాచకులుగా భావించాల్సిన పన్లేదు. ఇంకో రూపంలో ఊహించుకోవాల్సిన అవసరం లేదు. వాళ్లిప్పుడు స్వయం ఉపాధి బాటలో నడుస్తున్నారు. సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటున్నారు. తెలంగాణ సర్కారు చేయూతతో మార్పు జెండా ఎగరేస్తున్నారు.

ట్రాన్స్‌జెండర్లు అంటేనే సమాజంలో చులకన భావం. ఆత్మీయులు సైతం చీదరించుకునే దయనీయ స్థితి. లింగమార్పిడి చేయించుకున్న వ్యక్తుల జీవితాలైతే మరీ దుర్భరం. చదువులేక, స్వశక్తితో ఎదిగే స్తోమత లేక, ఎవరూ ఉపాధినివ్వక, జీవనం సాగించే మార్గం తెలియక.. అనేక మంది భిక్షాటన చేస్తూ పొట్టపోసుకుంటున్నారు. అటు ఇటుకాని ఆ జీవితాలను ఆదుకున్న ప్రభుత్వాలే లేవు. కానీ, దేశంలోనే తొలిసారిగా తెలంగాణ సర్కారు ఆ దిశగా చర్యలు చేపట్టింది. ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి శిక్షణ ఇచ్చి గౌరవప్రదమైన జీవితానికి అవకాశం కల్పించింది.



ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసింది. రూ.2 కోట్ల నిధులు కేటాయించింది. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో.. ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులతో 23 మందితో శిక్షణ కార్యక్రమానికి నాంది పలికింది. తొలుత ప్రభావన జూట్ అండ్ అలైడ్ ఫైబర్స్ మల్టీస్టేట్ ఉమెన్స్ కో ఆపరేటివ్ సొసైటీ, ట్రాన్స్ ఈక్వాలిటీ సొసైటీ అండ్ మౌంట్ ఫోర్డ్ సోషల్ ఇన్‌స్టిట్యూట్‌ల సహకారంతో కూకట్‌పల్లిలోని దుర్గాబాయి శిశు వికాస కేంద్రంలో 21-55 ఏండ్ల వయసు ట్రాన్స్‌జెండర్స్‌కు జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ ఇప్పించింది. డిజైన్ కటింగ్, స్టిచింగ్.. ఇలా అన్ని విధాలుగా తర్ఫీదునిచ్చింది.

**దేశంలోనే మొదటి యూనిట్..**

ఉపాధి శిక్షణతో సరిపెట్టకుండా ట్రాన్స్‌జెండర్లు స్వశక్తితో ఎదిగేందుకు కావలసిన అన్ని చర్యలనూ తీసుకున్నది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా దివ్యాంగుల, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.54,79,226 వ్యయంతో సూరారంలో జూట్‌బ్యాగుల తయారీ కేంద్రాన్ని నెలకొల్పింది. ఈ సంస్థ ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఆర్డర్లను తీసుకుంటున్నది. ట్రాన్స్‌జెండర్ల ద్వారా ల్యాప్‌టాప్, షాపింగ్ జూట్ బ్యాగులను ఉత్పత్తి చేయిస్తూ.. మార్కెటింగ్ బాధ్యతలనూ తలకెత్తుకున్నది.

ఇక్కడ శిక్షణ పొందిన ట్రాన్స్‌జెండర్లకు ఏడాది పాటు ఉపాధి కల్పిస్తున్నది. ఇప్పటికే కొందరు సొంతంగా యూనిట్లు పెట్టుకున్నారు. మరి కొందరు విద్యా సంస్థలలో క్రాఫ్ట్ టీచర్లుగా స్థిరపడుతున్నారు. నెలనెలా జీతాలు అందు కుంటున్నారు. దీంతో శిక్షణ కోసం ముందుకు వస్తున్నవారి సంఖ్య మరింత పెరుగుతున్నది. ట్రాన్స్‌జెండర్ల కమ్యూనిటీలో ఇదో సరికొత్త పరిణామం.

**వసతి.. ఉపకార వేతనాలు.. రుణాలు**

తొలుత 45 రోజుల పాటు జరిగే జూట్‌బ్యాగుల శిక్షణ శిబిరంలో రోజుకు రూ.200 చొప్పున ఉపకారవేతనం ఇస్తారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారు. శిక్షణ అనంతరం ఏడాదిపాటు ఉపాధి కల్పిస్తూ.. ఆ సమయంలో నెలకు రూ.15,600 వేతనం చెల్లిస్తారు. ఇది కాకుండా.. రవాణా, భోజన వసతి అదనం. ఉబెర్, ఓలా తదితర రవాణా యాప్స్ ద్వారా అనేక ఉపాధి అవకాశాలు పుట్టు కొస్తున్నాయి. వ్యాపార నిర్వహణలో ఓ వాహనం తప్పనిసరి కూడా. దీంతో టూవీలర్, త్రీవీలర్ రైడింగ్‌లో శిక్షణ అందిస్తున్నారు. ఇందుకోసం దుర్గాబాయి శిశు వికాసకేంద్రంలో ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశారు. శిక్షణ పూర్తయినవారు యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలను మంజూరు చేస్తున్నారు. బ్యాంకు లింకేజీ లేకుండా రూ.50 వేలు నేరుగా అందిస్తుండగా, 80 శాతం సబ్సిడీపై లక్ష, 70 శాతం సబ్సిడీపై 2 లక్షలు, 60 శాతం సబ్సిడీపై 2 లక్షల నుంచి 10 లక్షల వరకు రుణాలను మంజూరు చేస్తున్నారు. 'సమాజంలో అత్యంత వివక్షకు గురవుతున్న లింగమార్పిడి మహిళలకు అండగా నిలుస్తూ కేసీఆర్ సర్కారు అనేక చర్యలు చేపట్టింది. జూట్‌బ్యాగుల తయారీ అనేకాదు.. ఇతర రంగాల్లోనూ శిక్షణ ఇచ్చేందుకు, రుణాలు మంజూరు చేసేందుకు కృషిచేస్తున్నాం' అంటారు లింగ మార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ ప్రతినిధి శైలజ.

**విజయ స్వరాలు**

నిన్న మొన్నటి వరకూ ఆ గొంతుకలలో ఆత్మన్యూనత తొంగి చూసేది. ఇప్పుడు అవే స్వరాలు ఖంగుమంటున్నాయి. పడాల నందిని జీవితమే తీసుకోండి. 'అంతకుముందు భిక్షాటన చేస్తూ అందరిలానే జీవించాను. అంతా చీదరించుకునేవారే. కానీ జూట్‌బ్యాగుల తయారీలో శిక్షణ తీసుకున్న తరువాత నా జీవితం మారిపోయింది. అక్కడే ఏడాది పాటు పనిచేశాను. ఇప్పుడు సొంతంగా బ్యాగుల తయారీ చేపట్టాను. మరోవైపు ఒక ఎన్జీవోలో బ్యాగుల తయారీ శిక్షకురాలిగా నెలకు రూ.20వేల వేతనంతో పనిచేస్తున్నా' అంటూ తన కథ వినిపించింది నందిని. ఒకటా, రెండా.. ఇలాంటి గొంతుకలు అనేకం.

## ఎడిటోరియల్

# ప్రభుత్వంతో గిచ్చి కయ్యాలు!

ఇటీవల స్మిత సబర్వాల్ తరచూ వివాదాల్లోకి దిగుతున్నారు. ఆమె ప్రభుత్వంతో గిచ్చి కయ్యం పెట్టుకోవాలని చూస్తున్నట్టుగా కనిపిస్తున్నది. మామూలుగానే సివిల్ సర్వీసులలో అధికారుల భావప్రకటన స్వేచ్ఛకు కొన్ని పరిమితులు ఉంటాయి. 1923 అధికార రహస్యాల చట్టం (అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్) ప్రకారం ఐఎఎస్ అధికారులు ప్రభుత్వ ప్రయోజనాలకు హాని కలిగించే అవకాశం ఉన్న ప్రకటనలు చేయడం నిషిద్ధం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసినట్లయితే సర్వీస్ కండక్ట్ రూల్స్‌ను ఉల్లంఘించినట్టుగా పరిగణిస్తారు. అటువం టి సందర్భాలలో అలాంటి ఉల్లంఘనలకు పాల్పడిన అధికారులపై క్రమశిక్షణ చర్యలే కాకుండా వాళ్ళ ర్యాంకును తగ్గించడం లేదా సర్వీసులోంచి తొలగించడానికి కూడా అవకాశం ఉంటుంది. ఇందులో కూడా మినహాయింపులు ఉండొచ్చు. ఒక అధికారి ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని, తప్పుడు పనులను వెలికితీసినట్టయితే విజిల్ బ్లోయర్ చట్టాలకింద అటువంటి అధికారులకు రక్షణ లభించే అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రిని అసభ్య పదజాలంతో దూషిస్తూ, 'ఆయనను హత్య చేసి ఉండేవాడిని' అన్న వ్యక్తి ఇంటర్వ్యూ ప్రసారం చేసి, అందుకు సంబంధించిన కేసులో అరెస్టయి, బెయిల్ మీద బయటకు వచ్చిన ఒక మహిళ చేసిన ట్వీట్‌ను స్మిత సబర్వాల్ రిపీట్ చేశారు. ఆ మహిళ తన పోస్టులో 'ఫ్రీ స్పీచ్.. తెలంగాణ మోడల్' అనే శీర్షిక తో ప్రభుత్వాన్ని కించపరిచే విధంగా ట్వీట్ చేస్తే, దాన్నే స్మిత రీపోస్ట్ చేశారు. అఖిల భారత సర్వీసుల కాంట్రాక్ట్ రూల్స్ -1968 ప్రకారమైనా, 1923- అధికార రహస్యాల చట్టం కిందనైనా స్మిత సబర్వాల్ ఈ ట్వీట్‌ను రీపోస్ట్ చేసి ఉండకూడదు. స్మిత సబర్వాల్ తాజాగా మరో ట్వీట్ చేసారు. గచ్చిబౌలి పోలీ సులకు సహకరించాననీ, చట్టాన్ని గౌరవించే పౌరురా లిగా కర్తవ్యాన్ని నెరవేర్చానని చెపుతూనే తనను ఏ పోస్ట్ విషయంలో అయితే నోటీసు ఇచ్చి పిలిపించారో అదే పోస్ట్ మరో రెండు వేలమంది షేర్ చేశారనీ, వాళ్ళందరి మీద కూడా ఇదే చర్యలు తీసుకుంటున్నారా? అని అడిగానని పేర్కొన్నారు. 'అలా చెయ్యక పోతే కొద్దిమందిని ఎంచుకుని టార్గెట్ చేస్తున్నారనే అభిప్రాయం కలుగుతుంది, చట్టం ముందు అందరూ సమానులే. అందరికీ సమన్యాయం జరగాలన్న సూత్రానికి భంగం వాటిల్లుతుంది' అని కూడా స్మిత పేర్కొన్నారు. ఆ రెండు వేల మందీ స్మిత సబర్వాల్ లాగా సివిల్ సర్వీస్ అధికారులు కారు కదా. స్మిత సబర్వాల్ రాజకీయాల్లో చేరతారేమో.. అందు కోసమే ఇలా ప్రభుత్వంపట్ల కవ్వింపు చర్యలకు దిగు తున్నారేమో అనే చర్చ కూడా ఉన్నది. అందులో తప్పేం లేదు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి వెళ్లే అవకాశం ఉన్నది. గతంలో రాజ కీయాల్లో చేరిన ఐఎఎస్ లు, ఐపిఎస్‌లు చాలా మంది ఉన్నారు. సొంతంగా పార్టీలు పెట్టిన వాళ్ళు కూడా ఉన్నారు. ఐఎఎస్ ఎవిఎస్ రెడ్డి మొదలుకొని ఐపిఎస్ ప్రవీణ్ కుమార్ వరకూ పలువురు సివిల్ సర్వీస్ అధి కారులు రాజకీయాలలో తమ భవిష్యత్తును తేల్చుకు నేందుకు అర్ధంతరంగా రాజీనామా చేసి వెళ్లినవాళ్లే. అటువంటి ఆలోచన ఏదైనా స్మిత సబర్వాల్‌కు ఉంటే ఎవరికీ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదు. కంచ గచ్చిబౌలిలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ అధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునేందుకు రాష్ట్రప్రభుత్వం చేసిన ప్రయత్నం వివాదాస్పదమై సుప్రీం కోర్టు దాకా వెళ్ళిన విషయం మనందరికీ తెలిసిందే. దాదాపు రెండు వేల ఎకరాల భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందినదా, రాష్ట్ర ప్రభుత్వం సొంతమా అనే విషయం సుప్రీం కోర్టులో తేలాల్సి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు కూడా విన్న తర్వాత దేశంలోని అత్యున్నత న్యాయస్థానం ఏం తీర్పిస్తుందో చూద్దాం. బంతి సుప్రీం కోర్టులో ఉన్నది కాబట్టి ఇప్పుడు దానిగురించి ఎవరూ బయట మాట్లాడటం సమంజసం కాదు. ఈలోగా కంచ గచ్చిబౌలి భూముల వివాదంలో మళ్లీ ఒకసారి మనం సామాజిక మాధ్యమాలుగా చెప్పుకుంటున్న సోకాల్డ్ సోషల్ మీడియా వేదికల గురించి మాట్లాడుకోవాల్సి వస్తున్నది. ఎక్స్ (ట్విట్టర్), ఫేస్ బుక్, వాట్సాప్, టెలిగ్రామ్ వగైరా వగైరా సామాజిక వేదికల వల్ల ఎంత ఉపయోగం ఉంటుందో సమాజానికి అంతే నష్టం జరగడంకూడా మనం చూస్తున్నాం. ఇటీవల కొంతకాలంగా దీనిమీద చర్చ కూడా జరుగుతున్నది. దీనిని మీడియా అనడానికి వీలు లేదనే చర్చ బలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. భావప్రకటన స్వేచ్ఛపేరిట ఎవరికి తోచినట్టువారు, ఎలాపడితే అలాంటి భాషవాడుతూ వ్యక్తులు, వ్యవస్థల ప్రతిష్ఠకు భంగం కలిగే విధంగా మాట్లాడుతున్నారనే విమర్శ ఉంది. మామూలుగా ప్రధాన స్రవంతి మీడియాకు ఉన్న స్వీయ నియంత్రణలు గానీ, ఇతర చట్టాలు గానీ ఈ సామాజిక వేదికలకు లేవు. ఇక అసలు విషయానికి వస్తే, సామాన్యులకు ఈ విషయంలో పెద్ద అవగాహన లేకపోవచ్చు. కానీ సివిల్ సర్వీసులలో దేశంలోనే నాలుగవ ర్యాంకు తెచ్చుకొని, ప్రతిభావంతురాలైన అధికారిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న ఒక ఐఎఎస్ అధికారి ఈ సామాజిక వేదికలమీద స్పందిస్తున్న తీరు వివాదాస్పదంగా మారింది. ఇక్కడ రెండు రకాలవాళ్లు ఉంటారు. సామాజిక వేదికలమీద స్పృహ తెలియకుండా ఇష్టమైన రీతిలో ఎవరి గురించయినా వ్యాఖ్యానాలు చేసేవాళ్లు, ఇతరులు చేసిన వ్యాఖ్యానాల మీద తమ 'గోడల'పై ప్రచారం చేసేవాళ్లు మొదటి కోవకు చెందినవాళ్లు. రెండో రకానికి చెందినవాళ్లు.. బాధ్యత గల అధికారులు. వీళ్లకు కొన్ని కట్టుబాట్లు ఉంటాయి. ఏదిపడితే అది మాట్లాడకూడదు.

# ఆదాయం గోరంత.. వ్యయం కొండంత



%నిత్యావసరాల ధరలు నింగిని తాకుతుండడంతో సామాన్య ప్రజల జీవన పరిస్థితులు తారుమారవుతున్నాయి. మోడీ ప్రభుత్వ పాలనలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, ఇతర నిత్యావసరాలు ధరలు ఒకదానితో ఒకటి పోటీపడుతున్నాయి. దీంతో సామాన్యుల జేబులకు చిల్లులుపడుతున్నాయి. దేశంలో వేతనాల అంతరం పెరుగుతోంది. అధికార రంగాలు జీతాల పెంపుదలతో రాణిస్తుండగా, సామాన్య కార్మికుడి జీతాలుమాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నచందంగా ఉంటోంది. గత దశాబ్దకాలంలో సాధారణ జీతాలు పొందే కార్మికులు కానీ, స్వయం ఉపాధి పొందే వ్యక్తులు కానీ సగటు వాస్తవ ఆదాయాలు స్తబ్దుగా లేదా తగ్గుదలలో ఉండడం గమనార్హం. తక్కువ ఆదాయంతో జీవనం సాగిస్తున్న సాధారణ కార్మికులు తమ ఆదాయంలో కంటితుడుపు పెరుగుదలను మాత్రమే చూశారు. ఇది పాలకులకు, పాలింపబడేవారికి మధ్య పెరుగుతున్న అగాధాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోంది. ఇది నాణ్యమైన ఉపాధి కోసం ఆరాటం, పోరాటం సాగించే పరిస్థితికి ఆందోళనకరమైన సంకేతం. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ సభ్యుల జీతాలు, భత్యాలు ఇప్పుడు 2018 ఏప్రిల్ తరువాత మొదటిసారిగా సవరణకు నోచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఎంపిలకు ఇదివరకు రూ. 1 లక్ష ఇస్తుండగా, ఇప్పుడు నెలకు రూ. 1.24 లక్షలు ఇస్తారు. అలాగే వారి రోజువారీ భత్యం రూ. 2000 నుండి రూ. 2500కు పెరిగింది. మాజీ ఎంపిలకు పెన్షన్ రూ.25,000 నుంచి రూ.31,000 కు పెరిగింది. ఐదేళ్లు దాటి సేవ చేసినందుకు సంవత్సరానికి అదనంగా రూ. 2500 లభిస్తాయి. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ఈ పెంపు జరిగినట్టు పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వివరించింది. ఇక రెగ్యులర్ జీత కార్మికుల పరిస్థితిని పరిశీలిస్తే సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు ఏటా 1.2 శాతం వంతున తగ్గాయని ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024 వెల్లడించింది. 2012లో రూ. 12,100 వరకు ఉండగా, 2019 నాటికి రూ. 11,155 వరకు తగ్గింది. అలాగే 2022 నాటికి 0.7 శాతం వరకు తగ్గి, రూ. 10,925కు చేరుకుంది. ఇక స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల సగటు వాస్తవ ఆదాయాలు ఏటా 0.8 శాతం తగ్గాయి. 2019లో రూ. 7017 వరకు ఉండగా, 2022 లో రూ.6843 వరకు తగ్గడం గమనార్హం. క్యాజువల్ కార్మికుల సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు పరిశీలించగా, వార్షికంగా 2.4 శాతం పెరిగింది. 2012లో రూ. 3701 నుండి 2019లో రూ. 4364కి పెరిగింది. మళ్లీ వార్షికంగా 2.6 శాతం పెరిగి, 2022లో రూ. 4712కు చేరింది. కార్మికుల వాస్తవ ఆదాయాలు లేదా వేతనాల్లో నిరంతరం పెరుగుదల ఉంటే ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతంగా, మెరుగైన నాణ్యతగల ఉపాధి సృష్టికి సూచికగా పేర్కొనవచ్చు. కానీ దేశంలో సాధారణ కార్మికులకు వాస్తవ వేతనాల్లో స్వల్పపెరుగుదల మాత్రమే ఉంటోంది. సాధారణ జీతం పొందే కార్మికులు, స్వయం ఉపాధి పొందే వారి వాస్తవ ఆదాయాలు పెరగకపోగా, తగ్గుతున్నాయని నివేదిక వెల్లడించింది. 2000 2022 మధ్య ఉపాధి కల్పన నాణ్యత పేలవంగా ఉందని సూచిస్తున్నట్టు నివేదిక పేర్కొంది. రూ. 5000 వరకు నెలవారీ వేతనాలు కలిగిన రెగ్యులర్ కార్మికుల నిష్పత్తి పదేళ్ల కాలంలో 7.7% పాయింట్లు తగ్గిందని 2012 లో 34.6 శాతం ఉండగా, 2022 లో 26.9 శాతానికి తగ్గిందని నివేదిక వివరించింది. దేశాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఆర్థిక అసమానత. జనాభాలోని ఒక్క శాతం మంది వద్ద ఐదింట ఒకవంతు జాతి ఆదాయం పోగుపడి ఉంటోందని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభాలో సగం మంది దేశ ఆదాయంలో 13 శాతాన్ని మాత్రమే పొందుతున్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో దీనిని నిర్మూలించడానికి ప్రగల్భాలు తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశ ఆర్థిక పరిస్థితి భేషుగా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పైన పటారం లోన లొటారం. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువగా సామాన్య ప్రజలు సతమతమవుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. కానీ ఆదాయమే అనుకున్నంత స్థాయిలో ఉండడం లేదు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఇంకా అధ్వాన్నం. పట్టణ ప్రజలు తమ ఆదాయాలు స్తబ్దుగా ఉన్నాయని, ఖర్చులు మాత్రం పెరిగిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది మార్చి నెలలో 19 ప్రధాన నగరాల్లో నిర్వహించిన సర్వేలో కొన్ని వాస్తవాలు బయటపడ్డాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది మార్చి నాటికి సరకుల ధరలు బాగా పెరిగాయని పట్టణ వాసుల్లో 90 శాతం మంది చెప్పారు. దీనివల్ల కుటుంబ ఖర్చులు భరించలేని విధంగా పెరిగాయని వెల్లడించారు. ఉద్యోగాల సంగతి ఎలా ఉన్నా అవసరాలు తీర్చుకోడానికి అనేక ఇబ్బందులు పడవలసివస్తోందని తమ పరిస్థితిని వివరించారు. దేశ ప్రజల్లో 20 కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువన కునారిల్లుతున్నారు. 23 కోట్ల మంది రోజుకి రూ. 375 కంటే తక్కువ ఆదాయంతో జీవితాలు భారంగా గడుపుతున్నారు. మరోవైపు కుబేరులు మరీ కుబేరులవుతున్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ మరోసారి సంపన్నుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. ఫోర్బ్ సంస్థ విడుదలచేసిన సంపన్నుల జాబితా 2025లో ముందు వరుసలో ఉన్నారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన అగ్రస్థానం దక్కించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ కుబేరుడు మస్క్‌కు టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఉన్నాయి. ప్రస్తుతం యుఎస్ 902 మంది సంపన్నులతో బిలియనీర్ హబ్‌గా కొనసాగుతోంది. చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా, భారత్‌లో 205 మంది ఉన్నారు. ప్రముఖ భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. ఆసియాలో అత్యంత సంపన్న భారతీయుడిగా కొనసాగుతున్నారు. మరో భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత ధనవంతుడైన నాలుగో వ్యక్తి, దేశంలో అత్యంత ధనవంతుడైన రెండో వ్యక్తిగా నిలిచారు. చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ 65.5 బిలియన్ డాలర్లతో ఈ జాబితాలోని బిలియనీర్లలో 23వ స్థానం దక్కించుకోగా, అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ 57.7 బిలియన్ డాలర్లతో 26 వ స్థానంలో ఉన్నారు. ఫోర్బ్ బిలియనీర్ల జాబితా ప్రకారం ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఇందులో చేరారు.

# నిస్సహాయతలో 'డబ్ల్యుహెచ్ఒ'

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఒ)కు అమెరికా అకస్మాత్తుగా నిధులు ఆపేసింది. దీంతో ప్రపంచ దేశాలకు వైద్య సహాయం తీరని ప్రతిబంధకంగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థలో సంస్కరణలు తీసుకొస్తే సమర్ధత పెరుగుతుంది తప్ప ఈ విధంగా నిధుల కోత వల్ల అమెరికాకు కానీ, ప్రపంచ దేశాలకు కానీ ఎలాంటి ప్రయోజనాలు సిద్ధించవన్న అభిప్రాయాలు వైద్య నిపుణులనుంచి వస్తున్నాయి. దీని వల్ల ఔషధాలు, వ్యాక్సిన్ల తయారీ, సరఫరా, వ్యాధి గుర్తింపు సేవలు, ఆరోగ్యవ్యవస్థ నిర్వహణ, సాంకేతిక సహకారం ఇవన్నీ మూతపడతాయని, అనేక జీవితాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందని బ్రౌన్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్, వ్యాక్సిన్ అలియన్స్ గవి మాజీ సిఇఒ డాక్టర్ సేథ్ బెర్క్లీ తన ఆందోళన వెలిబుచ్చారు. గవి, వ్యాక్సిన్ అలయన్స్ అనేది ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్య కూటమి. ప్రపంచం లోని సగం మంది పిల్లలకు అత్యంత ప్రాణాంతక వ్యాధులనుండి టీకాలు వేయడంలో సహాయపడడం ఈ కూటమి ప్రధాన లక్ష్యం. 2000లో ఇది ప్రారంభమైనప్పటి నుండి ఒక తరానికి 822 మిలియన్లకు పైగా పిల్లలకు రోగ నిరోధక శక్తిని అందించడంలో, 14 మిలియన్లకు పైగా మరణాలను నివారించడంలో గవి సహాయపడింది. అలాగే 73 అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పిల్లల మరణాలను తగ్గించడంలో సహాయపడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నేతృత్వంలోని ప్రాజెక్టు వ్యాక్సిన్ సేఫ్టీ నెట్ (విఎస్ఎన్)లో గవి వెబ్‌సైట్ సభ్యత్వం కలిగి ఉంది. ఈ వెబ్‌సైట్ సెక్రటేరియట్ కార్యాచరణ బడ్జెట్ ద్వారా నిధులు సమకూరుస్తుంది. అమెరికా ప్రభుత్వం ఇంతవరకు ఈ గవీ కూటమి సంస్థకు 13 శాతం వరకు నిధులు సమకూరుస్తుంది. ఇప్పుడు ట్రంప్ నిధులు నిలిపివేతకు నిర్ణయం తీసుకోవడం ఇలాంటి వ్యాక్సిన్ సహాయ సంస్థలపై తీవ్ర ప్రభావం పడుతుందని డాక్టర్ బెర్క్లీ చెబుతున్నారు. ప్రపంచ దేశాల్లో మొత్తం 75 మిలియన్ పిల్లలకు వ్యాక్సిన్లు అందకుండాపోతుందని ఆయన అంచనాగా చెప్పారు. మలేరియా, మెనింజిటిస్ వ్యాధుల చికిత్సకు ఇప్పుడు కొత్త రకమైన వ్యాక్సిన్లు తయారయ్యాయి. మెనింజిటిస్ అనేది మెదడును, వెన్నుపామును కప్పిఉంచిన కణజాల పొరలు. ఈ కణజాల పొరలు మెదడును, వెన్నుపామును రక్షిస్తుంటాయి. ఈ పొరలచుట్టూ ద్రవం సంక్రమణ పుర్రెలో మంట, వాపునకు కారణమవుతుంది. సకాలంలో దీనికి చికిత్స చేయకుంటే ప్రాణాంతకమవుతుంది. ఇప్పుడు దీనికి వ్యాక్సిన్ కనుగొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిధులు ఆపేస్తే ఈ వ్యాక్సిన్లను సరఫరా చేయడం కుదరదు. ఆఫ్రికాలో




మెనింజెటిస్ ఎక్కువగా వ్యాపిస్తోంది. అలాగే మలేరియా కూడా ఆఫ్రికాలో చిన్నపిల్లల ప్రాణాంతక వ్యాధిగా ప్రబలుతోంది. ఇప్పటివరకు ఆఫ్రికాలో మలేరియా మరణాలు 94% సంభవించాయి. ఈ విపత్తు సమయంలో మలేరియా, మెనింజెటిస్ వ్యాక్సిన్లను అందించగలిగితే కొన్ని లక్షల పిల్లల మరణాలను నివారించడానికి వీలవుతుంది. సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా మలేరియా వ్యాక్సిన్‌ను తయారు చేసింది. ఇతర దేశాల మలేరియా వ్యాక్సిన్ కన్నా సీరం వ్యాక్సిన్ 60% చవక. అంతేకాదు భారీ మొత్తంలో ఈ వ్యాక్సిన్‌ను తయారు చేయవచ్చు. ఇది గేమ్‌ఛేంజర్ కావడానికి వీలుంది. అయితే దీన్ని అందుబాటులోకి తీసుకు రావాలంటే తగిన ఆర్థిక సాయం అవసరం. కానీ ఈ ఆర్థిక సాయమే అమెరికా బెదిరింపులోపడింది. భారత దేశంలో ట్రాన్స్‌జెండర్లలో హెచ్ఐవి ప్రాబల్యం విపరీతంగా పెరుగుతోంది. జాతీయ సగటు 3.13 శాతంతో పోలిస్తే హైదరాబాద్‌లో హెచ్ఐవి ప్రాబల్యం 6.17 శాతం వరకు ఉంది. అందుకని దేశం మొత్తం మీద హైదరాబాద్‌లోనే ట్రాన్స్‌జెండర్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు అయింది. అమెరికా ప్రభుత్వం 'ప్రెసిడెంట్స్ ఎమర్జెన్సీ ప్లాన్ ఫర్ ఎయిడ్స్' పథకంకింద యుఎస్ ఎయిడ్ యాక్సిలరేట్ ప్రాజెక్టు ఆర్థికంగా, సాంకేతికంగా సహకరిస్తోంది. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (ఎన్ఎసిఒ) భాగస్వామ్యంతో 2030 నాటికి ఎయిడ్స్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యం పెట్టుకున్నారు. కానీ అమెరికా నిధులు ఆపివేయడంతో ఈ లక్ష్యం ప్రశ్నార్థకమవుతుంది. ఇప్పటికిప్పుడు నిధులు సేకరణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం చాలా కష్టమని వైద్యనిపుణులు చెబుతున్నారు. దీనివల్ల హెచ్ఐవి చికిత్స ఆగిపోతుందని అంటున్నారు. ఈ చికిత్స సుదీర్ఘకాలం ఆపేస్తే మందులకు లొంగని వైరస్ శక్తి పెరుగుతుందని, అలాగే వ్యాధి నిరోధకశక్తి తగ్గిపోతుందని, వైరల్ ప్రాబల్యం పెరిగిపోతుందని ఆందోళనచెందు తున్నారు. వాతావరణ మార్పులు అంటువ్యాధులపై తీవ్రప్రభావం చూపిస్తుంటాయి. అడవులను మనుషులు తమ స్వప్రయోజనాల కోసం ఆక్రమించడంతో వన్యమృగాలకు, కీటకాలకు నెలవు కరువై జనావాసాలకు చేరుకుంటున్నాయి. ఇప్పుడు జంతువులనుంచి కొత్త వైరస్ వ్యాధులు ఎక్కువగా సంక్రమించడం కొనసాగుతోంది. ఈ విధంగా కొత్త వ్యాధికారక బ్యాక్టీరియాలు 70% జంతువులనుంచే వ్యాపిస్తున్నాయి. ఈ వైరల్ వ్యాధులు చెలరేగిన సమయంలో ఎలాంటి వైద్యపరీక్షలు చేయకుండా యాంటీబయోటిక్స్‌ను విచ్చలవిడిగా వినియోగించడంతో యాంటీ మైక్రోబియల్ రిస్కమరింత పెరుగుతుంది. అంటే బ్యాక్టీరియాకు లొంగని దారుణ పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల మరిన్ని వైరస్ వ్యాధులు వ్యాప్తి కావడానికి దారితీస్తుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ కొత్తరకం వైరస్‌ల గుర్తింపునకు, వాటి నివారణకు కొత్త వ్యాక్సిన్ల తయారీకి ప్రపంచ దేశాలు ఎక్కువగా వెచ్చించవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే వైద్యసహాయ కార్యక్రమాలు అన్ని దేశాలకు అందుతాయి. ఈ దూరదృష్టి లేకుండా అమెరికా ఏకపక్షంగా ప్రపంచ ఆరోగ్య సంస్థకు నిధులను ఆపేయడం వైద్యసంక్షోభానికి దారితీస్తుంది.

# బెంగళూరు బద్లా.. బ్యాటింగ్ వైఫల్యంతో కింగ్స్ ఓటమి











ముల్లాన్‌పూర్: సొంత వేదిక (చిన్నస్వామి)లో తడబడుతూ హ్యాట్రిక్ ఓటములు ఎదుర్కొన్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ప్రత్యర్థుల గడ్డ మీద మాత్రం దుమ్మురేపుతున్నది. మూడు రోజుల క్రితమే బెంగళూరులో పంజాబ్ కింగ్స్ చేతిలో ఎదురైన పరాభవానికి దీటుగా బదులు తీర్చుకుంటూ.. ముల్లాన్‌పూర్‌లో శ్రేయస్ సేనపై 7 వికెట్ల తేడాతో సునాయస విజయం సాధించింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కింగ్స్.. తడబాటుకు గురై నిర్ణీత ఓవర్లలో 157/6 పరుగులే చేయగలిగింది. ప్రభ్‌సిమ్రన్ (17 బంతుల్లో 33, 5 ఫోర్లు, 1 సిక్స్) టాప్‌స్కోరర్ కాగా శశాంక్ (31 నాటౌట్) ఫర్వాలేదనిపించాడు. ఆర్‌సీబీ బౌలర్లలో కృనాల్ (2/25), సుయాశ్ (2/26) ప్రత్యర్థిని కట్టడిచేశారు. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లీ (54 బంతుల్లో 73 నాటౌట్, 7 ఫోర్లు, 1 సిక్స్), దేవ్‌దత్ పడిక్కల్ (35 బంతుల్లో 61, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) అర్ధ శతకాలతో మెరవడంతో లక్ష్యాన్ని బెంగళూరు 18.5 ఓవర్లలో పూర్తిచేసింది.

ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ (22) మెరుపులతో పంజాబ్ ఇన్నింగ్స్ దూకుడుగానే మొదలైంది. దయాల్ రెండో ఓవర్లో బౌండరీతో ప్రభ్‌సిమ్రన్ బాదుడుకు శ్రీకారం చుడితే అదే ఓవర్లో ప్రియాన్ష్ 6, 4 బాదాడు. భువీ మూడో ఓవర్లో ప్రభ్‌సిమ్రన్.. మూడు బౌండరీలు సాధించాడు. ప్రియాన్ష్ వికెట్ కోల్పోయినా పవర్ ప్లేలో ఆ జట్టు 6 ఓవర్లకు 62/1తో పటిష్టంగానే ఉంది. కానీ స్పిన్నర్ల రాకతో పంజాబ్ కష్టాలు మొదలయ్యాయి. కృనాల్.. కింగ్స్‌కు వరుస షాకులిచ్చాడు. తొలుత ప్రభ్‌సిమ్రన్‌ను బోల్తా కొట్టించిన అతడు.. షెఫర్డ్ వేసిన 8 ఓవర్లో శ్రేయస్ అయ్యర్ (6) ఇచ్చిన క్యాచ్‌ను లాంగాన్ వద్ద అందుకున్నాడు. సుయాశ్.. 14వ ఓవర్లో ఆతిథ్య జట్టుకు డబుల్ షాకులిచ్చాడు. ఇంగ్లిస్(29)తో పాటు స్టొయినిస్ (1)నూ క్లీన్‌బౌల్డ్ చేసి పంజాబ్‌ను కోలుకోనీయకుండా చేశాడు.

అర్ష్‌దీప్ తొలి ఓవర్లోనే సాల్ట్ (1) వికెట్ కోల్పోయినప్పటికీ కోహ్లీ, పడిక్కల్ పంజాబ్‌కు ఎలాంటి అవకాశమూ ఇవ్వకుండా పనిపూర్తిచేశారు. బార్ట్‌లెట్ బౌ లింగ్‌లో 6,4 బాదిన పడిక్కల్ 30 బంతుల్లోనే అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. ఫిఫ్టీ తర్వాత అతడు.. స్టొయినిస్ బౌలింగ్‌లో మరో సిక్స్, ఫోర్ కొట్టడంతో ఆర్‌సీబీ స్కోరు 100 పరుగుల మార్కు ను దాటింది. దూకుడుగా ఆడే క్రమం లో అతడు నిష్క్రమించినా అప్పటికే క్రీజులో కుదురుకున్న కోహ్లీ.. గెలుపు బాధ్యతలను భుజానికేసుకున్నాడు. యాన్సన్ 15వ ఓవర్లో సింగిల్‌తో కోహ్లీ ఈ సీజన్‌లో నాలుగో అర్ధశతకాన్ని నమోదుచేశాడు. చాహల్ ఓవర్లో కోహ్లీ 6, 4 బాదగా 19వ ఓవర్లో జితేశ్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు.

ఐపీఎల్‌లో కోహ్లీ మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. పంజాబ్ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ కోహ్లీకి ఈ ఫిఫ్టీ 67వది. దీంతో అతడు.. ఈ లీగ్‌లో అత్యధిక అర్ధ శతకాలు సాధించిన డేవిడ్ వార్నర్ (66) రికార్డును అధిగమించాడు.

సంక్షిప్త స్కోర్లు:

పంజాబ్: 20 ఓవర్లలో 157/6 (ప్రభ్‌సిమ్రన్ 33, శశాంక్ 31ని, కృనాల్ 2/25, సుయాశ్ 2/26)బీ

బెంగళూరు: 18.5 ఓవర్లలో 159/3 (కోహ్లీ 73ని, పడిక్కల్ 61, అర్ష్‌దీప్ 1/26, బ్రర్ 1/27)

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| గుజరాత్ | 7 | 5 | 2 | 10 | 0.98 |
| ఢిల్లీ | 7 | 5 | 2 | 10 | 0.58 |
| బెంగళూరు | 8 | 5 | 3 | 10 | 0.47 |
| పంజాబ్ | 8 | 5 | 3 | 10 | 0.17 |
| లక్నో | 8 | 5 | 3 | 10 | 0.08 |
| ముంబై | 8 | 4 | 4 | 8 | 0.48 |
| కోల్‌కతా | 7 | 3 | 4 | 6 | 0.54 |
| రాజస్థాన్ | 8 | 2 | 6 | 4 | -0.63 |
| హైదరాబాద్ | 7 | 2 | 5 | 4 | -1.21 |
| చెన్నై | 8 | 2 | 6 | 4 | -1.39 |

నోట్: జ-జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్





# ఆంజనేయుడి ఈ ఆలయాలను సందర్శిస్తే అన్ని దుఃఖాలు దూరం.. లిస్టులో తెలంగాణలోని దేవాలయం కూడా..





శ్రీరామబంటు అయిన అంజనేయుడు అభయాంజనేయుడిగా కూడా ప్రసిద్ధి. ఎందుకంటే భూతప్రేతాల నుంచి, కష్టాల చుట్టుముట్టినప్పుడు మనల్ని రక్షించగలడని పెద్దలు చెబుతుంటారు. ఇక దేశవ్యాప్తంగా ఉన్న హనుమంతుడి ప్రసిద్ధ దేవాలయాల్లో కొన్నింటికి ఓ ప్రత్యేకత ఉంది. ఆయా ఆలయాలను సందర్శిస్తే మన కష్టాలు, అన్ని రకాల దుఃఖాలు దూరమవుతాయని పెద్దల నమ్మకం. మరి ఆ దేవాలయాలేమిటో ఇప్పుడు చూద్దాం..

జఖు దేవాలయం, సిమ్లా: ప్రకృతి అందాల మధ్య ఉన్న ఈ హనుమాన్ దేవాలయానికి భారతదేశం నుంచే కాక విదేశీ భక్తులకు కూడా పెద్ద సంఖ్యలో వస్తుంటారు. జఖు పర్వతం పైన ఉన్న కారణంగా దీన్ని జఖు దేవాలయం అంటారు. లక్ష్మణుని కోసం సంజీవనిని తీసుకురావడానికి వెళుతున్నప్పుడు, యక్ష ఋషి తపస్సు చేస్తున్న ఈ ప్రదేశంలో హనుమంతుడు ఆగాడని చెబుతుంటారు.

జఖు దేవాలయం, సిమ్లా: ప్రకృతి అందాల మధ్య ఉన్న ఈ హనుమాన్ దేవాలయానికి భారతదేశం నుంచే కాక విదేశీ భక్తులకు కూడా పెద్ద సంఖ్యలో వస్తుంటారు. జఖు పర్వతం పైన ఉన్న కారణంగా దీన్ని జఖు దేవాలయం అంటారు. లక్ష్మణుని కోసం సంజీవనిని తీసుకురావడానికి వెళు తున్నప్పుడు, యక్ష ఋషి తపస్సు చేస్తున్న ఈ ప్రదేశంలో హనుమంతుడు ఆగాడని చెబుతుంటారు.

లాసర్ హనుమాన్ దేవాలయం, రాజస్థాన్: అంజనేయుడి ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సలాసర్ బాలాజీ అని కూడా పిలుస్తారు. వాస్తవానికి ఈ ఆలయంలో ఉన్న హనుమంతుడి విగ్రహం గడ్డం, మీసాలతో ఉంటుంది. ఈ కారణంగా కూడా రాజస్థాన్‌లోని ఈ ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. హిందూ శాస్త్రాల ప్రకారం, ఈ బాలాజీ ఆలయానికి నిజమైన విశ్వాసం, స్పష్టమైన మనస్సుతో వచ్చిన భక్తులందరూ విజయాన్ని పొందుతారు.

సలాసర్ హనుమాన్ దేవాలయం, రాజస్థాన్: అంజనేయుడి ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సలాసర్ బాలాజీ అని కూడా పిలుస్తారు. వాస్తవానికి ఈ ఆలయంలో ఉన్న హనుమంతుడి విగ్రహం గడ్డం, మీసాలతో ఉంటుంది. ఈ కారణంగా కూడా రాజస్థాన్‌లోని ఈ ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. హిందూ శాస్త్రాల ప్రకారం, ఈ బాలాజీ ఆలయానికి నిజమైన విశ్వాసం, స్పష్టమైన మనస్సుతో వచ్చిన భక్తులందరూ విజయాన్ని పొందుతారు.

బడే హనుమాన్ జీ, ప్రయాగ్‌రాజ్: 20 అడుగుల హనుమంతుడి విగ్రహం కలిగిన ఈ దేవాలయం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో ఉంది. హనుమంతుడి ఈ విగ్రహ దర్శనం కోసం రోజూ పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

బడే హనుమాన్ జీ, ప్రయాగ్‌రాజ్: 20 అడుగుల హనుమంతుడి విగ్రహం కలిగిన ఈ దేవాలయం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో ఉంది. హనుమంతుడి ఈ విగ్రహ దర్శనం కోసం రోజూ పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

హనుమాన్‌గఢీ, అయోధ్య: రామనగరి అయోధ్యలో ప్రస్తుతం రామ మందిరం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇక్కడే రామభక్త హనుమంతుడి హనుమాన్‌గఢీ అనే ప్రసిద్ధ ఆలయం ఉంది. పౌరాణిక కథనాల ప్రకారం ఈ ఆలయాన్ని శ్రీరాముడు లంకకు తిరిగి వచ్చిన తర్వాత తన అత్యంత ప్రియమైన స్నేహితుడు హనుమాన్ జీకి అంకితమిస్తూ నిర్మించాడు. రావణుడిపై రాముడు గెలిచిన తర్వాత లంక నుంచి తెచ్చిన కొన్ని గుర్తులు ఇప్పటికీ ఈ ఆలయంలో ఉన్నాయి. ఇక ఈ దేవాలయాన్ని సందర్శిస్తే.. రాముడికి తోడు ఉన్నట్లుగానే హనుమంతుడు కూడా మీకు అండగా నిలుచుంటాడని ప్రతీతి.

హనుమాన్‌గఢీ, అయోధ్య: రామనగరి అయోధ్యలో ప్రస్తుతం రామ మందిరం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇక్కడే రామభక్త హనుమంతుడి హనుమాన్‌గఢీ అనే ప్రసిద్ధ ఆలయం ఉంది. పౌరాణిక కథనాల ప్రకారం ఈ ఆలయాన్ని శ్రీరాముడు లంకకు తిరిగి వచ్చిన తర్వాత తన అత్యంత ప్రియమైన స్నేహితుడు హనుమాన్ జీకి అంకితమిస్తూ నిర్మించాడు. రావణుడిపై రాముడు గెలిచిన తర్వాత లంక నుంచి తెచ్చిన కొన్ని గుర్తులు ఇప్పటికీ ఈ ఆలయంలో ఉన్నాయి. ఇక ఈ దేవాలయాన్ని సందర్శిస్తే.. రాముడికి తోడు ఉన్నట్లుగానే హనుమంతుడు కూడా మీకు అండగా నిలుచుంటాడని ప్రతీతి.

ఖమ్మం హనుమాన్ ఆలయం, తెలంగాణ: తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో సతీసమేతంగా ఉన్న హనుమంతుడి ఆలయం ఉంది. దీని ప్రత్యేకత ఏమిటంటే.. హనుమంతుడు తన భార్య సువర్చలతో సహా ఉన్న చాలా కొద్ది ఆలయాల్లో ఇది కూడా ఒకటి. చాలా మంది హనుమంతుడు బ్రహ్మచారి అనుకుంటారు కానీ పురాణాల ప్రకారం సూర్యభగవానుడి కుమార్తె అయిన సువర్చలాదేవిని హనుమంతుడు వివాహమాడాడు.

ఖమ్మం హనుమాన్ ఆలయం, తెలంగాణ: తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో సతీసమేతంగా ఉన్న హనుమంతుడి ఆలయం ఉంది. దీని ప్రత్యేకత ఏమిటంటే.. హనుమంతుడు తన భార్య సువర్చలతో సహా ఉన్న చాలా కొద్ది ఆలయాల్లో ఇది కూడా ఒకటి. చాలా మంది హనుమంతుడు బ్రహ్మచారి అనుకుంటారు కానీ పురాణాల ప్రకారం సూర్యభగవానుడి కుమార్తె అయిన సువర్చలాదేవిని హనుమంతుడు వివాహమాడాడు.

# ఎంతకీ పెళ్లి కావడంలేదా? అక్కడికెళ్తే ఖాయం...



మహావిష్ణువు యొక్క 108 దివ్యదేశాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన నిత్య కళ్యాణ పెరుమాళ్ దేవాలయం తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురం జిల్లాలో తిరువిడంద్లై ప్రాంతంలో ఉంది. ఇందులో మహా విష్ణువు నిత్య కళ్యాణ పెరుమాల్‌గా, లక్ష్మీదేవి కోమలవల్లిగా పూజలందుకుంటున్నారు. ఈ దేవాలయాన్ని ఎక్కువగా పెళ్లి కోసం ఎదురుచూస్తున్న యువతీయువకులు సందర్శిస్తుంటారు. ఈ దేవాలయానికి 1000 ఏళ్ల చరిత్ర ఉంది. ఇక్కడ కళ్యాణ పూజ చేసిన అనతికాలంలోనే తప్పకుండా వివాహం నిశ్చయమవుతుందని ప్రగాఢ విశ్వాసం ఉంది. స్థల పురాణం ప్రకారం.. త్రేతా యుగంలో మేఘనాథుడి కుమారుడు బాలి తన రాజ్యాన్ని న్యాయంగా పాలిస్తూ ఉన్నప్పుడు, మాలి, మాల్యవన్, సుమాలి అనే రాక్షసులు దేవతలపై యుద్ధం చేయడంలో సహాయం కోరి అతని వద్దకు రాగా, సహాయాన్ని నిరాకరిస్తాడు. దీంతో రాక్షసులు ఓడిపోతారు. మళ్లీ యుద్ధం చేయడం కోసం రాక్షసులు బాలిని సహాయం అడగగా ఈసారి సహాయం చేయడానికి ఒప్పుకుని యుద్ధంలో రాక్షసులను గెలిపిస్తాడు, కానీ బ్రహ్మహత్యా దోషాన్ని మూటగట్టుకుంటాడు. ఆ దోష నివారణకై బాలి ఇక్కడికి వచ్చి తపస్సు చేయగా, మహా విష్ణువు మెచ్చి వరాహ రూపంలో దర్శనమిస్తాడు. మహర్షి కుని, తన కుమార్తెతో సహా స్వర్గానికి చేరుకోవాలనే కోరికతో నారాయణుడి కోసం తపస్సు చేస్తాడు. కానీ కునికి మాత్రమే స్వర్గలోక ప్రవేశం లభిస్తుంది, ఆమె కుమార్తె వెళ్లలేకపోతుంది. నారద మహర్షి ఆ యువతి దగ్గరికి వచ్చి నీకు ఇంకా పెళ్లి కానందున ఇలా జరిగిందని చెప్పగా, తనను వివాహమాడమని వేరే మునులను కోరుతుంది. ఒక కలవ మహర్షిని పెళ్లాడి, 360 మంది ఆడపిల్లలకు జన్మనిస్తుంది. తన కుమార్తెలను వివాహమాడమని ప్రార్థిస్తూ కలవ మహర్షి నారాయణుడి కోసం తపస్సు చేస్తాడు. కానీ నారాయణుడు ప్రత్యక్షం కాడు. ఒకరోజు దివ్యదేశ యాత్ర చేస్తున్నాని చెప్పి వారి వద్దకు ఒక యువకుడు వస్తాడు. అతను నారాయణుడంత అందంగా కనిపించడంతో ముగ్ధుడైన కలవ మహర్షి తన కుమార్తెలను పెళ్లి చేసుకోమని కోరతాడు. ఆ యువకుడు అంగీకరించి రోజుకు ఒకరిని చొప్పున 360 రోజుల పాటు 360 మందిని పెళ్లి చేసుకుంటాడు. చివరి రోజున, తాను మరెవరో కాదు వరాహ రూపంలో ఉన్న నారాయణుడని నిజం చెప్పి, 360 మంది భార్యలను కలిపి ఒక స్త్రీమూర్తిగా చేసి తన ఎడమ తొడపై కూర్చోబెట్టుకుంటాడు. ఏడాదిలో అన్నిరోజులు వివాహం జరిగినందున ఈయనకు నిత్య కళ్యాణ పెరుమాళ్ అనే పేరు వచ్చింది. పెళ్లి విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్న యువతులు ఇక్కడ కొలువై ఉన్న కోమలవల్లి అమ్మవారిని దర్శించుకుని, ప్రార్థిస్తే వెంటనే వివాహం నిశ్చయమవుతుందనే నమ్మకం ఇక్కడి ప్రజలలో ఎక్కువగా ఉండటంతో ఎప్పుడూ ఈ దేవాలయం యువతులతో కళకళలాడుతుంటుంది. ఈ దేవాలయం ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటుంది. చెన్నై నుండి ఈసిఆర్, మహాబలిపురం వెళ్లే బస్సులన్నీ తిరువిడంద్లై మీదుగా వెళ్తాయి.



# 2025పూరి జగన్నాథ యాత్రకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారా... అయితే ఇవి మరచిపోకండి...

2023 ప్రతి ఏటా ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో రెండో రోజున జగన్నాథ రథయాత్రను ఘనంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ 2025 నాడు పూరి జగన్నాథుని రథయాత్ర ప్రారంభం కానుంది. 2023 హిందూ దేవాలయాల్లో ఏదైనా ఊరేగింపు లేదా ఉత్సవాలు జరుగుతున్నాయంటే ప్రత్యేక ఉత్సవ మూర్తులు మనకు దర్శనమిస్తుంటాయి. మూలవిరాట్‌ను కదలించరు. కానీ పూరి జగన్నాథుని ఆలయంలో జగన్నాథుడిని ప్రతి సంవత్సరం ఒకసారి బయటికి తీసుకొచ్చి ఊరేగిస్తారు. అంతేకాదు.. ఇతర దేవాలయాల్లో ఊరేగింపు సేవలో ఏటా ఒకే రథాన్ని వాడతారు. అయితే ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం జగన్నాథ స్వామితో పాటు బలభద్ర, సుభద్ర రథయాత్రలను కొత్త చెక్కతో రూపొందిస్తారు. దీని వెనుక ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. ఆషాఢ మాసంలో విధియ తిథి నాడు ప్రారంభమయ్యే 3 కిలోమీటర్ల దూరంలోని గండిచా ఆలయం వరకు కొనసాగుతుంది. కేవలం ఈ దూరం రథయాత్ర పూర్తయ్యేందుకు దాదాపు 12 గంటల సమయం పడుతుందంటే ఎంత మంది భక్తులు తరలివస్తారో ఊహించుకోండి. ఈ ఉత్సవం మొత్తం 12 రోజుల పాటు జరుగుతుంది. ఇదిలా ఉండగా మరి కొన్నిరోజుల్లో ఛార్‌ధామ్‌లో ఒకటైన పూరిలో జగన్నాథుని రథయాత్ర ప్రారంభమవుతుంది. ఈ రథయాత్రలో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి భక్తులు లక్షలాది సంఖ్యలో తరలివస్తారు. ఈ యాత్ర కన్నయ్య తన సోదరుడైన బలరాముడు, సోదరి సుభద్రతో కలిసి కొత్త చెక్కతో చేసిన రథంపై పురవీధుల్లో విహరిస్తాడు. ఈ నేపథ్యంలో మీరు కూడా జగన్నాథుని రథయాత్రలో పాల్గొనాలనుకుంటే... ప్రయాణంతో పాటు కొన్ని విషయాలను కచ్చితంగా దృష్టిలో ఉంచుకోవాలి. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...పూరి జగన్నాథుని రథయాత్ర సమయంలో దేవాలయ పరిసర ప్రాంతాల చుట్టూ ఉండే లాడ్జిలు, హోటల్ రూమ్స్ అన్నీ భక్తులతో నిండిపోతాయి. దీంతో వసతి గదుల కోసం మీరు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందుకే పూరి నగరానికి బయలుదేరడానికి ముందే ఆన్‌లైనులో మీ బడ్జెట్‌కు తగ్గట్టు ఉండే రూమ్స్‌ను బుక్ చేసుకోండి. ఎక్కడ మంచిగా ఉన్నాయో.. వేటికి మంచి రేటింగ్ ఉంది.. రివ్యూలు కూడా సరైనవేనా కాదా అన్ని వివరాలను ముందే చూసుకోండి. ఒకవేళ ఇవి అందుబాటులో లేకపోతే ముందుగానే పూరి నగరానికి చేరుకుని అక్కడ ఉండే ధర్మశాల లేదా ఆశ్రమంలో బస చేయడానికి ఏర్పాట్లను చేసుకోండి.పూరి యాత్రలో పాల్గొనేందుకు చిన్నారులు, యువత కంటే పెద్ద వయసు ఉన్న వారు ఎక్కువ ఆసక్తి చూపుతారు. అందుకే రథయాత్రకు వెళ్లే వారు తమ పెద్దల వయసును దృష్టిలో ఉంచుకుని వారికి సరిపడా దుస్తులు, మెడిసిన్‌ను అన్నింటినీ మీ బ్యాగులో ప్యాక్ చేసుకోండి.

# దేవుళ్లకు నైవేద్యం సమర్పించే వేళ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పొరపాట్లు చేయకండి...





మనలో దేవుళ్లకు పూజ చేసే సమయంలో నైవేద్యం సమర్పించడం అనేది ఎప్పటినుంచో ఆనవాయితీగా వస్తోంది. అయితే దేవుళ్లకు నైవేద్యం పెట్టి పూజలు చేసినంత మాత్రాన ఎలాంటి ఫలితం లభించదని పండితులు చెబుతున్నారు. ప్రసాదం సమర్పించేటప్పుడు కొన్ని నియమాలు కచ్చితంగా పాటించాలట. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

అమెజాన్‌లో ఎయిర్ కండీషనర్ల ప్రారంభ ధర రూ. 24,999/-

మాత్రమే! మనలో భగవంతుడిని నమ్మే వారంతా భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. ఇలా పూజలు చేసే సమయంలో పూజా గదిని లేదా దేవాలయాన్ని శుభ్రం చేయడం దగ్గర్నుంచి నైవేద్యం సమర్పించేంత వరకు ప్రతి ఒక్క పనినీ పద్ధతి ప్రకారమే చేయాలి. ఎందుకంటే దేవుళ్లు ఉండే ప్రదేశాలను పరమ పవిత్రంగా భావిస్తారు. ఇదిలా ఉండగా.. మనలో ఇల్లు ఉండే ప్రతి ఒక్కరికీ పూజ గది ఉంటుంది. అందులో ఉండే దేవుళ్ల విగ్రహాలు లేదా ఫోటోలను పూజించే సమయంలో తాజా పువ్వులు, నైవేద్యం సమర్పించాలి. ఇలా చేయడం వల్ల తమ కుటుంబ జీవితంలో సంతోషం, ఐశ్వర్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈ నేపథ్యంలో భగవంతునికి రకరకాల ఆహారాన్ని సమర్పిస్తారు. అయితే కొందరు వ్యక్తులు నైవేద్యాలు సమర్పించేటప్పుడు తెలియక కొన్ని తప్పులు చేస్తుంటారు. ఆ సమయంలో దేవుళ్లకు కోపం రావచ్చు. ఈ సందర్భంగా దేవుళ్లకు నైవేద్యం ఎలా సమర్పించాలి.. అసలు ప్రసాదాన్ని సమర్పించేటప్పుడు ఎలాంటి పనులు చేయకూడదు.. దేవుళ్లకు నైవేద్యం సమర్పించే సమయంలో ఎలాంటి విషయాలపై శ్రద్ధ వహించాలనే విషయాల గురించి ఇప్పుడే తెలుసుకోండి..

సాత్విక ఆహారమే..

సాత్విక ఆహారమే..హిందూ సంప్రదాయం ప్రకారం, దేవుళ్లందరికీ ఎల్లప్పుడూ సాత్విక ఆహారమే సమర్పించాలి. ముఖ్యంగా తీపి పదార్థాలను ఎక్కువగా నైవేద్యంగా సమర్పించాలి. ఇలా చేయకపోతే దేవుళ్లకు కోపం వస్తుందని చాలా మంది నమ్ముతారు. అందుకే దేవుళ్లకు నైవేద్యం పెట్టే ముందు తప్పనిసరిగా కొన్ని నియమాలు పాటించాలి.

ఈ పాత్రల్లోనే నైవేద్యం సమర్పించాలి..!

హిందూ పురాణాల ప్రకారం, దేవుళ్లకు ఎల్లప్పుడూ వెండి, ఇత్తడి, బంగారం లేదా మట్టి పాత్రలలో నైవేద్యం సమర్పించాలి. ఇలా కాకుండా మీరు ప్లాస్టిక్ పాత్రల్లో నైవేద్యాలు సమర్పిస్తే అశుభ ఫలితాలొచ్చే అవకాశం ఉంటుంది. ఇది దేవునికి ఆగ్రహం కూడా తెప్పిస్తుందని పండితులు చెబుతారు. అంతేకాదు అల్యూమినియం, ఐరన్, స్టీల్ పాత్రలలో కూడా దేవుళ్లకు నైవేద్యం సమర్పించకూడదని గుర్తుంచుకోండి.

నైవేద్యాలలో ఇవి వాడకండి..మీరు దేవుళ్లకు సమర్పించే నైవేద్యం తయారు చేయడానికి ముందు అన్ని వస్తువులను(కూరగాయలు, పండ్లు) పరిశుభ్రంగా ఉంచుకోవాలి. భగవంతుడికి హోటళ్ల నుంచి ఇతర ప్రాంతాల నుంచి నైవేద్యాలు సమర్పించకూడదు. అలాగే దేవుళ్లకు నైవేద్యం తయారు చేసే వేళ ఉల్లిపాయలు, వెల్లుల్లి వంటి ఆహారాన్ని వాడరాదు.

దేవుడి దగ్గరే ఉంచకండి..మనలో చాలా మంది దేవుడికి నైవేద్యం సమర్పించాక ఆ ప్రసాదాన్ని అక్కడే వదిలేస్తుంటారు. కానీ అలా ఎప్పటికీ చేయకూడదు. మీరు దేవుడికి సమర్పించిన నైవేద్యాన్ని కాసేపు భగవంతుడి దగ్గరే ఉంచుకుని, దాన్ని బయటకు తీసి కుటుంబంలో అందరికీ ప్రసాదంగా పంచేయాలి. ఎందుకంటే దేవుడి దగ్గర నైవేద్యాన్ని ఎక్కువ సమయం ఉంచడం వల్ల ప్రతికూల శక్తులు ప్రవేశించే అవకాశం ఉంది.

లక్ష్మీదేవికి పాల పదార్థాలు..

శాస్త్రాల ప్రకారం, లక్ష్మీదేవికి పాలతో చేసిన పదార్థాలను లేదా తెల్లని రంగులో ఉండే తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు. అమ్మవారికి తెల్లని ఆహార పదార్థాలు నైవేద్యంగా సమర్పించడం వల్ల ఐశ్వర్యానికి లోటు అనేదే ఉండదట. అలాగే లక్ష్మీదేవికి కుంకుమ పువ్వు సమర్పించాలి.

శివయ్యకు తీపి పదార్థాలు సమర్పించొద్దు..

ఈశ్వరుడికి నైవేద్యం సమర్పించే ముందు ఈ తప్పులు చేయకండి. పరమేశ్వరుడికి ఎప్పటికీ తీపి పదార్థాలను సమర్పించకూడదనే విషయాలను గుర్తుంచుకోండి. ఈశ్వరుడికి దతుర, బిల్వ పత్రాలు, పాలు, పెరుగు, తేనే, నెయ్యి వంటి వాటిని ఎక్కువగా సమర్పించాలి.